


నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం

శ్రీకాకుళం

ఆదివారం
30-03-2025

పేజీలు 8




# 'గ్రేటర్' బడ్జెట్ రూ.4761 కోట్లు



- కౌన్సిల్లో ప్రవేశ పెట్టిన మేయర్ హరి వెంకట్ కుమారి
- కార్పొరేషన్ బడ్జెట్ పై వాడి వేడి చర్చ
- జనవరిలో పెట్టాల్సిన బడ్జెట్ సమావేశం
- ఆలస్యంపై విపక్షాల ఆగ్రహం
- ఆదాయానికి, ఖర్చులకు పొంతన లేదంటూ విమర్శలు
- 2025-26 అంచనాల బడ్జెట్ ఆమోదం

( సూర్య ప్రతినిధి- విశాఖపట్నం)

2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.4761 కోట్లతో రూపొందించిన అంచనాల బడ్జెట్ కు జీవీఎంసీ పాలకవర్గం ఆమోదించింది. వైసీపీ కార్పొరేటర్లు ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి మేయర్, డిప్యూటీ మేయర్లు, మరో ఇద్దరు హాజరు కాగా, మిగిలిన సభ్యులందరూ గైర్హాజరయ్యారు. ఎట్టకేలకు ఆర్థిక సంవత్సరం మరో రెండు రోజుల్లో ముగుస్తున్న నేపథ్యంలో శనివారం జీవీఎంసీ పాలకవర్గం ఆమోదించింది. నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ వార్షిక బడ్జెట్ కు జీవీఎంసీ స్థాయి సంఘం ఆమోద ముద్ర డిసెంబ ర్ వేసింది. ఓ చిన్న రాష్ట్రానికి సరిపడేలా 25 లక్షలు జనాభా కలిగిన జీవీఎంసీ బడ్జెట్ రూ.4761 కోట్లతో రూపొందించిన బడ్జెట్‌ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. 2025-26 వార్షిక (తరువాయి 2వ పేజీలో)

## శ్రీనూకాంబిక అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు ప్రారంభం

ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర



2వ పేజీలో

## అంబరాన్నంటిన టిజెఎఫ్ ఉగాది సంబరాలు

- అలరించిన చిన్నారుల నృత్యాలు
- పలువురు జర్నలిస్టులకు పురస్కారాల ప్రధానం
- నిర్వాహకులకు అతిథుల ప్రశంసలు
- జర్నలిస్ట్ లకు టిజెఎఫ్ నిరంతరం తోడు
- రెండు తెలుగు రాష్ట్రాల్లో దూసుకుపోతున్న టిజెఎఫ్



2వ పేజీలో

## తెలుగువారి గుండె చప్పుడు తెలుగుదేశం పార్టీ: ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, మార్చి 29, మేజర్ న్యూస్ :** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పుట్టిన తెలుగుదేశం పార్టీ తెలుగు వారి గుండె చప్పుడుగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు. 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం రాంనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్థాపించిన 9 నెలల్లోనే వందేళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించిన తెలుగుదేశానికి కార్యకర్తలే వెన్నెముకగా పేర్కొన్నారు. శుభ సూచకంగా భావించే పసుపును పార్టీ రంగుగా మార్చి, కార్మిక, కర్షక, పేద ప్రజలను ప్రతిబింబిస్తూ పార్టీ జెండాలో చక్రం, నాగలి, గుడిసె బొమ్మలను ఎన్టీఆర్ స్వయంగా తయారు చేసుకున్నారని వివరించారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, 2 రూపాయలకు కిలో బియ్యం, పక్కా ఇళ్లు వంటి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి పార్టీని ప్రజలకు చేరువ చేశారని ఎన్టీఆర్ ను గుర్తు చేసుకున్నారు. 1984 లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ మరణించిన తర్వాత జరిగిన ఎన్నికల్లో 30 సీట్లతో (తరువాయి 2వ పేజీలో)


HAPPY UGADI
CHAITANYA
DEGREE & PG COLLEGE FOR WOMEN
Affiliated to Andhra University
Chaitanya Nagar, Old Gajuwaka, Visakhapatnam-26.
Ph: 9247569901, chaitanyawomenscollege.vsp@gmail.com
4 YEAR DEGREE COURSES
B.Sc. Hons.
- Artificial Intelligence & Robotics
- Computer Science
- Data Science
- Mathematics
- Physics ▸ Chemistry
- Zoology ▸ Micro Biology
B.C.A Hons.
B.B.A Hons.
B.Com Hons. COMPUTER APPLICATION
MERIT SCHOLARSHIPS
- Above 980 Marks-100%
- 960-980 Marks - 50%
- 940-960 - 25%
PG COURSES
M.SC.
Zoology | Organic Chemistry
Mathematics | Computer Science
- M.Com. Master of Commerce
- MHRM-Master of Human Resource Management





HARSHITHA CONSTRUCTIONS
Building Future With Passion
SRINIVASULU REDDY MADDIRALA
Managing Partner
Ph: +91 996 336 2434
srinivasulureddym@harshitha.org.in
Flat No. 202, 2nd Floor, Bhuvana Vijayam Apartments,
Near HDFC Bank, Tadepalli, Guntur District.
Andhrapradesh,Pin: 522501

## తాకాసి వీధి నూకాలమ్మను దర్శించుకున్న ఎంపీ సీఎం రమేష్ దంపతులు



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 29, మేజర్ న్యూస్:** తాకాశి వీధి లో సుమారుగా, 2016,సం,రు,లచరిత్ర కల్గిన, పుట్టలో స్వయంభూగా వెలసిన నూకంభిక అమ్మవారు కొత్త అమావాస్య మహెూత్సవ భాగంగా శనివారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారిని పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాకాసి రాజేష్, జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి ఆలయ వేవస్థాపక, ధర్మకర్త , తాకాశి కన్నబాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ తాకాసి కిషోర్,తాకాశి వీధి పంచాయతీ పెద్దలు, ఉత్సవ కమిటీ, సభ్యుల, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, పాల్గొన్నారు. తాకాశి కొండల రావు, తాకాశి సూర్యారావు, తాకాశి వీధి ప్రజలు, పాల్గొన్నారు

## అయ్యన్న డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు




**కె. కోటపాడు, మార్చి 29 (మేజర్ న్యూస్):** మండల కేంద్రం కె కోటపాడు స్థానిక అయ్యన్న డిగ్రీ కళాశాల లో నిర్వాహంచిన జాబ్ మేళాను శనివారం మధ్యాహ్నం మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ఈ జాబ్ మేళా లో 425 మంది హాజరు అవ్వగా, 175 మంది తదితర కంపెనీలకు సెలక్ట్ అవ్వడం జరిగింది. ఇందులో సెలక్ట్ అయిన వాళ్ళకి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు చేతులు మీదుగా అపాయింట్మెంట్ లెటర్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ , మాజీ జెడ్పిటిసి పోలుపర్తి సత్యవతి. స్కిల్ డెవలప్మెంట్ అధికారులు,మండలం అధికారులు, తదితర కంపెనీ ల హెచ్ ఆర్ లు, అయ్యన్న కాలేజీ యాజమాన్యం మరియు మండలం కూటమి నాయుకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడలా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**రావికమతం మార్చి 29 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం మండలంలో దాదాపు అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహాలకు, పూల మాలలో అలంకరించి ఘ నంగా నివాళులు అర్పించారు . నిరుపేదల సంక్షేమానికి స్వర్గీయ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను గుర్తు చేసుకున్నారు. పేదలను ఆదుకోవడం, ఆర్థికంగా బలోబత్యం చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే తెలుసు అన్నారు. రావికమతంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీటీసీ సూర్యనారాయణ, సూపర్ సర్పంచ్ గంజి మోది నాయుడు, గుడ్డిప లో నిర్వహించిన కార్యక్రమంలో మజ్జి అప్పారావు గల్లా నాని బాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు సీనియర్ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## అంబరాన్నంటిన టిజెఎఫ్ ఉగాది సంబరాలు

**సూర్య ప్రధాన ప్రతినిధి, విశాఖపట్నం:** తెలుగు జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం విశాఖలో నిర్వహించిన ఉగాది సంబరాలు అంబరాన్నంటాయి. కార్యక్రమం ప్రారంభం నుంచి చివరి వరకు అద్భుతంగా నిర్వహించారు. ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు పి. ఈశ్వర చౌదరి ఆధ్వర్యంలో విశాఖ జిల్లా కమిటి నేతృత్వంలో అత్యద్భుతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారు. కార్యక్రమానికి విశిష్ఠ అతిథులుగా విచ్చేసిన పలువురు ప్రముఖులు జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలుగు జర్నలిస్టు ఫోరమ్ చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరిస్తూ ప్రశంసలు గుప్పించారు. శనివారం నాటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశాఖనగర పోలీసు కమిషనర్ శంఖబ్రతబాచి మాట్లాడుతూ పండుగ ఏదైనా జర్నలిస్టు కుటుంబాలకు బాసటగా నిలుస్తూ వారికి టిజెఎఫ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. తెలుగువారి ఇళ్ళల్లో ఉగాది సంబరాలు అంబరానంటాలని ఆయన ఆకాంక్షించారు. ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తమ ట్రస్ట్ కట్టుబడి ఉందన్నారు. నిరుపేద జర్నలిస్టులకు 50 గజాల స్థలాన్ని తన సొంత నిధులతో ఉచితంగా కేటాయించడానికి నిర్ణయించామని ప్రకటించారు. 60ఏళ్ళ దాటిన జర్నలిస్టులకు నెలకు నాలుగువేల రూపాయల ఆర్థిక సాయం అందించడానికి తమ ట్రస్ట్ నిర్ణయించిందన్నారు. భారతీయ జనతాపార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు మాట్లాడుతూ టిజెఎఫ్ సొంతభవన నిర్మాణానికి సంబంధించి స్థల కేటాయింపునకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. వైఎస్ఆర్సీపీ జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు దొడ్డి కిరణ్ మాట్లాడుతూ టిజెఎఫ్ సేవలను కొనియాడారు. టిజెఎఫ్ గౌరవ అధ్యక్షులు ముళ్ళపూటి కోటేశ్వరరావు, గాయత్రీ హాస్పటల్స్ అధినేత డాక్టర్ రాంకుమార్, వాజీ కమ్యూనికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి. శ్రీనివాసరావు, రాములమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆకుల అప్పలసూరి నాయుడు తదితరులు మాట్లాడుతూ టిజెఎఫ్ సేవలను కొనియాడారు. అనంతరం ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్, రాములమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యాలు సహకారంతో టిజెఎఫ్ రూపొందించిన కిట్లను విశిష్ఠ అతిథులు తమ చేతుల మీదుగా జర్నలిస్టులకు పంపిణీ చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. చక్కటి హావభావాలతో సంగీతానికి తగినట్లు నృత్య భంగమలతో అద్భుత ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు సంతోషంతో ఇంటికి తిరిగి చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులను అతిథుల చేతుల మీదుగా సత్కరించడం శుభ పరిణామం. తెలుగు జర్నలిస్ట్ ఫోరం సభ్యులు అందరూ సమన్వయంతో కలిసిమెలిసి పనిచేస్తూ కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు. ఈ సందర్భంగా అతిథులు నిర్వాహకులను ప్రశంసించారు. తెలుగు జర్నలిస్ట్ ఫోరమ్ ప్రారంభించిన అనతి కాలంలోనే జర్నలిస్టుల సంక్షేమానికి ఎన్నో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఫోరం ప్రతినిధులు ఎటువంటి స్వలాభాపేక్ష లేకుండా, నిక్కచ్చిగా, నిజాయితీగా పని చేస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ప్రతి ఒక్క జర్నలిస్టు ఈ ఫోరంలో మెంబర్ గా కొనసాగడం చాలా సంతోషంగా ఉందని తమ అభిప్రాయాలను పలువురు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, కార్యదర్శి పీటర్ ప్రదీప్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు మండవ చౌదరి, నిర్మలా జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జార్జి, నందకుమార్, మీడియా కోఆర్డినేటర్ కిట్టూ, గౌరవ సలహాదారులు చదలవాడ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి గుండె చప్పుడు తెలుగుదేశం పార్టీ: ఎమ్మెల్యే గంటా

పార్లమెంటులో ప్రతిపక్ష పాత్ర పోషించిన ప్రాంతీయ పార్టీగా చరిత్ర సృష్టించిన తెలుగుదేశం పార్టీ జాతీయ రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాంతాలను కొనసాగించడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ తెలుగుదేశాన్ని మరింత బలోపేతం చేస్తున్నారన్నారు. సంక్షేమ నిధితో కార్యకర్తల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిన మంత్రి లోకేష్ చొరవతో కోటికి పైగా సభ్యత్వాల రికార్డు సాధ్యపడిందని చెప్పారు. లక్షకు పైగా సభ్యత్వాలతో భీమిలి ఉత్తరాంధ్రలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అంతకుముందు ఎంపీ ఎం. శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబులతో కలిసి కార్యాలయం ఆవరణలో జెండా ఎగురవేశారు. అనంతరం కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ కార్యకర్తలు, నాయకులకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానం చేశారు. పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పొలరమరశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనూకాంబిక అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు ప్రారంభం

**అనకాపల్లి, మార్చి 29, మేజర్ న్యూస్ :** అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మ వారి వార్షిక జాతర మహెూత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మ వారి వార్షిక జాతర మహెూత్సవాలను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. జాతర మహెూత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం ఉదయం రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయకుమార్, కె.ఎస్.ఎన్.రాజు, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంటు కార్పొరేషన్ చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, ఎ.పి.గవర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ మళ్ల సురేంద్ర, కొప్పుల వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ పి.వి.జి. కుమార్ అతిథులుగా పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం అతిథులకు ఆలయ అధికారులు వేద ఆశీర్వచనాలు, అమ్మవారి ప్రతిమ, ప్రసాదాలు అందజేసారు.

## 'గ్రేటర్' బడ్జెట్ రూ.4761 కోట్లు



బడ్జెట్ ప్రారంభపు నిల్వ రూ.482.26 కోట్లు, అన్ని పద్దుల కింద జమలు రూ.427.96 కోట్లు, ప్రారంభపు నిల్వతో కలిపి మొత్తం జమలు రూ.476.18 కోట్లు, అన్ని పద్దుల కిం ద ఖర్చులు రూ.460.14 కోట్లు. ముగింపు నిల్వగా రూ.16.04 కోట్లుగా చూపారు.విద్యకు కేటాయింపులు తగ్గించారని సిపిఐ ఫ్లోర్ లీడర్ ఏ జే స్టాలిన్ మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన నిధుల్లో ఖర్చు చేయడం లేదని కేవలం బడ్జెట్లో కేటాయింపులకు మాత్రమే నోచుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 750 కి పైగా మురికివాడలో ఉన్నాయని వాటిని అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అంకెల గారడీతో వాస్తవాలకు దగ్గరలో బడ్జెట్ రూపకల్పన చేయాలని అందులో కార్పొరేటర్లు అందర్నీ భాగస్వామ్యం చేయాలని కోరారు. 15వ ఆర్థిక సంఘం నిధులు తెప్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి జీవీఎంసీ కి రావాల్సిన నిధులు వెంటనే వచ్చేలా కూటమి ప్రభుత్వం కార్పొరేటర్లు కృషి చేయాలని కోరారు. సిపిఎం ఫ్లోర్ లీడర్ గంగారావు మాట్లాడుతూ జీవీఎంసీ ఆదాయం, ఖర్చు 1500 కోట్లు దాటకపోయినా 5000 కోట్లు బడ్జెట్ చూపడం విశాఖ ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. భారీ అంచనాలతో నాలుగు రెట్లు బడ్జెట్ చూపడం సరికాదన్నారు. గత బడ్జెట్లో 250 కోట్లు ఎస్సీ ఎస్టీలకు కేటాయిస్తే కేవలం 20 కోట్లు ఖర్చు చేశారని గుర్తు చేశారు. తొలిత టిడిపి సభ్యులంతా బడ్జెట్ సమావేశం ఆలస్యంపై మేయర్ ను నిలదీశారు. ఈ సమావేశానికి వైసీపీ కార్పొరేటర్లు హాజరు కాకపోవడంతో కూటమి కార్పొరేటర్లు జీవీఎంసీ బడ్జెట్ పై వైసీపీకి చిత్తశుద్ధి లేదని ప్రశ్నించారు. మేయర్ వెంకట కుమారి తో పాటు డిప్యూటీ మేయర్లు శ్రీధర్, సతీష్, ఆరో వార్డు కార్పొరేటర్ ముత్తం శెట్టి ప్రియాంక, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, వైసీపీ నుండి హాజరయ్యారు. సభ్యులకు 25 వేలు చొప్పున గిఫ్ట్ కూపన్స్ రూపంలో దాదాపు 48 లక్షలు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది.

**16,17,19 తేదీలో అవిశ్వాసం?**

ఇదిలా ఉండగా మేయర్ పీఠం దక్కించుకునేందుకు కూటమి నేతలు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. నేరుగా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ డాక్టర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్ కు వారం రోజుల క్రితం అవిశ్వాసం కోరుతూ వినతి పత్రం అందజేశారు. వచ్చే నెల 16, 17, 19 తేదీల్లో అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉన్నట్టు సమాచారం. యాదవ సామాజిక వర్గానికి చెందిన మేయర్ హరి వెంకటకుమారిపై అవిశ్వాసానికి కూటమి నేతలు ప్రయత్నిస్తుండడంతో యాదవ కార్పొరేటర్లలో లుకలుకలు ప్రారంభమయ్యాయి. యాదవ కులానికి చెందిన మేయర్ ను కాదని ఇంకెవరికైనా మేయర్ పదవి ఇస్తే ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని స్పష్టం చేస్తున్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం: కలెక్టర్ విజయకృష్ణన్




**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 29 , మేజర్ న్యూస్:** సర్వ మానవాళి సుఖ సంతోషాలు రంజాన్ ప్రార్ధనల ముఖ్యోద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వేగి వీధి కర్రీ రమేశ్ ఫంక్షన్ హాల్ లో శనివారం సాయంత్రం జరిగిన 'ఇఫ్తార్ విందు' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని, రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ఓర్పు, సహనం ప్రతీ ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలన్నది రంజాన్ ఉపవాస దీక్షల ప్రధాన సందేశమన్నారు. మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నాదని , వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఇమామ్ మరియు మౌజాన్ లకు 6 నెలల గౌరవ వేతనం విడుదల చేశామన్నారు. ముస్లిం యువత కోసం ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష కోసం మరియు డి ఎస్సి కోచింగ్ కోసం ఉచితంగా విశాఖపట్నం లో ఏప్రిల్ 6 నుండి శిక్షణ ఇవ్వనున్నట్లు కావున పోటీ పరీక్షలకు సన్నద్దాం అయ్యే ముస్లిం అభ్యర్డులు ఈ అవకాశన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్ష చేసిన చిన్నారులతో, ముస్లిం మత పెద్దలతో మరియు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అనకాపల్లి, యలమంచిలి శాసనసభ్యులు కొణతాలరామకృష్ణ, సుందరాపు విజయ కుమార్ తో కలిసి 'ఇఫ్తార్' విందులో కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా ముస్లిం సోదరులు ఇఫ్తార్ ఉపవాస దీక్ష విరమించి, నమాజు ప్రార్థనలు చేశారు. అలాగే ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక దువా ప్రార్దనలు నిర్వహించారు . కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి శాసనసభ్యులు కొణతల రామకృష్ణ మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోదరలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్ మాసంలో చేసే ఉపవాస దీక్ష ద్వారా మానసిక, శారీరక పవిత్రత చేకూరుతుందన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ ,జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు, అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ఎం సత్య పద్మ, రాష్ట్ర ఆర్ధిక మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవిందా సత్యనారాయణ, జామా మషీద్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి ఎస్ ఎన్ హుస్సేన్, కార్యదర్శి ఎం.డి.జిలాని, ముస్లిం మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర



**అనకాపల్లి ప్రతినిధి ,మార్చి 29, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్రుల ఇలవేల్పు అనకాపల్లి లో వెలసిన నూకాంబిక అమ్మవారిని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. కొత్త అమావాస్యను పురస్కరించుకొని వేడుకగా జరిపే నూకాంబిక అమ్మవారి ఉత్సవాల నేపథ్యంలో సుభద్ర అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఆలయ మర్యాదలతో జెడ్పీ చైర్ పర్సన్ కుటుంబ సభ్యులను సాదరంగా ఆహ్వానించి అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుభద్ర మాట్లాడుతూ ప్రజలందరినీ సుఖ సంతోషాలతో దీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లుగా తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజలపై నూకాంబిక అమ్మవారి చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆకాంక్షించినట్లు పేర్కొన్నారు.

## విద్యుత్ వైర్ తెగిపడి దూడ మృతి



**పరవాడ, మార్చి 29 , మేజర్ న్యూస్:** మండలం లో గల వెన్నెలపాలెం దుర్గమాంబ ఆలయానికి కి వెళ్లే దారిలో తెగి పడి ఉన్న 11 కేవి విద్యుత్ తీగ తగిలి అదే గ్రామానికి చెందిన వెన్నెల కిత్తయ్య అనే రైతు యొక్క ఆవుదూడ శనివారం మృతి చెందింది. విద్యుద్ఘాతంతో మృతి చెందిన ఆవుకు తగిన పరిహారం చెల్లించాలని పరవాడ ఏపీఈపిడిసిఎల్ అధికారులను మరియు ప్రజా ప్రతినిధులను వెన్నెల కిత్తయ్య కోరారు. ఈ విషయమై ఏపీ ఈపీడీసీఎల్ ఏఈ శేష సాయి దృష్టికి తీసుకువెళ్లగా బాధితులకు ఉన్నతాధికారులతో మాట్లాడి నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తారని తెలిపారు.

## ఏఎల్‌పురం మేజర్ పంచాయతీలో కల్వర్టుల నిర్మాణ కార్యక్రమం



**గొలుగొండ, మార్చ్ 29 మేజర్ న్యూస్:** గొలుగొండ మండలంలో ఏ ఎల్ పురం మేజర్ గ్రామపంచాయతీలో కల్వర్టుల నిర్మాణం చేయపట్టడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీమతి లోచల సుజాత మాట్లాడుతూ గతంలో గ్రామసభ మరియు పంచాయతీ సాధారణ సమావేశాలలో గ్రామ ప్రజలు మరియు ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు పంచాయతీ నిధులను దృష్టిలో పెట్టుకొని అత్యవసర సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని అలాగే ఇప్పుడు కూడా ప్రజలు మరియు పెద్దలు సూచన మేరకు అవసరమైన కల్వర్టులను గుర్తించి వాటిని నిర్మించడం జరుగుతుందని దీనికి గ్రామ ప్రజలు కూడా సహకరించి ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, చెత్త చెదారం డ్రైనేజీ కాలవులలో వేయకుండా వీధుల్లోకి వస్తున్న పారిశుధ్య కార్మికులకు అందించి గ్రామ పరిశుభ్రతకు మీ యొక్క తోడ్పాటును అందించాలన్నారు.

## పౌర హక్కులపై అవగాహన అవసరం



**రావికమతం మార్చి 29 మేజర్ న్యూస్ :** పౌర హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని తాసిల్దార్ బి. వెంకటరమణ తెలిపారు. చీమలపాడు పంచాయతి జీలుగు వలసలో శనివారం నిర్వహించిన పౌర హక్కుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అన్ని వర్గాలకు సమాన హక్కులు ఇచ్చిందన్నారు. , రాచరిక పోకడలు ఇంకా అక్కడక్కడ అమలులో ఉందని ప్రభుత్వం గుర్తించిందన్నారు. దీని నివారణకు నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, ఏజెన్సీ గ్రామాలు ఎస్సీ ఎస్టీ జనాభా ఎక్కువ ఉన్న ప్రాంతాలలో ప్రతి నెల చివరలో పౌర హక్కుల పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అంటరానితనం, కుల వివక్షత, ఎదురైన పక్షంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ సతీష్, వీఆర్వో చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కె.కోటపాడు,మార్చి,29, (మేజర్ న్యూస్):** మండలంలోని కింతాడ పంచాయతీ పరిధి కూండ్రపువానిపాలెంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా చేశారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు సర్గీయ నందమూరి తారక రామారావు చిత్ర పటానికి టీడీపీ కింతాడ గ్రామకమిటీ అధ్యక్షుడు,క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్యనారాయణ(కె.ఎస్.ఎన్) టీడీపీ నాయకుడు బండారు రవితేజపాత్రుడుతో కలిసి పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. గొల్లలపాలెం టీడీపీ నాయకుడు జోగ దేముడు(కుల్లోడు)తో కలిసి సూర్యనారాయణ టీడీపీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కన్నూరు అప్పలనాయుడు మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం గురించి తెలిపారు. కన్నూరు సూర్యనారాయణ మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గంను అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి పాటుపడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అడుగు జాడల్లో మనం నడిచి అటు పార్టీఅభివృద్ధికి, ఇటు ప్రజా సంక్షేమ కోసం పని చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బత్తి వెంకట రమణ,కింతాడ ఎంపీటీసీ మాజీ సభ్యురాలు బండారు రాము, బూత్ ఇంచార్జీలు కుబిరెడ్డి సన్యాశినాయుడు.కూండ్రపు సన్యాశినాయుడు, బొట్ట ముత్యాలనాయుడు గొల్లలపాలెం,జోగన్నపాలెం, రామచంద్రపురం, కూండ్రపువానిపాలెం తదితర గ్రామాలకు చెందిన టీడీపీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పాయకరావుపేట మార్చ్ 29 మేజర్ న్యూస్:** పాయకరావుపేట టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి,కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,కంకిపాటి వెంకటేశ్వరరావు,బొంది కాశీ విశ్వనాథ్,మజ్జురి నారాయణరావు, చింతకాయల రాంబాబు,పెదిరెడ్డి పండు,గంపల చినరాజు,ముంజులూరి దుర్గాప్రసాద్, బోడపాటి శ్రీను,అశోక్ చక్రవర్తి,గొల్లపల్లి నాగు,దువ్వ శ్రీనివాస్,వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 3న బీసీ కార్పొరేషన్ రుణానికి ఇంటర్వ్యూలు: ఎంపీడీవో ఉషారాణి




**మునగపాక మార్చి 30 మేజర్ న్యూస్:** బీసీ కార్పొరేషన్ మరియు ఇతర కార్పొరేషన్ లోన్ లు ఇంటర్వ్యూలు ఏప్రిల్ మూడో తేదీ ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం నందు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎం ఉషారాణి తెలిపారు, మండల మొత్తం మీద 26 పంచాయతీలకు బీసీలు,కాపులు, క్షత్రియులు, రెడ్డి, బ్రాహ్మణ,వైశ్య, ఈ బీసీ లబ్ధిదారులకు బ్యాంకు సంబంధించిన అధికారులు వస్తారని, లబ్ధిదారులు బీసీ కార్పొరేషన్ ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాసుబుక్, కుల ధృవీకరణ పత్రం, వెహికల్ సంబంధించి ఆన్లైన్ పెట్టుకున్న వారు డ్రైవింగ్ లైసెన్స్ తో సహా మూడు సెట్లు దరఖాస్తులు పట్టుకొని విధిగా ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయమునకు హాజరుకావాలని ఎంపీడీవో ఎం ఉదయశ్రీ తెలిపారు

# ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నరసన్నపేట మార్చి 29 మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పాల్గొని ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి, మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి నాయకులకు, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పేదవాడి ఆకలి నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని,ప్రజాసంక్షేమం కోసం జన్మించిన గొప్ప ప్రజాస్వామిక ఉద్యమం తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. పేదవారి ఆకలి తీరాలని, సామాజిక న్యాయం జరగాలని ఉద్దేశంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని కొనియాడారు. రెండురూపాయలకే కిలో బియ్యం అందించి సంక్షేమ పాలనకు నాంది పలికి "సమాజమే దేవాలయం %-% ప్రజలే దేవుళ్లు" అని నినదించి, వెనుకబడిన, బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అక్కున చేర్చుకున్న జననేత అన్న ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీకి సేవలందించిన వారికి మెమెంటో, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు,నాలుగు మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు సర్పంచులు ,ఎంపిటీసీ సభ్యులు ,నీటి సంఘం సభ్యులు, క్లస్టర్ ,యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జు నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం




**శ్రీకాకుళం, మార్చి29, మేజర్ న్యూస్:** : ప్రజా అభ్యున్నతి సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పేద బడుగు, బలహీన వర్గాల వారికి ఉన్నత స్థానాన్ని తీసుకువెళ్లే ఘనత తెలుగుదేశం పార్టీని తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి గొప్పతనం చాటి చెప్పే గొప్ప నాయకుడు నందమూరి తారక రామారావు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏడు రోడ్ల కూడలి వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతకుముందు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ అధ్యక్షతన శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో రాష్ట్ర రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషిస్తుందనీ, తెలుగువారి మునగడ, తెలుగు వారి ఆత్మ అభిమానం, తెలుగు వారి గౌరవం ఉన్నత స్థాయికి తీసుకువెళ్లే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. పేదవారి పార్టీలు నాడు కిలో రెండు రూపాయలు బియ్యం అందించే ఘనత ఎన్టీ రామారావుది అని అటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలిపారు. అంతకుముందు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పార్టీ కార్యకర్తల నాయకులతో ఊరేగింపుగా సెవెన్ రోడ్ జంక్షన్ కు వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అందవరపు జయంతి, మాదారపు వెంకటేష్, చౌదరి బాబ్జి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు మొక్కలే మూలాధారం



**నరసన్నపేట మార్చి 29 మేజర్ న్యూస్ :** నరసన్నపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమణ సాహూ ఆధ్వర్యంలో స్థానిక పైడితల్లి అమ్మ వారి ఆలయానికి వెళ్లే రోడ్డు కిరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ ప్రతినిధులు శనివారం చేపట్టారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమణ సాహూ మాట్లాడుతూ మొక్కలు భావితరానికి జీవనాడి అని, ప్రకృతి పరిరక్షణ, కాలుష్య రహిత సమాజానికి మొక్కల అవసరం ఎంతో ఉందని అన్నారు. మానవ జీవనానికి మూలధారమైన గాలి మొక్కలు అందిస్తాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించవలసిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సాయిరాం ఆర్ సి రంగనాథ్, రమేష్ లైన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి



**ఆమదాలవలస, మార్చి 29, మేజర్ న్యూస్ :** ఆమదాలవలస( శ్రీకాకుళం రోడ్డు ) రైల్వే స్టేషన్ అండర్ టర్నల్ సమీపంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు జి ఆర్ పి ఎస్ ఐ మధుసూదనరావు శనివారం తెలిపారు. మృతుడు శ్రీకాకుళం పట్టణం గునాపాలెంకు చెందిన రమణారావు(49)గా గుర్తించినట్లు తెలిపారు. రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించినట్లు వెల్లడించారు.




# నిత్య నరకంగా కళాశాల రోడ్డు.. చోద్యం చూస్తున్న ట్రాఫిక్ పోలీసులు



**నరసన్నపేట మార్చి 29 మేజర్ న్యూస్ :** నరసన్నపేట మేజర్ పంచాయతీ మార్కెట్, కళాశాల రహదారి ప్రాంతాలలో నిరంతర ట్రాఫిక్ జామ్‌లతో విసిగి వేసారి పోతున్న పట్టణ ప్రజలు పరిసర ప్రాంతాల ప్రయాణికులు. కళాశాల రహదారిలో ఆక్రమణలు పెరిగి పోవడం, రోడ్డుకు ఇరువైపులా వ్యాపార కార్యకలాపాల నిర్వహణ, కనీస పార్కింగ్ స్థలం లేకపోవడం, రోడ్లపై అడ్డంగా ద్విచక్ర వాహనాలు వాహనాలు నిలుపుదల మొదలగు వాటి వల్ల ఈ రహదారిపై ప్రయాణము నరకయాతనే, కనీస ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడంతో ఈ సమస్య ప్రతిరోజు నిత్య కృత్యమే, బజారులో ప్రయాణం బహుబేజారు బజారు ప్రాంతం ఇరుకుగా ఉండడం, రోడ్లపై వ్యాపార కార్యకలాపాలు నిర్వహణ, పార్కింగ్ స్థలం లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య జటిలమైనది. ప్రభుత్వాలు అధికారులు మారు తున్నా కళాశాల రహదారి ట్రాఫిక్, బజారు సమస్య యధాతథం. పాలకులు ప్రకటనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. సమస్య పరిష్కారానికి ఎటువంటి చొరవ చూపకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం పోలీస్ శాఖ వారైనా కళాశాల రహదారిపై ఉన్న ట్రాఫిక్ సమస్యను, బజార్ బేజార్ ను తీర్చేందుకు సహకార అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ట్రాఫిక్ నియంత్రణ కోసం ఇద్దరు పోలీసులను ప్రధాన రహదారిపై అప్పుడప్పుడు వినియోగించడం వల్ల సమస్య పరిష్కారం కాదని, కళాశాల రహదారి, ప్రధాన రోడ్డు మార్గము, బజారు ప్రాంతంలో రోడ్లను సొంత అవసరాలకు వినియోగించుకున్న వారిపై, ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు చేపడితే సమస్య పరిష్కారం అవుతుందని పట్టణవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పేదల అభివృద్ధి కోసమే టీడీపీ స్థాపితం



**సరుబుజ్జిలి, మార్చి 29, మేజర్ న్యూస్:** పేదల అభివృద్ధి కోసమే దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని టిడిపి సీనియర్ నాయకులు కిల్లి లక్ష్మణరావు అన్నారు. సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను పురుషోత్తపురం నీటి సంఘం అధ్యక్షులు కిల్లి లక్ష్మీ గోవిందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి గొప్పతనం, తెలుగుజాతి మహోన్నత స్థానం ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే పార్టీ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారి గొప్పతనమని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి అన్ని వర్గాల వారికి మహోన్న స్థాయికి తీసుకువెళ్లే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఒక సమన్నత స్థానం పొందిందని, ఎన్నటికీ చిరస్థాయిగా నిలిచిపోతుందని అటువంటి పార్టీలో మనం ఉండడం మనం చేసుకున్న పుణ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కిల్లి హరికృష్ణ, కిల్లి నారాయణమూర్తి, కిల్లి వెంకట ప్రసాదరావు, కూన భుజంగరావు, మొజ్జాడ లక్ష్మీనారాయణ, పాతిన నారాయణరావు, గురుగుబెల్లి రమణ, కిల్లి రాజు, పూజారి రాజేశ్వరరావు, పొన్నాడ శ్రీరాములు, సీపాన రమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి చౌర్యం చేస్తే చర్యలు : మున్సిపల్ కమిషనర్ బాలాజీప్రసాద్

**ఆమదాలవలస, మార్చి 29, మేజర్ న్యూస్:** ఆమదాలవలస మున్సిపాలిటీ ద్వారా ఇంటింటికి అందిస్తున్న కుళాయిలకు మోటార్లు అమర్చి నీటి చౌర్యం చేస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ కొళాయి కనెక్షన్ దారులకు సూచించారు. పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం ఉదయం పర్యటించి కుళాయిల ద్వారా నీటి సరఫరాను పరిశీలన చేశారు. వేసవి దృశ్య నీటి సరఫరా పరిశీలన చేస్తున్నట్టు తెలిపారు. కొంతమంది కుళాయిలకు



మోటర్లు అమర్చి నీటిని చౌర్యం చేస్తున్నట్టు ఫిర్యాదులందుతున్నాయని, అటువంటి వారిని గుర్తించినట్లయితే కేసులు నమోదు చేయడంతో పాటు కొళాయి కనెక్షన్లను తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం షాపులను తనిఖీ చేపట్టి పాలిథిన్ కవర్ల వినియోగంపై ఆరా తీశారు.

నిషేధిత పాలిథిన్ కవర్లు వినియోగించిన, విక్రయించినా చట్టపరమైన చర్యలు ఉంటాయని, జరిమానా విధిస్తామని షాప్ యజమానులకు హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

# వెలవెలబోయిన కార్పొరేషన్ల ఇంటర్వ్యూలు



**రావికమతం మార్చి 29 మేజర్ న్యూస్:** వివిధ కార్పొరేషన్ ద్వారా రాయితీపై రుణాలు మంజూరుకు నిర్వహించిన ఇంటర్వ్యూలు వెలవెల పోయాయి.. బీసీ కార్పొరేషన్ ద్వారా 33 మంది వెనుకబడిన వర్గాలకు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు ఒకటి, బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఇద్దరకు, కమ్మ కులస్తులకు ఒకరికి, క్షత్రియ కులస్తులకు ఒకటి, రెడ్డి సామాజిక వర్గానికి ఒకటి వైశ్య కులస్తులకు ఒకటి చొప్పున వ్యాపారాలు కుటీర పరిశ్రమలు ఏర్పాటుకు వివిధ కార్పొరేషన్ ల ద్వారా రాయతి పై రుణాలకు మండలానికి 31 కోట్ల 8 లక్షల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం కేటాయించింది. రాయితీపై రుణాలు పొందేందుకు 585 మంది దరఖాస్తు చేశారు . వీరందరికీ శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని సమాచారం అందించారు. నిర్ణీత సమయానికి రావికమతం యూనియన్ బ్యాంక్, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్లు హాజరయ్యారు. వీరితోపాటు ఎండిఓ కే వెంకన్న బాబు దరఖాస్తు దారులు ను ఇంటర్వ్యూలకు ఆహ్వానించారు. మధ్యాహ్నం భోజనం సమయం వరకు కేవలం 70 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. వీరిని బ్యాంకు మేనేజర్లు ఎండిఓ వెంకన్న బాబు ఇంటర్వ్యూ చేశారు. రావికమతం స్టేట్ బ్యాంక్, సీతయ్య పేట స్టేట్ బ్యాంక్ ప్రతినిధులు హాజరు కాలేదు.

# జోరుగా అక్రమ మట్టి తవ్వకాలు.. నిద్రలో అధికారులు

**గొలుగొండ మార్చి 29 మేజర్ న్యూస్:** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం...మండల పరిధిలో అనేక పంచాయతీలో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అధికారులను మేనేజ్ చేసుకుంటూ పట్టపగలు అక్రమం మట్టి వ్యాపారం జరుగుతుంది. ముఖ్యంగా చీడిగుమ్మల పరిధిలో అనేక ఇటుక బట్టీలు ఉండడం తో ఈ బట్టీలలో అధిక మొత్తం లో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి నిల్వలు ఉన్నాయి. అందువల్ల మట్టి వ్యాపారుల రెచ్చిపోతున్నారు..




పుత్తడి గైరంపేట, పాకలపాడు, చీడిగుమ్మల పంచాయితీ పరిధిలో గత వారం రోజులుగా పట్టపగలే అక్రమంగా మట్టి తరలి పోతున్న రెవున్యూ, మైనింగ్ అధికారులకు అటు వైపు చూడటం లేదంటే ... అర్థం చేసుకోవాలి.. ఇప్పటికి అయినా అధికారులు మొద్దనిద్ర వీడి అక్రమంగా మట్టి నిల్వలు ఉంటున్న ఇంటికి బట్టీలపై మరియు అక్రమ మట్టి వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలి.

# 79వ వార్డులో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పరవాడ, మార్చి 29 ,మేజర్ న్యూస్:** 79 వ వార్డు పరిధి లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ఆఫీసు వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తరువాత అగనంపూడి పాత ఊరు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. తర్వాత పైలాన్ వద్ద తెలుగుదేశం పథకాన్ని ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమానవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం సత్యారావు, ఎర్ర కోటేశ్వరరావు, కరణం పైడ్రాజు, జగదీష్, మాడిస వెంకట్రావు, దంతులూరి సుబ్బరాజు, బోయిన హరిబాబు, సింగిడి సింహాచలం, గల్ల రాజు,సూర్య, మొల్లి భరత్, గల్లా నర్సింగరావు, నల్ల సూర్యనారాయణ, ప్రవీణ్, చేతిని అప్పలరాజు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నూకాలమ్మ తల్లి అమ్మవారి పండుగ మహోత్సవం



**కశింకోట మార్చి 29, మేజర్ న్యూస్:** కొత్త అమావాస్య సందర్భంగా నర సింగబిల్లి, జట్టపురెడ్డి తుని, చింతలపాలెం గ్రామాల గ్రామ దేవత ఇలవేల్పు శ్రీ నూకాలమ్మ తల్లి ని ప్రజల, భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు, అంతే కాకుండా చుట్టుపక్క గ్రామానికి చెందిన మహిళ పసుపు, కుంకుమలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో నూకాలమ్మ తల్లి ఆలయ నిర్మాణ కర్త కోన వీర వెంకట సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకొని అమ్మ ఆశీస్సులు మూడు గ్రామల ప్రజలపై ఉండాలని మొక్కుకోవడం జరిగింది.

## ఆలయ అర్చకులకు ఉగాది సందర్భముగా వస్త్రాలు పంపిణీ

**గొలుగొండ మార్చి 29 మేజర్ న్యూస్:** గొలుగొండ మండలంలోఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో వీర బ్రహ్మంగారి ఆలయం నందు జోగంపేట చిట్టింపాడు మరియు గొలుగొండ కొయ్యూరు మండలాల లోని ఆలయ అర్చకులకు దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో డివిడి ప్రసాద్ చేతుల మీదుగా 158 మంది అర్చకులకు నూతన వస్త్రాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో స్థానిక కార్పెంటర్ ప్రెసిడెంట్ తామరపల్లి శివ మరియు యూనియన్ సభ్యులు చారిటబుల్ ట్రస్ట్ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ఎంపీపీ పైల దంపతులు

**పరవాడ, మార్చి 29 ,మేజర్ న్యూస్:** గ్రామంలో కొత్త అమావాస్యని పురస్కరించుకుని నూకాంబిక అమ్మవారి పండుగ మహోత్సవ సం దర్భంగా పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు దంపతులు అమ్మవారిని దర్శించుకుని , ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలు అందరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరపరపు అప్పల నాయుడు, మాజీ సర్పంచ్ పైల అప్పారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ రావు, మాజీ.ఆర్.ఇ.సి ఎస్ మాజీ చైర్మన్ చల్ల కనకారావు, టిడిపి అధికార ప్రతినిధి పైలా రామ చంద్రరావు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మునగపాక మార్చి 30 మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు, నాగులపల్లి లో మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గోసాల గోవిందరాజులు ఆధ్వర్యంలో, తిమ్మరాజుపేటలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, వాడ్రపల్లిలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్లా వరాహ నరసింగరావు, మూలపేటలో జెకె బ్రదర్స్,ఉమ్మలాడలో సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, పల్లి రాజు, పల్లె నర్సింగ్ రావు, నాగులపల్లి హై స్కూల్ కమిటీ చైర్మన్ పా లమరసట్టి మురళి నూకాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో కొత్త అమావాస్య పండగ వేడుకలు



**కె.కోటపాడు మార్చి 29 (మేజర్ న్యూస్):** మండలంలో పలు గ్రామాల్లో కొత్తమావాస్య పండుగను శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు ఆలయంలో నూకాలమ్మ తల్లికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు గ్రామాల్లో భక్తి సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి ఈ సందర్భంగా కే కోటపాడు లో వెలసిన శ్రీ, ను కాంబిక అమ్మవారిని తెలుగుదేశం పార్టీ నాయకులు రొంగలి మహేష్ దోకల నరసింహమూర్తి సబ్బవరపు రాము నాయుడు బండారు నరసింహనాయుడు అలాగే ఆలయ కమిటీ సభ్యులు నానాజీ త్రినాథ్ తదితరులు దర్శించుకున్నారు.

# టీడీపీ బాండ్లు వద్దు.. బ్యాంకు చెక్కు, నగదు కావాలి



**మునగపాక మార్చి 30 మేజర్ న్యూస్:** అనకాపల్లి బైపాస్ నుంచి అచ్చుతాపురం రోడ్డు విస్తరణలో భూములు భవనాలు కోల్పోతున్న నిర్వాసితులతో శనివారం స్థానిక పిఏసిఎస్ కార్యాలయం నందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో బొడ్డేడప్రసాద్, ఆడారి అచ్చం నాయుడు, పెంటకోట స్వామి సత్యనారాయణ, చదరం శివాజీ, బొడ్డెడ రామచంద్రరావు, సొంటియాన బ్రహ్మాజీ, తదితరులు మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు మేము వ్యతిరేకం కాదని, మాకు చెల్లించబోయే నష్టపరిహారం నగదు రూపంలో గానీ, బ్యాంకులో మార్చుకునే చెక్కుల రూపంలో ఇవ్వాలని అందరూ డిమాండ్ చేశారు, రేపు జరగబోయే 31న అచ్చుతాపురం లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్దామని సమావేశంలో తీర్మానించారు.

# ఉపాధి హామీ పనుల్లో దాహం కేకలు.

## -ఎక్కడైనా కూలీలకు గ్లాసు నీళ్ళైనా, కాస్త నీడైనా కల్పించారా. -ఊదర గొట్టే మీటింగులు.ఉపన్యాసాలతోనే సరి.-ముందు ఆ దాహం కేకలు పై దృష్టి పెట్టాలని డిమాండ్.

**మెరకముడిదాం మార్చి 29 మేజర్ న్యూస్.**

గత రెండు నెలల గా మండు టెండలో పని చేస్తున్న ఉపాది హామీ కూలీలకు కనీసం గ్లాసు మంచి నీరు అందించేందుకు చర్యలు తీసుకోక పోగా, వారిని గాలికొదిలేసి సమావేశాల పేరిట కాలయాపన చేస్తున్నారని ఇక్కడ అధికారులు పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మెరకముడిదాం మండలం లో అధికారులందరిదీ ఒకదారి. మండల ఉపాధి హామీ పథకంను నడిపించే అధికారులది ఒకదారి. "ఊరందరిదీ ఒకదారి. ఉలికి పిట్టది ఒకదారి" అన్న చందంగా అధికారులు పరిస్థితి తయారైందన్న విమర్శలు వస్తున్నాయి. నిత్యం ఆఫీసుల్లో సభలు, సమావేశాలు తప్ప క్షేత్ర స్థాయిలో ఫలితాలు మాత్రం శూన్యం అనే విమర్శలు వస్తున్నాయి. వేసవి కాలం ప్రారంభం అయ్యి నెల రోజుల కావచ్చినా,ఇప్పుడు మంచి నీటి అవసరాలపై సమావేశాలు పెట్టడం పై పలు విమర్శలు వస్తున్నాయి. పోనీ తీరా చూస్తే ఆవి అమలయ్యేది అసలే ఉండదు. గత రెండు నెలల గా అమలు అవుతున్న ఉపాధి కూలీల దాహం కేకలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఆ దాహం కేకలు అధికారులకు వినబడనేలేదు. ఇప్పుడు తీరిగ్గా సభలు, సమావేశాలు నిర్వహించి, కాలయాపన చేస్తున్నారనే ఆరోపనులు గుప్పు మంటున్నాయి. ప్రజలకు బహుళ ప్రయోజన కారిగా ఉన్న ఉపాధి హామీ పథకం కూలీలకు కనీసం మంచి నీరైనా అందించక ఆ పథకం అపహాస్యం పాలవుతోంది. రెండు నెలలు గా మండు టెండలో ఉపాధి కూలీలకు దాహార్తిని తీర్చడానికి చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నిత్యం వేలమంది తెల్ల వారితే పలుగు, పార చేతబట్టి కొన్ని కిలోమీటర్లు నడచి, బతుకు తెరువు కోసం ఉపాధి పనికి వెళుతుంటే, కనీసం వారికి గ్లాసు మంచి నీరందించే నాదుడు కరువయ్యాడన్న ఆరోపణలు ఉన్నాయి. తాగు నీటి సమస్యపై సమావేశాలు, సభలు పెట్టే



అధికారులు ముందు ఆ సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండు వినిపిస్తోంది. 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు గాను మూడు నెలలు పాటు మండు ఎండలో పని చేసే వేలమంది వేతన దారులకు మంచి నీటి అవసరాలను తీర్చడానికి కృషి చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉపాధి హామీ వేతన దారులు 2024- 2025 ఆర్థిక సంవత్సరములకు సంబంధించి రెండు నెలలు నుండి,పనులు చేస్తూనే ఉన్నారు. ఎక్కడైనా వారికి నీడ, నీరు సౌకర్యం కల్పించారా! అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఎండ తాపం నుండి నీడ కోసం ఒక అవ్వ , తాతలు తువ్వాలును నెత్తిన పెట్టుకొని అధికారులతో మాట్లాడుతున్న ఫోటోను వార్తలో మీరు చూసినట్లయితే అధికారులు చేతల్లో నీటికి, నీడకు ఇస్తున్న ప్రాధాన్యత ఏమిటో అర్థం అయిపోతోంది. ఆ ఫోటోను చూసిన వారెవరికైనా, మండల ఉపాధి హామీ పనులు పర్యవేక్షణకు వెళ్ళే అధికారులు సౌకర్యాలపై ప్రేక్షక పాత్ర ఎందుకు వహిస్తున్నారన్న అనుమానం కలుగక మానదు. తాగు నీరుకు కార్యాలయంలో సమావేశం పెట్టినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదని, అది నిజ జీవితంలో చేయించి చూపించాలని పలువురు కోరుతున్నారు.దీనిపై మండల ఉపాధి హామీ ప్రోగ్రాం అధికారిని మేజర్ న్యూస్ ప్రయత్నించగా, ఆయన బదులు ఈ.సి నరేంద్ర కుమార్ ను మేజర్ న్యూస్ కు వివరణ ఇచ్చారు.మండలంలో ఉపాధి పనుల కూలీలకు నీరు , నీడకు లోపం లేదన్నారు. ఇంత వరకూ, ఉపాధి పనుల్లో మంచినీటి సరఫరా సమస్య తలెత్త లేదన్నారు. ఎక్కడయినా మంచి నీటి, నీడ సౌకర్యం లేక పోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇదిలా ఉండగా శనివారం మండలం లో మంచి నీటి ఎద్దడి పై మండల అధికారి ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి టి. వెంకటేశ్వర రావు మండల అధికారులకు సమావేశం నిర్వహించారు. మంచినీటి ఎద్దడిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తాగునీటి సమస్యపై ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## చైతన్య ఫౌండేషన్ సేవలు ప్రారంభం

**- ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించిన పూర్వ ఎమ్మెల్సీ వర్మ రాజు**



**పూసపాటిరేగ, మార్చి 29,మేజర్ న్యూస్:**

తనయుని ఆశయాల కోసం నిరుపేదల చీకట్లలో చిరుదివ్వెల వెలుగుల నింపాలన్న సంకల్పం చైతన్య ఫౌండేషన్ చైర్మన్ అప్పారావు సేవా దృక్పథం సమాజాన్ని జాగృతం చేస్తుందని పూర్వ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మరాజు అన్నారు. పూసపాటిరేగలోని సాలి వీధిలో చైతన్య ఫౌండేషన్ ప్రధాన కార్యాలయాన్ని సంస్థ చైర్మన్ ఈ మండే అప్పారావుతో కలిసి పూర్వ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మరాజు లాంఛనంగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘువర్మరాజు మాట్లాడుతూ తనయుడు చైతన్య రోడ్డు ప్రమాదంలో మరణించాడు అన్న పుట్టెడు దుఃఖంలో ఉన్న అప్పారావు మాస్టారు పేదల కోసం తనయుని పేరు మీద చైతన్య ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అప్పారావు మాస్టారు గొప్ప సంకల్పమని రఘువర్మరాజు అన్నారు. చైతన్య ఆత్మ కు శాంతి కలిగే విధంగా సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా మాస్టారు సేవలు పేదలకు ఉపయోగపడతాయన్న ఆశాభావాన్ని రఘువర్మరాజు వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో దృఢ సంకల్పంతో సేవా కార్యక్రమాలు పేదలకు దోహదపడాలన్నారు. చైతన్య ఫౌండేషన్ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ సమాజంలో పూటకి తిండి లేని ఎంతోమంది అభాగ్యులు ఉన్నారని, వారికి ఆర్థిక తోడ్పాటున అందించడానికి ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు అప్పారావు పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ రఘువర్మరాజు చేతుల మీదుగా పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూసపాటిరేగ పూర్వ ఎంపీడీవో రామారావు,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్రావు, ఎంపీటీసీ లక్ష్మ నాయుడు, మాజీ సర్పంచ్ సన్యాసినాయుడు, కప్పల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా అధికార సిబ్బంది చొరవ చూపాలి



**పూసపాటిరేగ, మార్చి 29, మేజర్ న్యూస్ :**

వేసవి ఎద్దడి లో తాగునీటి సమస్య రాకుండా ప్రణాళిక బద్దంగా అధికార సిబ్బంది చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా పరిషత్తు డిప్యూటీ సీఈవో ఆర్ వెంకట్రామన్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల శాఖల అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులతో కలిసి శుద్ధ జలాలపై ప్రత్యేక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకట్రామన్ మాట్లాడుతూ వేసవి ఎద్దడి సమీపిస్తున్న తరుణంలో తాగునీటి వనరులపై అధికార సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పంచాయితీల్లో వీధి కొళాయిలు నీటి వృధా కాకుండా చూడడంతో పాటు శుద్ధ జలాల వినియోగం పొదుపుగా వినియోగించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే క్రాస్ ప్రోగ్రాం ద్వారా చేతు బోర్లు మరమ్మత్తులు చేయించడం జరుగుతుందని, అయితే విధంగా రక్షిత మంచినీటి పథకాల ద్వారా కూడా తాగునీరును ప్రజలకు అందించే విధంగా చూడాల్సిన బాధ్యత అధికార సిబ్బందిపై ఉందన్నారు. అంతేకాకుండా వ్యాధులు ప్రబలకుండా రక్షిత మంచినీటి పథకాలను బ్లీచింగ్తో శుభ్రం చేయడంతో పాటు నీటి వనరులను పొదుపుగా వినియోగించే విధంగా గ్రామాల్లో ఉన్నవారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధిక, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**పాయకరావుపేట మార్చ్ 29 మేజర్ న్యూస్.**

పాయకరావుపేట టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి,కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,కంకిపాటి వెంకటేశ్వరరావు,బొంది కాశీ విశ్వనాథ్,మజ్జురి నారాయణరావు,చింతకాయల రాంబాబు,పెదిరెడ్డి పండు,గంపల చినరాజు,ముంజులూరి దుర్గాప్రసాద్, బోడపాటి శ్రీను,అశోక్ చక్రవర్తి,గొల్లపల్లి నాగు,దువ్వ శ్రీనివాస్,వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో కల్వర్టు ల నిర్మాణ కార్యక్రమం

**- సర్పంచ్ శ్రీమతి లోచల సుజాత ఆధ్వర్యంలో**



**గొలుగొండ మార్చి 29 మేజర్ న్యూస్**

గొలుగొండ మండలంలో ఏ ఎల్ పురం మేజర్ గ్రామపంచాయతీలో కల్వర్టుల నిర్మాణం చేయపట్టడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీమతి లోచల సుజాత మాట్లాడుతూ గతంలో గ్రామసభ మరియు పంచాయతీ సాధారణ సమావేశాలలో గ్రామ ప్రజలు మరియు ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు పంచాయతీ నిధులను దృష్టిలో పెట్టుకొని అత్యవసర సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని అలాగే ఇప్పుడు కూడా ప్రజలు మరియు పెద్దలు సూచన మేరకు అవసరమైన కల్వర్టులను గుర్తించి వాటిని నిర్మించడం జరుగుతుందని దీనికి గ్రామ ప్రజలు కూడా సహకరించి ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, చెత్త చెదారం డ్రైనేజీ కాలవులలో వేయకుండా వీధుల్లోకి వస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అందించి గ్రామ పరిశుభ్రతకు మీ యొక్క తోడ్పాటును అందించాలని ఆమె కోరారు.

## ముగిసిన బీసీ రుణాల ఇంటర్వ్యూలు



**పూసపాటిరేగ, మార్చి 29, మేజర్ న్యూస్:**

మండల పరిషత్ కార్యాలయంలో బీసీ రుణాల ఇంటర్వ్యూలు శనివారంతో ముగిసాయి. శుక్రవారం నుంచి రెండు రోజులు పాటు కొనసాగిన ఇంటర్వ్యూలకు మండలంలోని పెరుగు ఎనిమిది పంచాయతీలకు చెందిన వందలాదిమంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇంటర్వ్యూలకు కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కూడా అవసరమని అధికార సిబ్బంది చెప్పడంతో పలువురు ఆగమేగాల మీద మీసేవ కేంద్రాలకు వెళ్లి మరి దరఖాస్తు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అధిక సంఖ్యలో అభ్యర్థులు రావడంతో మండల పరిషత్ కార్యాలయం కితకితలు ఆడింది. దరఖాస్తుల స్క్రూటీ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ కి చెందిన అధికార సిబ్బందితో పాటు సచివాల సిబ్బంది, పలు బ్యాంకులకు చెందిన అధికారులు హాజరయ్యారు.

## ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొత్తవలస మండలం మార్చి 29,మేజర్ న్యూస్:**

నిమ్మలపాలెం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వర్రి రాము యూనిట్ ఇంచార్జ్ గొంపాదుర్గ ఉమేష్. బూత్ ఇన్చార్జి గొంప పోతు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ43 వ ఆవిర్భావ దినత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి మిఠాయిలను పంచారు.జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న సుమారు 40 మంది నిరుపేదలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ కార్య్రమంలో గ్రామ , వార్డ్ మెంబర్ చీపురుపల్లి దాలి నాయుడు, సిరిమల్ల పైడిరాజు, గొంప అయ్యన్న, గొంప పెదబాబు, మండల సత్యనారాయణ, బొబ్బర బంగారు నాయుడు, అక్కిరెడ్డి అచ్చిం నాయుడు, ముమ్మన నారాయణరావు, పాపాన కృష్ణ, గుడివాడ వీర్రాజు, సిరికి శ్రీరామ మూర్తి, వర్రీ వెంకట రమణతదితరులు పాల్గొన్నారు..

## ప్రశాంతంగా ముగిసిన బిసి కార్పోరేషన్ ఇంటర్వ్యూలు:

**- 610 మంది ఇంటర్వ్యూ కు హాజరు: ఎంపిడిఓ రవికుమార్**

**బొబ్బిలిరూరల్, మార్చి 29,మేజర్ న్యూస్:**



స్థానిక బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పి. రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు ప్రశాంతంగా నిర్వహించారు. మండలంలో 90 యూనిట్లకు గాను మండలం నుండి వివిధ గ్రామాలకు చెందిన 610 మంది దరఖాస్తు చేయగా 560 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రవికుమార్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను ఆయా బ్యాంకులు కు పంపించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏదో అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్న కార్యకర్తలు - సీనియర్ కార్యకర్తలకు ఘనసన్మానం**



**పాలకొండ, మేజర్ న్యూస్**

తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదంతో 1982 మార్చ్ 29వ తేదీన ఆవిష్కృతమై నేటికి 43 వసంతాలు పూర్తి చేసుకుని 44వ యేట అడుగుపెడుతున్న సందర్బంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్థానిక కోటదుర్గమ్మ వారి ఆలయంవద్ద సీనియర్ నాయకులు పల్లా కొండబాబు, పాలకొండ నగర అధ్యక్షులు గంటా సంతోష్ చేతులమీదుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి స్వర్గీయ %చీ=% విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు అనంతరం మొదటినుండి పార్టీలోనే ఉంటూ పార్టీ మనుగడకు సహకరించిన సీనియర్ కార్యకర్తలకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్బంగా టౌన్ అధ్యక్షుడు గంటా సంతోష్ మాట్లాడుతూ 43ఏళ్ళ టీడీపీ ప్రస్థానం వెనక కార్యకర్తల కష్టం ఎంతో ఉందని అది గుర్తించిన అధినేత చంద్రబాబుగారు కార్యకర్తే అధినేత అనే నినాదంతో గౌరవవిస్తున్నారని అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో పుట్టిన టీడీపీ నేడు తెలుగువారి ఆత్మవిశ్వాసం పేరుతొ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించుకుని ముందుకు వెళ్తుందని అన్నారు. గత 5ఏళ్ళలో గాడితప్పిన పాలనను క్రమబద్దీకరించడంలో చంద్రబాబు గారి అడుగుజాడల్లో ప్రతీకార్యకర్త నడుస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్నేన అప్పలనాయుడు, రుద్రకోటేశ్వరరావు, ఆనపు జవరాజు,బోగాది వెంకటరమణ,సుంకరి అనిల్, అంపోలు శ్రీను,గుప్తా,వెన్నపు శ్రీనివాస్,సంతోష్, మరియు ఇతర తెలుగుదేశం కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కేపీ అగ్రహారం నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవం

**- ప్రత్యేకంగా ఆకట్టుకున్న జిల్లా స్థాయి కోలాటం ప్రదర్శన పోటీలు**

**బుచ్చయ్యపేట, మార్చి 29, మేజర్ న్యూస్:-**



కే.పీ అగ్రహారం గ్రామంలో శుక్రవారం నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించారు. ముందు రోజు గురువారం రాత్రి జిల్లా స్థాయి కోలాటం ప్రదర్శన పోటీలు ప్రేక్షకులు అందర్నీ ఆకట్టుకున్నాయి. కోలాటానికి వచ్చిన బృందాలకు ప్రత్యేకంగా నగదు బహుమతులు కమిటీ వారు అందజేశారు. ఈ అమ్మవారి పండుగ కేపీ అగ్రహారం గ్రామం తో పాటు చుట్టు పక్కల గ్రామాలైన బుచ్చయ్యపేట, అయితంపూడి, కొండపాలెం, పి భీమవరం, తదితర గ్రామాల వారు ఈ అమ్మవారి పండగ జరుపుకుంటారు. ఆయా గ్రామాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్స్ దగ్గర ఉండి అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే మధ్యాహ్నం జిల్లా స్థాయి ఎడ్ల పందాలు, సాయంత్రం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కొత్త అమావాస్య నూకాలమ్మ తల్లి జాతరలు మండలంలో రాజాం, పెదపూడి, పెద్ద మదిన, గూనెంపూడి, ఆర్ భీమవరం, తురకలపూడి తదితర గ్రామాలలో అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. మండలంలో అతి పెద్ద నూకాలమ్మ తల్లి పండగగా కే పి అగ్రహారంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రతి ఏడాది కొంత మంది బ్రాహ్మిన్స్ వైజాగ్ నుంచి వస్తుంటారు. కే.పీ అగ్రహారం నూకాలమ్మ తల్లిని దర్శించుకోవడం ప్రతి ఏడాది వాళ్లు ఆనవాయితీగా వస్తుంటారు.

## కార్యకర్తలే పార్టీకి పునాది: ఎమ్మెల్యే

**-బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం -ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం**



**పార్వతీపురం రూరల్ మార్చి 29 (మేజర్ న్యూస్):**

తెలుగుదేశం పార్టీ ఇంత పటిష్టంగా ఉందంటే అది కేవలం కార్యకర్తల బలమైననే, ప్రతి కార్యకర్త పార్టీకి పునాది వంటివాడని, రాష్ట్రంలో పార్టీ ఒడిదుడుకులు ,వ్యతిరేక పవనాలు వీచినప్పటికీ ఏ కార్యకర్త చెక్కు చెదరకుండా, మనోధైర్యాన్ని విడవకుండా, గత వైసిపి చేసిన దాడులకు అధైర్య పడకుండా, పార్టీ గెలుపు కోసం చేసిన శ్రమ ,పడిన కష్టం మరువలేనిదని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. మండలం లో ఆ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా కార్యకర్తల నాయకుల నడుమ నిర్వహించారు. అన్ని మాలో మండల కేంద్రంలో పంచాయతీల పరిధిలో పసుపు జెండా ఎగురవేస్తూ పార్టీపై ఉన్న అభిమానాన్ని కార్యకర్తలు నాయకులు పంచుకున్నారు. ఈ సందర్భంగా జనదాల్లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడుతూ వాటిలో మనోధైర్యాన్ని నింపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఏ కార్యకర్త నడుస్తున్నాడో ప్రతి ఒక్కరికి ఆయన చేస్తానని కార్యకర్త కాదు ...నా అన్నదమ్ములని పేర్కొన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతీ కార్యకర్తకు అండగా నిలుస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడిన వారిని అక్కున చేర్చుకుంటున్నారు. ఇందులో భాగంగానే అనారోగ్యంతో మృతిచెందిన ఇద్దరి కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించి అన్నదమ్ముడిలా భరోసా కల్పించారు. జమదాల గ్రామానికి చెందిన పుణ్యవతి, జోగిదొరమెట్టవలసకు చెందిన మండంగి దిట్టమ్మ కుటుంబీకులకు ఒక్కొక్కరికి రూ. 25వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి అన్న ఎన్టీఆర్ అయితే, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాలతో ముందుకెళ్తున్నానని, వారి ఆదర్శాలను పాటిస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నానన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టమొచ్చినా నా దృష్టి తీసుకొచ్చిన వెంటనే నాకు తోచిన సహాయాన్ని చేస్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతీ ఒక్కరికీ అండగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు మండల పార్టీ అధ్యక్షులు బోను చంద్రమౌళి,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## విజయరామరాజుపేట లో త్రాగునీటి చేతిబోరు ఏర్పాటు చేసిన - జడ్పిటిసి దొండా రాంబాబు



**బుచ్చయ్యపేట, మార్చి 29, మేజర్ న్యూస్:**

మండలంలో విజయరామరాజుపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ విజయ కుమార్ కోరిక మేరకు శరగడం వారి వ్యవసాయ కల్లాలు దగ్గర గురువారం త్రాగునీటి చేతిబోరు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి దొండా రాంబాబు మాట్లాడుతూ వ్యవసాయ కల్లాల దగ్గర రైతులు త్రాగునీటికి ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో మండలంలో చాలా గ్రామాల్లో ఇలాంటి బోర్లు ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా విజయరామరాజుపేటలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొండా రాంబాబు తో పాటు మాజీ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు గోవిందు, ఉప సర్పంచ్ జగన్నాధ రావు అలాగే మండలంలో ఉన్న దిబ్బిడి, చింతపాక, అయితంపూడి, పొట్టిదొరపాలెం గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అదే విధంగా గ్రామంలో ఉన్న పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో అభివృద్ధి చూపిస్తా

## ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి ,మార్చి 29 ,మేజర్ న్యూస్:** అనకాపల్లిలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని కూటమి ప్రభుత్వం అనకాపల్లి జిల్లాను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు శనివారం స్థానిక ఎంపీ కార్యాలయంలో జిల్లాలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలతో పాటు పలు అంశాలపై ప్రజలకు తెలిపేందుకు ప్రత్యేకంగా విలేకరుల సమావేశమును నిర్వహించారు.గత 25 రోజులుగా పార్లమెంటు సమావేశాలు మరియు రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు కీలకమైన బడ్జెట్ అంశాల గురించి చర్చలు జరిగాయనిఈ బడ్జెట్ సమావేశంలో మొట్టమొదటిగా అనకాపల్లి పార్లమెంట్ గురించి పార్లమెంట్లో లాటరీ పద్ధతిలో మొట్టమొదటి ప్రశ్న అడిగే అవకాశం రావడం నిజంగా అనకాపల్లి అదృష్టం అన్నారు. పి.ఎం శ్రీ పథకం కింద అనకాపల్లి జిల్లాలో మిగిలిన పాఠశాలలకు త్వరలోనే మంజూరు చేస్తామని కేంద్రమంత్రి తెలియజేశారు.కొన్ని రోజుల క్రితం అనకాపల్లికి కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం జరిగింది అదేవిధంగా అనకాపల్లి జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఏడు కేంద్రీయ విద్యాలయాలు తీసుకురావడానికి కృషి చేస్తున్నాం. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కొరకు కార్యచరణ చేపట్టారని మొదటి ప్రాధాన్యతగా పెందుర్తి, యలమంచిలి, పాయకరావుపేట నియోజకవర్గలలో ఏర్పాటు చేయడం కొరకు ప్రయత్నాలు చేస్తున్నాం అని రానున్న బడ్జెట్లో మిగిలిన నియోజకవర్గాల్లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేస్తాం.అనకాపల్లి జిల్లాకు మరిన్ని పరిశ్రమలు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నాం,ముఖ్యంగా కెమికల్ ఇండస్ట్రీస్ పెందుర్తి యలమంచిలి, పాయకరావుపేట నియోజకవర్గలలో ఏర్పాటు చేయాలని పలువురు పారిశ్రామికవేత్తలతో చర్చించడం జరిగింది అన్నారు.మాడుగుల చోడవరం నర్సీపట్నం నియోజకవర్గ ప్రాంతాలలో ఉపాధి కల్పనే లక్ష్యం గా చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు కొరకు కృషి చేస్తున్నాం అన్నారు.అనకాపల్లి జిల్లాని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం కొరకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం.జిల్లా లో దాదాపు వంద కిలోమీటర్ల సదూర తీర ప్రాంతమును,అల్లూరి సీతారామరాజు స్మృతి వనం, మాడుగుల నియోజవర్గంలో పలు గిరిజన ప్రదేశాల మీద దృష్టి సారించాం అన్నారు.పార్లమెంట్లో అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించడం అదేవిధంగా అరకు కాఫీ ని ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేయడానికి పూర్తిస్థాయి ప్రయత్నం చేస్తున్నాం.దేశంలో ఎక్కడా లేని విధంగా అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో రెండున్నర లక్షల కోట్లు రూపాయలు పెట్టుబడులు తీసుకువచ్చామని అన్నారు.గడిచిన ఐదేళ్లలో వైసీపీ నాయకులు గుడివాడ అమర్నాథ్ గారు కరణం ధర్మశ్రీ గారు ఏ విధంగా అవినీతి చేసారో ప్రజలు చూసారు.వారు చేసిన అవినీతి దందాల మీద త్వరలోనే ఎంక్వయిరీ చేయించి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఏ విషయంలో అయినా చిన్న తప్పు చేశాము అని వైసీపీ నాయకులు మీడియా సమక్షంలో చూపించగలిగితే దేనికైనా సిద్ధమని మరోసారి ఛాలెంజ్ చేశారు.అభివృద్ధిలో మాకు వైసిపి నాయకులు పోటీనే కాదు.చంద్రబాబు నాయుడు గారి అనుభవం పవన్ కళ్యాణ్ గారి ఉన్నతమైన ఆలోచనలు, ప్రధాని మోడీ గారి అండతో కూటమి ప్రభుత్వం పూర్తిగా రాష్ట్ర అభివృద్ధి మీద దృష్టి సారించింది.అనకాపల్లి జిల్లాలో యువత కు మరిన్ని ఉద్యోగాలు కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లా ప్రభుత్వ ఉన్నతాధికారులకు మరియు విజిలెన్స్ అధికారులకు స్వయంగా చెప్పడం జరిగింది ఎక్కడైనా మా పేర్లు ఉపయోగించుకొని తప్పుడు చర్యలకు పాల్పడితే తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు.అనకాపల్లి నుండి అచ్యుతాపురం వరకు నాలుగు లైన్లు రోడ్ల శంకుస్థాపన కొరకు సోమవారం మంత్రి నారా లోకేష్ గారు జిల్లాకు వస్తున్నారని కూటమి నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.అదే విధంగా ఏప్రిల్ పదో తారీకు తర్వాత రాజధాని పనులు పున: ప్రారంభానికి గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారు అమరావతి ప్రాంతానికి వస్తున్నట్లు తెలియజేశారు.

# క్వారీతో పేలుళ్ల భయాందోళనలు



**మెళియాపుట్టి. మార్చి 29 మేజర్ న్యూస్:** మెలియాపుట్టి మండలం మర్రిపాడు సి గ్రామపంచాయతీ పరిధిలో స్టోన్ క్రషర్ యజమాని బాంబు పేలుళ్లు ఉపయోగించడంతో హరినరాయణ కాలనీ లో నివసిస్తున్న వారు భయాందోళనలు చెందుతున్నారు.నివాస సముదాయన్నికి సమీపంలో నున్న స్టోన్ క్రసర్ యాజమాన్యం తమ అవసరాలకోసం విపతీరమైన బాంబు పేళ్ళుల్లకు పాల్పడుతు విధ్వంసం సృష్టిస్తున్నారని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రసరు యాజమాన్య చేపడుతున్న విధ్వంసం దాటికి మా గృహ నిర్మాణాలు బీటలు వాలుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోంద ని బిక్కుబిక్కుమంటు ఇస్తున్నామని వారు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు అలాగే పంటపొలాలు కూడా నాసనం అవుతున్నాయి. దశాబ్దాలుగా సహజ సిద్దమైన ప్రకృతి వనరులను దోచుకుంటూ,మరోవైపు స్థానిక ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్న క్వారీ యాజమాన్యం పై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు శనివారం సమస్యను పరిష్కరించాలని కోరుతూ మండల జనసేన నాయకులు దుక్క బాలరాజు తోపాటు పలువురు తాసిల్దార్ బి. పాపారావుకు విజ్ఞప్తి చేశారు . .ఈ కార్యక్రమంలో పత్రీ మణికంఠ ,కుడితీరి మురళి రావు ,కూర్మపు బాబురావు , కోట శివకృష్ణ ,పిట్ట బాలకృష్ణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.









# విక్టరీ విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక అభినందనలు

**పాతపట్నం మార్చ్ 29 మేజర్ న్యూస్:** నేడు యూటీఎఫ్ భవనం, శ్రీకాకుళం లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో, యురేకా సైన్స్ ఎక్స్పో లో విజేతలైన విద్యార్థులకు అభినందన సభ జరిగింది. ఈ సభకు అధ్యక్షులు గా కుప్పిలి కామేశ్వర రావు అధ్యక్షత వహించగా, నైరా వ్యవసాయ కళాశాల ప్రొఫెషర్ శ్రీ జ్యోతి బసు గారు ముఖ్య అతిథి గా విచ్చేశారు మరియు జన విజ్ఞాన వేదిక జనరల్ సెక్రెటరీ శ్రీ గొంటి గిరిధర్ గారు,జన విజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు సైన్స్ ప్రదర్శన విభాగాల్లో విజేతలు అయిన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను,పాఠశాల యాజమాన్యాలను అభినందించారు. ఇదే వేదికపై వ్యవసాయ సంక్షోభం..పరిష్కారం అనే అంశం పై విజేతలైన విక్టరీ విద్యార్థులను నిర్వాహకులు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలతో సత్కరించి,అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శంకరనారాయణ, డైరెక్టర్లు అప్పారావు, తారకేశ్వరరావు ,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు.




# బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు



**ఆమదాలవలస రూరల్, మార్చ్ 29, మేజర్ న్యూస్:** ఆమదాలవలస మండల పరిషత్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల మంజూరుకు శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో 30 గ్రామ పంచాయతీలకు 255 మంది రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని ఎంపీడీవో వెంకట్రావు తెలిపారు. 57 యూనిట్ల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించగా 160 మంది దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. వీరందరి అర్హత పత్రాలను పరిశీలన చేసి, తుది నివేదికను సిద్ధం చేస్తామని తెలిపారు. అర్హుల జాబితాను ఎంపిక చేసి లబ్ధిదారులకు సమాచారం అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిండెంట్ ఎస్. వాసుదేవరావు, ఈఓపిఆర్డి ఎ. గోపాలరావు,బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

# నలంద పాఠశాలలో ఉగాది ఉత్సవాలు

**మెలియాపుట్టి. మార్చి 29. మేజర్ న్యూస్:** మెళియాపుట్టి మండల కేంద్రంలోని నలంద పబ్లిక్ పాఠశాలలో శనివారం ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో లు ఎస్ దేవేంద్రరావు, పద్మనాభరావు విద్యార్థులకు ఉగాది ప్రాముఖ్యతను, విశిష్టతను తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, పాత్రికేయులకు దుశ్శాలువతో సత్కరించారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నౌపడలో టీడీపీ జెండా ఆవిష్కరణలో వాగ్వివాదం



**సంతబొమ్మాళి, మార్చి 29, మేజర్ న్యూస్ :** మండలంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మర్రిపాడు లో గ్రామ సర్పంచ్ ప్రతినిధి మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ జండా ఆవిష్కరించి పార్టీ స్థాపన నుండి నేటి వరకు జరిగిన పరిణామాలను గుర్తు చేశారు. ఎన్టీఆర్ కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలంలో నౌపడలో జెండా ఆవిష్కరణలో టీడీపీ నాయకులు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. జెండా ఆవిష్కరణకు తనను ఆహ్వానించి, రాకుండానే జెండాను ఎగరవేయడం ఏమిటంటే టీడీపీ సీనియర్ నాయకుడు చెన్నూరు గౌరీ వరప్రసాద్ బాబ్జి నిలదీశారు. ఇది వ్యక్తిగత కార్యక్రమం కాదని పార్టీ కార్యక్రమాం అని నీ ఇష్టం వచ్చినప్పుడు వస్తే ఇక్కడ గంటలు తరబడి ఎవరు నిరీక్షణ చేయరని టీడీపీ కార్యకర్త మహంతి. రాజు సమాధానం ఇచ్చారు. దీంతో ఇరువురి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగి పరుష పదజాలంతో దూషించుకున్నారు. అక్కడ ఉన్న మిగిలిన టీడీపీ నాయకులు సర్ది చెప్పి పంపడంతో వివాదం సద్దుమణిగింది.

# ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నందిగాం, మార్చి 29 మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు పినకన అజయ్ కుమార్ , బగది శేషు మరియు టెక్కలి పట్టణ అధ్యక్షులు కోళ్ల.లవ కుమార్ పాల్గొని ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి, మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించి నాయకులకు, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పేదవాడి ఆకలి నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని,ప్రజాసంక్షేమం కోసం జన్మించిన గొప్ప ప్రజాస్వామిక ఉద్యమం తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు.పేదవారి ఆకలి తీరాలని, సామాజిక న్యాయం జరగాలని ఉద్దేశంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని కొనియాడారు. రెండురూపాయలకే కిలో బియ్యం అందించి సంక్షేమ పాలనకు నాంది పలికి "సమాజమే దేవాలయం %–% ప్రజలే దేవుళ్లు" అని నినదించి, వెనుకబడిన, బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అక్కున చేర్చుకున్న జననేత అన్న ఎన్టీఆర్



అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీకి సేవలందించిన వారికి మెమెంటో, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు,వివిధ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ లు,నాలుగు మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు సర్పంచులు ,ఎంపీటీసీ సభ్యులు ,నీటి సంఘం సభ్యులు, క్లస్టర్ ,యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జు నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**నరసన్నపేట మార్చి 29 మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంతో గ్రామల అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనా ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ అన్నారు. పోలాకి మండలం కోడూరు గ్రామంలో జనసేన పార్టీ నాయకులతో కలసి శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రామ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. కనీస మౌళిక సదుపాయాలను కూడా కల్పించక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామంలోని అటవీశాఖ పరిధిలో ఉన్న జీడిమామిడి తోటలో ఆక్రమణలు జరుగుతున్నాయన్నారు. అక్రమంగా మట్టి తవ్వకాలను చేపడుతున్నారని వాటిని కూడా అరికడతామన్నారు. కోడూరులో మంచినీటి కొరత అధికంగా ఉందని, వాటర్ ట్యాంకు నిరుపయోగంగా పడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో రహదారులు, విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, యువతకు మైదాన సదుపాయం కూడా లేదని తెలిపారు. శ్మశాన వాటిక ఆక్రమణకు గురికావడంతో రోడ్డు సదుపాయం లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గ్రామసమస్యలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుడతామని, కూటమి ప్రభుత్వం సహకారంతో గ్రామంలో మౌళిక వసతులు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం లో రూ. 4కోట్లు 33 లక్షలు అవినీతి.. సిబ్బందిపై డుమా పీడీ మండిపాటు



**సంతబొమ్మాళి,మర్చి 29,మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో వేతనదారులకు వంద రోజులు పని కల్పించాలని మీకు ప్రభుత్వం జీతాలు చెల్లిస్తుంటే మీరు వేతనదారులకు పని కల్పించకుండా ఏం చేస్తున్నారంటూ ఉపాధి సిబ్బందిపై డుమా పిడి బి.సుధాకర్ మండిపడ్డారు. 2023- 24 ఆర్దిక సంవత్సరంలో మండలంలో చేపట్టిన 26 కోట్ల 22 లక్షల 19 వేల 993 రూపాయల ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ ప్రజావేదిక స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో శనివారం నిర్వహించారు. ఈనెల 15వ తేదీ నుండి 28వ తేదీ వరకు సోషల్ ఆడిట్ బృందాలు గ్రామాల్లో తనిఖీలను నిర్వహించి ఉపాధి పనుల్లో రూ. 4 కోట్ల 33 లక్షలు అవినీతిని బట్టబయలు చేశారు. మండలంలో జరిగిన ఉపాధి పనుల్లో కొలతల్లో భారీ వ్యత్యాసం ఉండడంతో లక్షల రూపాయలు అవినీతి జరిగినట్లు సోషల్ ఆడిట్ బృందం గుర్తించారు. పలు పంచాయతీల్లో పని ప్రదేశంలో నేమ్ బోర్డులు లేకపోయినా ఉన్నట్లు, ఆకాశ లక్కవరం పంచాయతీలో పాత నేమ్ బోర్డులను ఏర్పాటు చేసి డబ్బులను కాజేసినట్లు గుర్తించారు. లక్కీవలస పంచాయతీలో చనిపోయిన వారికి పేరున మస్టర్లను నమోదు చేసి డబ్బులను డ్రా చేసినట్లు గుర్తించారు. ఆకాశలక్కవరం, లక్కీ వలస, చిన్న తుంగాం పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనులపై ఏపీడి మళ్లీ ఎంక్వయిరీ చేసి రిపోర్ట్ ను ఇవ్వాలని పిడి సుధాకర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పిడి సుధాకర్ మాట్లాడుతూ పని ప్రదేశంలో ఎస్టిమేట్ కాపీ తప్పనిసరిగా ఉండాలని లేకపోతే వెంటనే చర్యలు తప్పవని ఉపాధి సిబ్బందిని హెచ్చరించారు. సుదీర్ఘకాలం ఇక్కడ పనిచేస్తున్న ఉపాధి సిబ్బంది బదిలీపై వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులకు అర్హులను ఎంపిక చేస్తే రెండు రోజుల్లో అపాయింట్మెంట్ ఇస్తానని, అనర్హులను ఎంపిక చేస్తే రెండు సంవత్సరాలైనా అపాయింట్మెంట్ ఇవ్వనని ఘాటుగా హెచ్చరించారు. సోషల్ ఆడిట్ బృందాలు డబ్బులు తీసుకొని ఆడిట్ ను సరిగా నిర్వహించడం లేదని నా దృష్టికి వచ్చిందని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శైలజ, రాధ, డివిఓ స్వరూప రాణి, హెచ్ ఆర్ మేనేజర్ శ్రావణ్, ఎంపీడీవో జయంత్ ప్రసాద్, ఎస్ ఆర్ పి ఎం .తిరుపతిరావు ఉన్నారు.

## 600 చీరలను పంపిణీచేసిన బర్లవెంకటరమణ

**,సీతానగరం, మార్చి 29 మేజర్ న్యూస్....**

ఉగాది పండగ సందర్భంగా మండలంలోని నిడగల్లు గ్రామానికి చెందిన టిడిపినేత బర్ల వెంకటరమణ గ్రామంలోని ఆడపడుచులకు 600 చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవంతోపాటు ఉగాది పండగను పురస్కరించుకొని ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంటింటికి వెళ్లి చీరలను మహిళలకు అందజేసినట్లు తెలిపారు.ఆయనతోపాటు గ్రామంలోని పలువురు టిడిపినాయకులు, అభిమానులు పాల్గొన్నారు. వెంకటరమణ సేవలను గ్రామస్తులు కొనియాడారు

## తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 29, (మేజర్ న్యూస్).**

కురుపాం మండల కేంద్రంలో "ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం" అను నినాదంతో ఏర్పాటు అయ్యి ప్రజల వద్దకే పాలనను తీసుకొని వచ్చిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హాజరై, కురుపాం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలంకరణ చేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, తెలుగు దేశం ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీ అంచెలంచెలుగా అభివృద్ధి పై పార్టీ వీడియో నాయకులు ,కార్యకర్తలుతో కలసి వీక్షించారు. పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి కోసం ఏర్పడిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని ,తెలుగు దేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అందరుకీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ కార్యకర్తలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఎఎంసి చైర్మన్ కద్రక కళావతి ,మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వుల లావణ్య, మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, మాజీ ఎంపీపీ రమణమూర్తి,సుఖేష్ చంద్ర పండ, తెలుగు దేశం పార్టి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## నేడు తోటపల్లిలో ఉగాది వేడుకలు

**-ఈవో వి వి సూర్యనారాయణ వెల్లడి -ఉగాది సందర్భంగా సుధాకుమార్ శర్మచే పంచాంగ శ్రవణం కార్యక్రమం -శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు...ఈవో సూర్యనారాయణ**

**గరుగుబిల్లి, మార్చి 29, మేజర్ న్యూస్:**



ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పా ట్లు పూర్తి చేశామని దేవస్థానం కార్యనిర్వాహన అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించారు. ఈ మేరకు శనివారం తోటపల్లిలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆదివారం ఉగాది పర్వదినము సందర్భముగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్యాత్మిక ఉపన్యాస కులు, మరియు ప్రధమశ్రేణి తెలుగు పండితులు పొందూరు సుధా కుమార్ శర్మచే పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు పంచాంగ శ్రవణం కార్యక్రమం ప్రారంభ మవు తుందని ఈవో సూర్యనారాయణ పేర్కొన్నారు.ఈమేరకు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది వేడు కలు సందర్భంగా నిర్వహిస్తున్న పంచాంగ శ్రవణం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉగాది పచ్చడిని స్వీకరించాలని కోరారు.

# తెలుగుదేశం పార్టీ కోసం ప్రాణాలైనా ఇస్తా ......ప్రజా సేవకు అంకితం చేస్తా

**-ఘనంగా తెలుగుదేశం 43వ ఆవిర్భావ దినోత్సవం -ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే -తెలుగుదేశం పార్టీ జెండా మోసిన ప్రతీ కార్యకర్త ను పార్టీ గుర్తిస్తుంది -నా ఊపిరి ఉన్నంత వరకు ప్రజా సేవలో తరిస్తా -ఆవిర్భావ దినోత్సవం సమావేశం లో పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయచంద్ర**





**పార్వతీపురం, మార్చి 28, మేజర్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ కోసం ప్రాణాలైనా ఇస్తా, ఎదురొస్తే ప్రాణాలైనా తీస్తా కానీ తల వంచేది లేదని పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర అన్నారు. తెలుగుదేశం 43 వ ఆవిర్భావ దినోత్సవం న్ని పురస్కరించుకొని శనివారం పార్వతీపురం పాత బస్టాండ్ ఆవరణలో ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మేదర వీధి సమీపంలో ఎన్ టి ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్వతీపురం ను అభివృద్ధి పదం లో నడిపించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఎనిమిది నెలలు పూర్తిఅయినప్పటికీ ప్రతి గ్రామ పంచాయతీ లలో మునిసిపల్ వార్డు లలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గతం లో ఇదే పార్టీ లో ఉన్న నాయకులు పదవులు అనుభవించి, ఎమ్మెల్సి గా, జిల్లా పార్టీ అధ్యక్షులు గా పదవులు అనుభవించి డబ్బు కోసం పార్టీ కి మోసం చేసి ఫ్యాన్ పార్టీ తో జతకట్టి రెక్కలు విరిగిపోయాయన్నారు. తెలుగుదేశం పార్టీ జెండా మోస్తున్న ప్రతి కార్యకర్తను, నాయకులను అధిష్టానం గుర్తిస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. పార్వతీపురంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయం నుంచి పాత బస్టాండ్ కు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అక్కడి నుంచి వెళ్లి 13వ వార్డు ఇందిరా కాలనీ జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. మహానుభావులు ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ జెండాను భుజాలపై మోస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు నేను శిరసవంచి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. 43 సంవత్సరాలు తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని అన్నారు. మన భారతదేశంలో ఒక ఉప్పెన, ఒక సంచలనం సృష్టించిన రాజకీయ పార్టీ ఏదైతే ఉందో అదే మనకు తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అప్పట్లో రాష్ట్ర ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ మాటకు తిరుగులేదు అటువంటి వ్యక్తికి ఎదురెళ్లి నిలదీసిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు, అప్పట్లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, కాపాడి ఈరోజు మనం సగౌరవంగా నిలబడ్డామంటే అది అన్న నందమూరి తారక రామారావు గారి ఆశీస్సులేనని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ చెక్కుచెదరకుండా ఉన్నదంటే అది నాయకులు, కార్యకర్తలు, అభిమానుల వల్లేనని అన్నారు. ప్రతి పేదవాడి ఆకలి తీరుస్తున్నది, వారి బాధలను అర్థం చేసుకున్నది, వారి కష్టసుఖాలు తెలుసుకొని పరిష్కరించేది కేవలం ఒక్క మన తెలుగుదేశం పార్టీ అని, దానికి పూర్తిస్థాయి బాధ్యత వహించేది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను నేను ఆదర్శంగా తీసుకొని నా ఊపిరి ఉన్నంతవరకు అన్న స్వర్గీయ ఎన్టీ రామారావు, మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రజాసేవకే అంకితం అవుతానని ఈ సభా వేదిక సాక్షిగా మన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ హామీ ఇస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

**-రెండు కుటుంబాలకు రూ.25వేలు చొప్పున ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే**



**పార్వతీపురం, మార్చి 29, మేజర్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రతీ కార్యకర్తకు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అండగా నిలుస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడిన వారిని అక్కున చేర్చుకుంటున్నారు. ఇందులో భాగంగానే అనారోగ్యంతో మృతిచెందిన ఇద్దరి కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించి అన్నదమ్ముడిలా భరోసా కల్పించారు. పార్వతీపురం మండలం జమదాల గ్రామానికి చెందిన పుణ్యవతి, జోగిదొరమెట్టవలసకు చెందిన మండంగి దిట్టమ్మలకు చెరో రూ. 25వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీరామారావు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలతో ముందుకెళ్తున్నానని, వారి ఆదర్శాలను పాటిస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నానన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టమొచ్చినా నా దృష్టి తీసుకొచ్చిన వెంటనే నాకు తోచిన సహాయాన్ని చేస్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతీ ఒక్కరికీ అండగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పంచాంగ శ్రవణం

**-రామాలయాల వద్ద పంచాంగ శ్రవణం కార్యక్రమం -సరిపల్లి రవిబాబు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమ శీ -రాశి ఫలాలు చదివి వినిపించిన అర్చకులు రవిబాబు**

**గరుగుబిల్లి , మార్చి 29, మేజర్ న్యూస్:**



ఉగాది పండుగ ముందు కొత్త అమావాస్య సందర్భంగా శనివారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పంచాంగ శ్రవణం కార్యక్రమమును నిర్వహించారు. ఈమేరకు ఆయా గ్రామాల్లోని రామాలయాలు వద్ద పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది.ఆయా గ్రామాల్లోని రామాలయాలు వద్ద జరిగే పంచాంగ శ్రవణం కార్య క్రమంలో భాగంగా ముందుగా గ్రామ పురోహితులు విగ్నేశ్వరపూజ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం పంచాంగ శ్రవణం కార్యక్రమమును నిర్వహిం చారు. పంచాంగ శ్రవణం కార్యక్రమం లో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అదేవిధంగా గ్రామ పురోహితులు ఉగాది నుంచి వచ్చే కొత్త సంవత్సరానికి సంబంధించి రాశిఫలాలను చదివి వినిపించారు.

# శాశ్వత లోక్ అదాలత్ పై అవగాహనా సదస్సు

## -రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదరరావు



**పార్వతీపురం, మార్చి 29, మేజర్ న్యూస్ :**
ప్రజా ప్రయోజన సేవలకు సంబంధించి, శాశ్వత లోక్ అదాలత్ ఆవశ్యకత, సామర్థ్యం పెంపుదల, కేసుల పరిష్కార విధానం, సామర్థ్య పెంపుదల మార్గాలు, వివాదాలను పరిష్కరించే అధికారం శాశ్వత లోక్ అదాలత్‌కు ఉందని, వాటిని వినియోగించుకోవాలని పార్వతీపురం రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదరరావు పేర్కొన్నారు. శనివారం జిల్లా కోర్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పారా లీగల్ వాలంటీర్ల శిక్షణా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు, విద్యుత్ సరఫరాలో వివాదాలు, పోస్టల్, టెలిఫోన్ సేవల్లోని వివాదాలు, పారిశుధ్యం, ప్రజా సంరక్షణ సేవల్లో సమస్యలు, బ్యాంకులు, ఇతర ఆర్థిక లావాదేవీలు జరిపే సంస్థల్లోని వివాదాలను పరిష్కరించే అధికారం శాశ్వత లోక్ అదాలత్‌కు ఉందని వివరించారు. ఆసుపత్రులు, డిస్పెన్సరీల సేవల వల్ల వచ్చే వివాదాలు, భీమా సంస్థల్లో వివిధ కారణాలతో ఏర్పడే సమస్యలను శాశ్వత లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చునని సూచించారు. శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షునిగా జిల్లా జడ్జి స్థాయి అధికారి ఉంటారని, ఆయనతో పాటు ఇద్దరు సభ్యులు ఉంటారన్నారు. కక్షిదారుడు లోక్ అదాలత్‌కు దరఖాస్తు చేసుకుంటే ఎటువంటి రుసుము చెల్లించకుండా సమస్యను పరిష్కరించుకోవచ్చునన్నారు. ఇరువక్షాలు అంగీకారమైన తీర్పు ఇవ్వడం జరుగుతుందని, కక్షిదారులు రాజీ షరతులకు అంగీకరించకుంటే న్యాయస్థానాల మాదిరిగానే తీర్పు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. శాశ్వత లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు అంతిమమని, దీనిపై అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదన్నారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్లు చేయవలసిన విధివిధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు టి. జోగారావు, ప్రభుత్వ సహాయ అడ్వకేట్ బి.సత్యనారాయణ, సీనియర్ అడ్వకేట్ యం.వి. రమణ, జూనియర్ అడ్వకేట్ ఏ.లక్ష్మీపతిరాజు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిళిపురంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**-తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించిన జగదీష్ తదితరులు**



**గరుగుబిల్లి,మార్చి 29,మేజర్ న్యూస్:**
మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామంలో తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు జగదీష్ తెలుగు దేశం పార్టీ జెండాను ఆవిష్కరించా రు. ఈసందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొత్స జోగినాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

**- బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యేతెంటు**



**బాడంగి, మార్చి 29, మేజర్ న్యూస్:**
టిడిపి పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ మార్చి 29వ తేదీ 1982 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని ఆవిర్భావం చేశారని బడుగు బలహీన వర్గాలు ప్రజలు అభ్యున్నతే ధ్యేయంగా పార్టీని స్థాపించారని నాటి నుండి నేటి వరకు టిడిపి పార్టీ ఆయన సిద్ధాంతాలకు లోబడి పని చేస్తుందని బొబ్బిలి బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు అన్నారు శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ను బాడంగి మండలం టిడిపి పార్టీ కార్యాలయంలో పండగలా ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటమునకు మరియు తెర్లాం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తెంటు జయప్రకాశ్ విగ్రహమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీ నిరుపేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ అని నాయకులు ఎందరో మారవచ్చు కానీ టిడిపి పార్టీని వదిలి పేద ప్రజలు మాత్రం మారలేదని పార్టీ సిద్ధాంతాలకు టిడిపి కార్యకర్తలు ఎప్పుడు కట్టుబడి ఉంటున్నారని క్రమశిక్షణ గల పార్టీకి క్రమశిక్షణ గల కార్యకర్తలే ఉన్నారని ఆయన అన్నారు టిడిపి పార్టీని పూర్తిగా భూస్థాపితం చేయడానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇందిరాగాంధీ వైయస్ రాజశేఖర్ రెడ్డి వంటి వారు ఎన్నో కుటిల రాజకీయాలు చేశారని కానీ వారి ప్రయత్నాలను ప్రజలందరూ తిప్పికొట్టారని నేడు కూడా మంచి మెజార్టీతో టిడిపి ప్రభుత్వంను అధికారంలోకి ప్రజలు తీసుకొచ్చారని టిడిపి పార్టీతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు తదుపరి బాడంగితోపాటు గజరాయునివలస తదితర గ్రామాల్లో ఆయన పార్టీ జెండా ఎగరేశారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు, టిడిపి పార్టీ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయునివలస ఎంపిటిసి పాలవలస గౌరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్ సత్యం వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు బి త్రినాధ నాయుడు, సర్పంచ్ కండి రమేష్, ఎంపిటిసి దేవరపల్లి శ్రీనివాసరావు బాడంగి టిడిపి పార్టీ నాయకులు గుణుపూరు స్వామినాయుడు శ్రీనివాసరావు అధిక సంఖ్యలో టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులుతదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన బిసి కార్పోరేషన్ ఇంటర్వ్యూలు



**బాడంగి, మార్చి 29,మేజర్ న్యూస్:**
స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం బీసీ కార్పోరేషన్ ఇంటర్వ్యూలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించారు. మండలంనకు 70 యూనిట్లకు గాను మండలం నుండి వివిధ గ్రామాలకు చెందిన 421 మంది దరఖాస్తు చేయగా 365 మంది హాజరయ్యారు బాడంగి స్టేట్ బ్యాంకు, విశాఖగ్రామీణ బ్యాంకు, తదితర బ్యాంకులకు చెందిన మేనేజర్లు పాల్గొన్నారు ఈ ఇంటర్వ్యూలు ఎంపీడీవో తో పాటు జెడ్పిటిసి రామారావు, మండల పరిషత్ కు చెందిన పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## లోకమాత శ్రీనూకాలమ్మను దర్శించుకున్న నగర మేయర్



**విశాఖపట్నం, మార్చి 29, మేజర్ న్యూస్**
జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నూకాలమ్మ పండుగ మహోత్సవం సందర్భంగా పాత ఆరిలోవ లోని శ్రీ నూకాలమ్మ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను భక్తులకు అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ లోకమాత శ్రీనూకాలమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా అమ్మవారికి పూజలు చేశామని, నూకాలమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని అలాగే నగరాభివృద్ధి జరిగేటట్లు చూడాలని వేడుకున్నట్లు ఆమె తెలిపారు.

## అప్రమత్తంగా ఉండాలి

**-ఈవిఎం గోదాముల తనిఖీలో కలెక్టర్ అంబేద్కర్**



**నెల్లిమర్ల, మార్చి 29, మేజర్ న్యూస్:**
ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శనివారం తనిఖీ చేశారు. షట్టర్లకు వేసిన సీళ్లను తెరిపించి, లోపల గదుల్లో ఉంచిన ఈవిఎంలను పరిశీలించారు. మొత్తం ఏడు నియోజకవర్గాల గదులను తెరిపించి తనిఖీ చేశారు. అనంతరం దగ్గరుండి సీళ్లను వేయించారు. గోదాములవద్ద భద్రతను సమీక్షించారు. అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఓ డి.కీర్తి, తాహసీల్దార్ సుదర్శన్, ఎన్నికల సూపరింటెండెంట్ భాస్కరరావు, ఇతర రెవెన్యూ సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతిపై సమగ్ర నివేదిక ఇవ్వండి

**-రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆదేశం**




**విజయనగరం బ్యూరో, మార్చి 29, మేజర్ న్యూస్ :**
సీతంపేట ఐటీడీఏ పరిధిలో దోనుబాయి గిరిజన ఆశ్రమ విద్యార్థి మృతి పట్ల రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆవేదన వ్యక్తం చేసారు. దోనుబాయి ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సవరచలపతి మంచంపై నుంచిపడి మృతి చెందినసంఘటన వివరాలను సంబంధిత అధికారులను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. విద్య కోసం కుటుంబాలకు దూరంగా వుంటూ చదువుకుంటున్న విద్యార్థుల పట్ల అందరూ బాధ్యత తో వ్యవహరించాల్సివుందనీ, విద్యార్థి మృతికి సంబంధించి జిల్లా అధికారులు సమగ్ర నివేదిక అందించాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆదేశించారు.

# హార్టికల్చర్ లో అవినీతి అక్రమాలు

**-గ్రోతులకి పరిమితమైన మొక్కలు -వేతనాలు ఓకే... సంతకాలు నో -ఉపాధి హామీలు అక్రమాలు చూసి ఆశ్చర్యం...-ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు నిలుపుదల..**




**పార్వతీపురం రూరల్ మార్చి 29 ( మేజర్ న్యూస్):**

మండల పరిధి లో జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతి,అక్రమాలను చూసి ఉన్నత అధికారులే ఆశ్చర్యానికి లోనవుతున్నారు. హార్టికల్చర్ పథకంలో పూర్తిగా లక్షల రూపాయల ను అక్రమాలు చేశారని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. రైతుల పేరిట మొక్కలు పంపిణీ చేసినట్లు అందుకు సంబంధించి గుమ్మలు తీసేందుకు చెల్లింపులు జరిగినట్లు తప్పుడు లెక్కలు చూపించి ఈ పథకం యొక్క లక్ష్యాలకు తూట్లు పొడిచి, ఉపాధి హామీ అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి దుర్వినియోగం పాల్పడ్డారు. మండల పరిధిలో గల అన్ని పంచాయతీల్లో హార్టికల్చర్ పథకంలో అక్రమాలు జరిగినట్లు స్పష్టంగా సామాజిక తనిఖీ బృందం బట్టబయలు చేసింది. కొన్ని పంచాయితీలో రైతుకు ఇచ్చిన మొక్కలు సామాజిక తనిఖీ బృందంకి క్షేత్రస్థాయిలో కనిపించకపోగా, మరికొన్నిచోట్ల కనీసం నామమాత్రపు బొమ్మలు కూడా కనబడకపోవడం ఆశ్చర్యకరం. ఇదిలా ఉంటే మరికొన్ని పంచాయితీలో వేతన జీవులకు ఇచ్చిన వేతనాలు చెల్లింపులో సంతకాలు గాని వేలిముద్రలు గాని తీసుకుని చెల్లింపులు జరగాలి. ఇవేవీ చేయకుండా వారికి గుడ్డిగా చెల్లింపులు చేశారంటే ఫీల్డ్ అసిస్టెంట్ల అద్భుత మాయాజాలం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ విధంగా హార్టికల్చర్ పథకంలో జరిగిన తప్పిదాలను చూసి ఒక దశలో డుమ పిడి అసహానికిలోనై మొక్కలు వేయడం ...చంపేయడమే మీ పని అని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని అవినీతి అక్రమాలు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సామాజిక తనిఖీలు బహిర్గతమైంది. ఎంపీపీ ఎం సుధారా ణి అధ్యక్షతన ఎంపీడీవో జీవీ రమణమూర్తి పర్యవేక్షణలో సోషల్ ఆడిట్ పై సామాజిక తనిఖీ జరిగింది. జనతాల్లో ఓ రైతుకి ఇచ్చిన రెండెకరాల్లో జీడి మొక్కలు మాయం కదా పెదమరికిలో పకీర్నానికి ఇచ్చిన మామిడి మొక్కలు కనిపించలేదు ఈ మొక్కల నిర్వహణ మూడేళ్ల పాటు ఉండాలి ఇవి చేయకుండా నామమాత్రంగా మొక్కలు ఇచ్చినట్లు తప్పుడు లెక్కలు చూపించి అధికారులు నిధులు దుర్వినియోగం చేసినట్లు తేలింది. అనేక పంచాయతీలో కూడా వేతనాలు చెల్లింపులో అక్రమాలు జరిగినట్లు స్పష్టమైంది. ఇవన్నీ చూసిన పీడీ అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలను నిలుపుదల చేయాలని ఇన్చార్జ్ ఎంపీడీవో జీవీ రమణమూర్తికి సూచించారు. అంతేకాకుండా అవినీతి అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్లు వారి జీతాల నుంచి ప్రభుత్వ ధనాన్ని తిరుగు చెల్లించాలని లేదంటే శాఖ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## సీతంపేటలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**సీతంపేట మార్చ్29 మేజర్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'తెలుగుదేశం కుటుంబ సభ్యులకు' శుభాకాంక్షలు. 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ..మన తెలుగుదేశం పార్టీ. 'అన్న' నందమూరి తారకరామారావు గారి దివ్య ఆశీస్సులతో...సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణం. పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం. ఈ కార్యక్రమంలో సీతంపేట మండల పార్టీ అధ్యక్షులు సవర తోట మొక్కలింగం గారు, నియోజక వర్గ ఐటీడీపి కోఆర్డినేటర్ ఇమరక పవన్ మరియు క్లస్టర్ ఇంచార్జి చంద్రశేఖర్, సోమునాయుడు,సుబ్బారావు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# వేసవిలో వడ దెబ్బ తగలకుండా ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు



**పార్వతీపురం,మార్చి29, మేజర్ న్యూస్ :**

వేసవి దృష్ట్యా వడ దెబ్బ తగలకుండా ప్రజారోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. ఆరోగ్య కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా వైద్యాధికారులు,108 సిబ్బందికి ఆయన పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల,గ్రామీణ స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించి నివారణ చర్యలపై ముందస్తు కార్యాచరణ చేయాలన్నారు. వేసవిలో తలెత్తే అనారోగ్య సమస్యలు,ప్రమాదసంకేతాలు,డీహైడ్రేషన్,వడ దెబ్బ,హీట్ వేవ్స్ పై పారా మెడికల్ సిబ్బంది,క్షేత్ర స్థాయి సిబ్బందికి రీ ఓరియంటేషన్ శిక్షణ ఇచ్చి అప్రమత్తం చేయాలని ఆదేశించారు.ప్రాథమిక,గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని,ఎప్పటికప్పుడు వాటి లభ్యత ను వైద్యాధికారులు పరిశీలించాలన్నారు.108 వాహనంలో కోల్డ్ ఐస్ ప్యాక్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండేలా చూసుకోవాలని 108 కోఆర్డినేటర్ కు సూచించారు.ఆరోగ్య కేంద్రాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.బుధ,శని వారాల్లో నిర్వహించే టీకా కార్యక్రమాన్ని ఉదయంత్వరగాప్రారంభించాలన్నారు.ఆసుపత్రుల్లో విద్యుత్ అంతరాయం లేకుండా ఇన్వర్టర్,బ్యాటరీ పనితీరు గమనించాలన్నారు.చిన్నారులు, గర్భిణిలు,వృద్ధులు,దీర్ఘకాలిక రోగుల పట్ల మరింత జాగ్రత్తలు అవసరమని వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి వేసవిలో ప్రబలే ఆరోగ్య సమస్యలు,ముందస్తుజాగ్రత్తలు,అందుబాటులోఉన్నవైద్యసేవలపైప్రజలకుతెలియజేయాలన్నారు.ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా,ప్రచార సాధనాలు,సామాజిక మాధ్యమాల ద్వారా వేసవి జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.అధిక ఉష్ణోగ్రతల్లో శ్రమతో కూడిన పనులు చేయరాదని,ఎప్పటికప్పుడు నీరు,మజ్జిగ,నిమ్మరసం, ఓఆర్ఎస్,గ్లూకోజు,కొబ్బరి నీళ్లు,నీట్ శాతం సమృద్ధిగా ఉన్న పండ్లు తీసుకోవాలని,మాంసాహారం,నూనె,తీపి పదార్థాలు,శీతల పానీయాలు తగ్గించాలని సూచించారు.జిల్లా నోడల్ అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు వడదెబ్బ,డీహైడ్రేషన్ పై రీ ఓరియంటేషన్ కల్పించారు.అధిక ఉష్ణోగ్రతలు కారణంగా శరీరం వీరీతంగా నీటి శాతాన్ని కోల్పోవడం(డీహైడ్రేషన్)వల్ల వడదెబ్బకుగురవుతారన్నారు.తలనొప్పి,తలతిరగడం,తీవ్రమైన జ్వరం,మగత నిద్ర,ఫిట్స్,పాక్షిక/పూర్తి అపస్మారక స్థితి వడదెబ్బ లక్షణాలని వివరించారు.ఓఆర్ఎస్ ను ఒక లీటరు పరిశుభ్రమైన నీటిలో కలిపి కొద్దికొద్దిగా ఇవ్వాలన్నారు.అపస్మారక స్థితిలో ఉంటే నీరు,ద్రావణాలు త్రాగించకూడదని,దగ్గర్లో ఉన్న ఆరోగ్య కేంద్రానికి వెంటనే తరలించాలన్నారు.

# వడ్డీలో 50% రాయితీ పొందడానికి మిగిలినవి కేవలం ఇంక రెండురోజులే కమీషనర్ తుమ్మి జయరాం



**పాలకొండ, మేజర్ న్యూస్**

ఈ నెల 30,31 సెలవురోజులైనప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు రేపు మరియు ఎల్లుండి నగర పంచాయితీలో క్యాష్ కౌంటర్లు ఉదయం 6గం. నుండి రాత్రి 9గం. వరకు తెరిచే ఉంటాయని కమీషనర్ జయరాం తెలిపారు. కావున ప్రజలు ఈ అపురూప అవకాశంను వినియోగించుకోవాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను (ఇంటి పన్ను, ఖాళీస్థలం పన్ను) బకాయిలను ఏకమొత్తంగా ఒకేసారి చెల్లించినట్లయితే చెల్లించాల్సిన వడ్డీలో 50% రాయితీని పొందవచ్చున్నారు. ఈ నెలాఖరు లోగా భాకీగా ఉన్న ఇంటి పన్నులను, కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు చెల్లించని పక్షములో ఆన్లైన్ లో ఏప్రెల్ 1 వ తేదీ నుండి చేర్చబడిన అదనపు వడ్డీతో సహా చెల్లించవలసి వస్తుందని కనుక ప్రజలు వెంటనే కుళాయి పన్నులు, నీటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు మొదలగునవి ఈ నెలాఖరు లోగా మీ వద్దకు వచ్చే సచివాలయ సిబ్బందికి గానీ లేదా నగర పంచాయితీలో ఉన్న కలెక్షన్ కౌంటర్ లో గానీ చెల్లించి తగు రశీదు పొందవలసినదిగాను తద్వారా పాలకొండ నగర పంచాయితీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజలకు

# మక్కువ లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మక్కువ మార్చి 29 , (మేజర్ న్యూస్)**

మక్కువ మండలంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి . ఇందులో భాగంగా మండలంలో మేళాపువలస కాలనీలో మండల పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాలనాయుడు పార్టీ జెండా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా పార్టీ ఆవిష్కరణ నేత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చేసిన సేవలను పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయుడు కొనియాడారు. అలాగే మండల కేంద్రమైన మక్కువలో సీనియర్ నాయకులు డాక్టర్ పి మల్లేశ్వరరావు ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్స్ కు నూతన వస్త్రాల పంపిణీ



**సీతంపేట మార్చ్ 29 మేజర్ న్యూస్**

నిత్యం అహర్నిశలు సీతంపేట గ్రామాన్ని పారిశుధ్యం నుండి కాపాడే వారే గ్రీన్ అంబాసిడర్స్.. వీరి సేవను గుర్తించి ఉగాది సందర్భంగా ఎంపీడీఓ గీతాంజలి, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ,ఐటీడీపి కోఆర్డినేటర్ ఇమరక పవన్, సర్పంచ్ కళావతి, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నూతన వస్త్రాల పంపిణీ చేయటం జరిగింది..

## బెట్టింగ్ జూధానికి ముకుతాడు వేయాల్సిందే.

**-కురుపాం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు.**



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 29 (మేజర్ న్యూస్).**

అత్యాధునిక డిజిటల్ మార్కెటింగ్ వ్యూహాలతో అనైతిక వ్యాపారాన్ని వృద్ధి చేసుకుంటూ ధనికులు, మధ్యతరగతి కుటుంబాలు వెరసి సగటు మనిషిని సైతం పిండి పిప్పి చేస్తున్న అక్రమ బెట్టింగ్ వెబ్సైట్లను, యాప్లను తక్షణమే నిషేధించాలని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన గుమ్మలక్ష్మీపురంలో విలేకరులతో మాట్లాడుతూ, ఏమాత్రం కష్టపడకుండానే కాసులు కూడ పెట్టాలన్న అత్యాశ మనిషిని ఈ జూదం వైపు నడిపిస్తుందని, పెద్దపెద్ద ఉద్యోగుల నుంచి రోజువారి కూలీల వరకు, గృహునిల నుంచి విద్యార్థుల వరకు చాలామంది ఆన్లైన్ బెట్టింగులకు బానిసలు అవుతూ ఉన్న డబ్బు అంతా పోగొట్టుకొని కోట్లు, లక్షల్లో అప్పులు చేసి వాటిని తీర్చే దారి లేక తమకు తామే కడతేర్చుకుంటున్నారని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. చివరకు కన్నవారు కొట్టుకున్నవారు కడుపున పుట్టిన వారిని సైతం అనాధలను చేసి సర్వనాశనమైన కుటుంబాల దయనీయ గాథలు ఎన్నో ఊరూరా ప్రతినిత్యం వినబడుతూనే ఉన్న ఈ రొంపిలోకి ఎగబడుతుండటం విషాదకరం అని ఆయన అన్నారు. ఇంట్లోనూ, ఆఫీసుల్లోనూ కూర్చుని గుట్టుగా జూదం ఆడే వీలుండటంతో పాటు సినిమా తారలు, క్రికెటర్లు, సోషల్ మీడియాలో బహిరంగ ప్రకటనలతో చాలామంది బెట్టింగులకు మరింత ఆకర్షణ అవుతూ ఆ మోజులో తమ బ్రతుకులతో పందేలు వేస్తూ నేరగాలను పెంచి పోషిస్తున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. దేశీయంగా నాలుగు ప్రధాన బెట్టింగ్ వెబ్ సైట్లకు మూడు నెలల్లో 160 కోట్ల విజిట్స్ వచ్చేయని డిజిటల్ ఇండియా ఫౌండేషన్ సంస్థ తాజాగా లెక్క కట్టిందని ఆయన పేర్కొన్నారు. కాగా ఆన్లైన్ బెట్టింగు జూధానికి ముక్కుతాడు వేయాలంటే పదునైన చట్టంతో పాటు అంతర్జాల ప్రకటనలను పూర్తిగా నిషేధిస్తూ కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు హెచ్చరికలను బేఖాతరు అంటున్న సెలబ్రిటీలు బెట్టింగ్ జూదగాలకు కఠినమైన శిక్షలు పడాల్సిందానని చిన్నారావు సూచించారు.

## నేడు శంబర పోలమాంబ ఆలయంలో పంచాంగ శ్రవణం



**మక్కువ, మార్చి 29, (మేజర్ న్యూస్) :-**

పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామం లో వేంచేసియున్న ఉత్తరాంధ్రల ఇలవేల్పు శ్రీ పోలమాంబ అమ్మవారి చదురు గుడిలో నేడు అనగా ఆదివారం పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ తెలిపారు. తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పోలమాంబ అమ్మవారి చదురు గుడిలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు పార్వతీపురం వాస్తవ్యులు ప్రముఖ పండితులు తెలుగు భాషా ప్రవీణులు శ్రీమాన్ బంకుపల్లి లక్ష్మీ నారాయణ శర్మ వారిచే పంచాంగ శ్రవణం చెప్పబడునని ఆయన తెలిపారు. భక్తులు , గ్రామస్తులు సదరు పంచాంగ శ్రవణం కార్యక్రమమునకు విచ్చేసి శ్రీ పోలమాంబ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆయన కోరుతున్నారు.

## అగ్ని ప్రమాద బాధితురాలు జయమ్మకు 22,800 ఆర్థిక సహాయం.

**-గ్రామ సర్పంచ్ పిలుపుమేరకు పంచాయతీ ప్రజలు ఔన్నత్యం.**



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 29 (మేజర్ న్యూస్).**

గ్రామ సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్రావు, ఉప సర్పంచ్ కిషోర్, వైశ్య సంఘాధ్యక్షులు హరి మాస్టర్, కాపు సంఘ అధ్యక్షులు మన్మధ, జనసేన అధికారి అనిల్, కొత్తకోట విష్ణు, శ్రీధర్, జగదీష్ హెల్పింగ్ హాండ్ సభ్యులు వినోద్, రాజా గ్రామ పెద్దలు మరియు సచివాలయ సిబ్బంది ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన ముగడ జయమ్మకు సహాయం చేయమని జి యల్ పురం గ్రామదేవత గ్రూపు ద్వారా కోరిన వెంటనే అగ్ని ప్రమాద బాధితురాలు మోగడ జయమ్మకు గ్రామస్తులు ఆర్థిక సహాయాన్ని అందించారని సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్రావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం సర్పంచ్ మాట్లాడుతూ, పంచాయతీ ప్రజలు చాలా ఔదార్యాన్ని ప్రదర్శిస్తున్నారని పంచాయతీలో ఎవరికి కష్టం వచ్చినా తక్షణమే సమాచారం అందించిన మేరకు తమకు తోచిన సహాయ సహకారాలను అందించడం ఎంతో ముదావహమని ఆయన అన్నారు. ఈ మేరకు గ్రూప్ సభ్యులు స్పందించి ఇచ్చిన విరాళాలను హెల్పింగ్ హాండ్స్ నుంచి 22,800 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు.

## నాగూరు గ్రామంలో పంచాంగ శ్రవణం

**-రామాలయాల వద్ద పంచాంగ శ్రవణం కార్యక్రమం -**

**రాశి ఫలాలు చదివి వినిపించిన అర్చకులు బాలకృష్ణశర్మ**



**గరుగుబిల్లి , మార్చి 29, మేజర్ న్యూస్:**

ఉగాది పండుగ ముందు కొత్త అమావాస్య సందర్భంగా శనివారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పంచాంగ శ్రవణం కార్యక్రమమును నిర్వహించారు. ఈమేరకు ఆయా గ్రామాల్లోని రామా లయాలు వద్ద పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది.ఆయా గ్రామా ల్లోని రామాలయాలు వద్ద జరిగే పంచాంగ శ్రవణం కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామ పురోహితులు విగ్నేశ్వరపూజ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం పంచాంగ శ్రవణం కార్యక్రమమును నిర్వహిం చారు.పంచాంగ శ్రవణం కార్యక్రమం లో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అదేవిధంగా గరుగు బిల్లి, నాగూరు, గ్రామాలలో గ్రామ పురోహితులు సరిపల్లి రవిబాబు, బాలకృష్ణశర్మ, ఉగాది నుంచి వచ్చే కొత్త సంవత్సరానికి సంబంధించి రాశిఫలాలను చదివి వినిపించారు. నాగూరులో పంచాంగ శ్రవణం కార్య క్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి శిరీష, మండల వైకాపా కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావులు పాల్గొన్నారు.

## మాదిగలకు న్యాయం జరిగింది

**-మాదిగ ఉద్యోగుల ఫోరం సీనియర్ నాయకుడు యమ్మల సతీష్కుమార్**



**పాలకొండ,మేజర్ న్యూస్**

మాదిగలకు ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని మాదిగ ఉద్యోగుల ఫోరం సీనియర్ నాయకుడు యమ్మల సతీష్కుమార్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదం తెలపడంతో శనివారం పాలకొండలో మాదిగ ఉద్యోగుల ఫోరం ఆధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించారు. మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సతీష్కుమార్ మాట్లాడుతూ 2004 తర్వాత మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతూ వచ్చిందని, అయితే కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమన్నారు. మాదిగ దండోర ఉద్యమం నుంచి నేటి వరకు తమకు సహకరించిన వారందరికీ ధన్యవాదములు తెలిపారు. రాష్ట్రం యూనిట్గా ఎస్సీ వర్గీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల ఫోరం రాష్ట్ర నాయకుడు అలజంగి చిన్నారావు, నియోజకవర్గ అధ్యక్షుడు లోపింటి జడ్డియ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు భోగి విశ్వేశ్వరరావు, గర్భాపు రమేష్, భోగి జమ్సు, యందవ మరియాదాస్, తోలేటి నీలయ్య, మాదిగ ఉద్యోగ ఫోరం పాలకొండ సలహాదారుడు గుత్తావిల్లి లాజరస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొరటాన రవి, జనరల్ సెక్రటరీ పుట్ట భీమేశ్వరరావు, కోశాధికారి యందవ పుష్పనాథం, జిల్లా నాయకులు సార్తి మహేశ్వరరావు, కురమాన రమేష్, యందవ రాజు, సురగల మోహన్, సురగల మధు, మాదిగ స్టూడెంట్స్ ఫోరం నాయకులు కర్రి సతీష్కుమార్, యందవ సునీల్కుమార్, గుంట రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వివోఏలు,ఎన్యుమరేటర్లకు ముగిసిన శిక్షణా కార్యక్రమం

**-జీవనోపాధి ద్వారా సుస్థిరమైన ఆర్థిక తోడ్పాటుకు రుణాలు మంజూరు -ఏపిఎం అప్పలనాయుడు,సి సి లు చందాన తిరుపతిరావు,తదితరులు**

**గరుగుబిల్లి,మార్చి 29,మేజర్ న్యూస్:**



మహిళా సంఘాల సభ్యులు సుస్థిరమైన ఆర్థిక తోడ్పాటు నిమి త్తం జీవనోపాదుల కార్యక్రమము ద్వారా రెండు రోజులు పాటు నిర్వ హించిన శిక్షణ కార్యక్రమం శనివారం తో ముగిసింది. మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల వివో ఏలు మరియు, ఎన్యూమ రేటర్లకు స్వయం సహాయక సంఘాలకు వార్షిక అప్పులు, జీవనోపాదుల ప్రణాళికలు తయారీపై గ్రామ పంచాయతీల పరిధిలోని వివోఏలు మరియు ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరిగిందని మండల వెలుగు ఏపిఎం అప్పలనాయుడు తెలిపారు. అదే విధంగా గ్రామాల్లోని ఎన్యుమరేటర్లు ద్వారా జీవనో పాదుల కార్యక్రమ మును అమలు చేయడం జరుగు తుందన్నారు. మహిళా సంఘాల సభ్యుల అభివృద్ధికి సంబంధించిన అవసరాలను గుర్తించనున్నారని వెల్లడించారు.ఈకార్యక్రమంలోసి సి లు చందాన తిరుపతిరావు,బొంగు రామినాయుడు, వి లక్ష్మణరావు, టి చంద్ర మోహన్ , మరియదాసు, వివోఏలు వావిలపల్లి స్వాతి, ఇజ్జురోతు గౌరీ, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి,పిల్లి విజయ, తదితరులు పాల్గొన్నారు.

# 600 చీరలను పంపిణీచేసిన బర్లవెంకటరమణ

**,సీతానగరం, మార్చి 29 మేజర్ న్యూస్....**



ఉగాది పండగ సందర్భంగా మండలంలోని నిడగల్లు గ్రామానికి చెందిన టిడిపినేత బర్ల వెంకటరమణ గ్రామంలోని ఆడపడుచులకు 600 చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవంతోపాటు ఉగాది పండగను పురస్కరించుకొని ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంటింటికి వెళ్లి చీరలను మహిళలకు అందజేసినట్లు తెలిపారు.ఆయనతోపాటు గ్రామంలోని పలువురు టిడిపినాయకులు, అభిమానులు పాల్గొన్నారు. వెంకటరమణ సేవలను గ్రామస్తులు కొనియాడారు

# పలు గ్రామాలలో ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**సీతానగరం మార్చ్ 29 మేజర్ న్యూస్.**



, మండలంలో పలు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి,కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల టిడిపి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-తోటపల్లిలో టిడిపి కన్వీనర్ అక్కేన మధు ఆధ్వర్యంలో కార్యక్రమం -**

**చిలకాశీలో ద్వారపురెడ్డి సత్తిబాబు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**గరుగుబిల్లి,మార్చి 29,మేజర్ న్యూస్:**



మండల ఎ ర ి ద ి . ల ో ని తోటపల్లి,చిలకా%శీ%, రావుపల్లి, సంతోషపురం, తైతర గ్రామాల్లో తదితర గ్రామాల్లో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా తోటపల్లి గ్రామంలోని ఎన్ టి రామారావు విగ్రహముకు మండల టిడిపి కన్వీనర్ అక్కేన మధుసూధనరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా చిలకాం గ్రామంలో నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు.రావుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నగిరెడ్డి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మన్రాపు పురుషోత్తమునాయుడు, మరడాన తవిటినాయుడు,అంబటి తవిటినాయుడు, పల్ల పాపి నాయుడు, గొట్టాపు లక్ష్మ%శీ% నాయుడు, బొత్స జగదీష్, కలమట అరుణ్ కుమార్, యేగిరెడ్డి నారాయణరావు,తదితరులు పాల్గొన్నారు.

# దయాల్ నగర్ లో ఘనంగా నూకాలమ్మ పండుగ ఉత్సవాలు

**గాజువాక, మార్చి 29, మేజర్ న్యూస్**



జీవీఎంసీ 74వ వార్డు దయాల్ నగర్ క్వారీ రోడ్లో ఉన్న స్వర్ణనూకాంబిక ఆలయంలో కొత్త అమావాస్య పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని ముందుగా స్వర్ణ నూకాంబిక అమ్మవారికి పాలభిషేకం, పసుపు కుంకుమ పంచామృతం అభిషేకాలు పూజలు చేసారు.అనంతరం వంశి రెడ్డి మాట్లాడుతూ నెల రోజుల నుంచి ఈ కొత్త అమావాస్య పండుగ ఉత్సవాలు వరకు రోజు అమ్మవారికి విశిష్ట అలంకరణలు, పూజలు చేశారని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భారీ అన్న సమాఆరాధన జరుగుతుందన్నారు. నెలరోజులపాటు ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అన్నారు. అమ్మవారి దీవెనలు క్వారీ ప్రజలు, గాజువాక నియోజకవర్గం ప్రజలందరిపైన ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు .ఈ కార్యక్రమంలో తిప్పల అప్పలస్వామి,స్వర్ణ నూకాంబిక ఆలయకమిటీ, మహిళాకమిటీ, గ్రామ పెద్దలు, యువకులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 76వ వార్డులో ఘనంగా నూకాలమ్మ పండుగ మహోత్సవాలు



**గాజువాక, మార్చి 29 ,మేజర్ న్యూస్**

జీవీఎంసీ 76వ వార్డు నడుపూరులో కొత్త అమావాస్య నూకాలమ్మ పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగావైఎస్సార్ సీపీ గాజువాక సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి వార్డు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మంత్రి శంకర్ నారాయణతో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం దేవన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు గాజువాక నియోజకవర్గం ప్రజలందరిపైన ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బెల్లాల పెంటబాబు, బొడ్డు కృష్ణరావు బెల్లాల నాగేశ్వరరావు,నాయకలు పితాని పాత్రుడు, పల్లం గోపి, కట్టా సత్యానందం,బెల్లాల సతీష్, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేములపూడి మార్కెట్ వారపు సంత వేలం ఖరారు.

**నర్సీపట్నం మార్చి 29 మేజర్ న్యూస్:**



శుక్రవారం మండల అభివృద్ధి అధికారి. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి సుర్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో వేములపూడి మార్కెట్ వేలంపాట నిర్వహించారు. రెండు దఫాలు వాయిదా అనంతరం ప్రభుత్వం నిబంధనలు అనుసరించి పాట ఖరారు చేశారు. శుక్రవారం జరిగిన వేములపూడి మార్కెట్ వారపు సంత వేలంపాట కామిరెడ్డి పైడియ్య (తండ్రి) గవరయ్య అప్పన్నపాలెం గ్రామము చెందిన వేములపూడి గ్రామ పంచాయతీ వారు జి.యస్.టితో కలిపి రు.3,18,600/-లుకు 2025-26 సంవత్సరంనకు ఆశీలు వసూలు హక్కు పొందారని మండల పరిషత్ ఏవో రమణబాబు తెలిపారు .

# క్రైస్తవ బోధకుడు ప్రవీణ్ పగడాల హత్యపై నిందితులను అరెస్టు చేయాలి:

## -పద్మనాభం మండలం ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.



**పద్మనాభం, మార్చి 29,మేజర్ న్యూస్ :**

మండల కాంప్లెక్స్ ప్రాంగణంలో ఉన్న తహశీల్దార్ కార్యాలయం ఎదుట పద్మనాభం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పాస్టర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల ఇటీవల నాలుగు రోజుల క్రితం రాజమహేంద్రవరం శివారు ప్రాంతంలో జరిగిన హత్యకు సంబంధించి, హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, కేసు పూర్వపరాలు బయటికి తెలియజేయాలని పాస్టర్లు డిమాండ్ చేశారు. ఈ కేసు పై ఎటువంటి పురోగతి లేకపోతే ఉద్యమాలు వధృతం చేస్తామని తెలిపారు.40 మంది పాస్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని తహశీల్దార్ కె ఆనంద్ రావుకు వినతి పత్రం అందజేశారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల కుటుంబానికి పద్మనాభం మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో జాన్ విక్టర్,మోజేష్,డేవిడ్, అబ్రహం,ఏసుదాస్,పద్మ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాడుగుల లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి.



**మేజర్ న్యూస్**

వి మాడుగుల ఈరోజు మాడుగుల మండలం బస్టాండ్ ఆవరణ ము లో అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి నివాళులర్పించారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం పార్టీ నేటికి 43 సంవత్సరాలు పూర్తి చేసుకుని 44 సంవత్సరాలలో అడుగుపెట్టిన మన తెలుగుదేశం పార్టీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ అన్న ఎన్టీఆర్ పెట్టిన కిలో బియ్యం పెన్షన్ పేదవాడికి అనేకమైన సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన అన్న ఎన్టీఆర్ అని ఆయన అన్నారు పేదవాడికి కూడు గూడు ప్రతి పేదవాడికి అందేలా చేశారు అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి పథకాలు ప్రతి పేదవాడికి అందించారు అన్నారు ఈ కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్ మాడుగుల మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు మాడుగుల టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అద్దిపల్లి జగ్గారావు మండల ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ టౌన్ పార్టీ అధ్యక్షులు రంజిత్ వర్మ మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు బు ద్దాల రమణ. భీమ శెట్టి పైడినాయుడు కాశి బాబు జిల్లా మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ టిడిపి సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అందుబాటులోకి జిల్లా విద్యాశాఖాధికారి వెబ్ సైటు.



**అనకాపల్లి, మార్చి 29, మేజర్ న్యూస్:**

జిల్లా విద్యాశాఖాధికారి వారి వెబ్ సైటు ఉపాధ్యాయులకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి వెబ్ సైటు(డీఈఓఎకెపి.కామ్) ను ప్రారంభించినట్లు, అనకాపల్లి జిల్లాకు సంబందించిన వివరములను సంబందిత సైటు నందు ఉపాధ్యాయుల సౌకర్యార్థం ఉంచడం జరుగుతుందని తెలియజేసారు. అలాగే జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో భాగంగా శనివారం నిర్వహించిన ఒకేషనల్ ఎడ్యుకేషన్ పరిక్షలు 29 పరీక్షా కేంద్రాలలో నిర్వహించబడ్డాయని, 4999 మంది విద్యార్థులకు గాను 4803 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైయ్యారన్నారు. 196 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా సాంఘిక శాస్త్రం పరీక్ష ఏప్రిల్ ఒకటవ తేది మంగళవారం యధావిధిగా ఉదయం 9:30 నుంచి 12:45 గంటల వరకు జరుగుతుందని ఒక ప్రకటనలో తెలియజేశారు. రంజాన్ పర్వదినం ఈ నెల 31వ తేదీ సోమవారం జరుగుతున్నందున పరీక్షను మంగళవారం నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించి, ఆదేశాలు జారీ చేసిందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ మార్పును గమనించాలని ఆయన ప్రకటనలో కోరారు.

# బీసీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలకు 335 మంది హాజరు



**నెల్లిమర్ల, మార్చి 28, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల నగరపంచాయతీలో బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం బయిరెడ్డి సూర్యనారాయణ కల్యాణ మండపంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కమిషనర్ అప్పలరాజు ఆధ్వర్యంలో 20 వార్డులకు సంబంధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరిపారు. అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు. 439 మంది అభ్యర్థులకు గాను 335 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, సిఎంఎం దన్నాన గోవింద, బీసీ కార్పొరేషన్ ప్రతినిధులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరుకల పాకలు గ్రామంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బాడంగి, మార్చి 29, మేజర్ న్యూస్:**

మండలంలోని ఎరుకులపాకల గ్రామంలో శనివారం టిడిపి పార్టీ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు సర్పంచ్ పాలవలస పార్వతి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ43 వ ఆవిర్భావ దినత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలవలస గౌరు పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి మిఠాయిలను పంచారు.జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆయన గ్రామంలో ఉన్న వారి కుటుంబ సభ్యులు అందరూ చేత గ్రామంలో టిడిపి పార్టీ ఆవిర్భావం నుండి గ్రామంలో ఉన్న వారమంతా పార్టీ కట్టుబాట్లకు సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నామని మా ప్రాణం ఉన్నంతవరకు టిడిపి పార్టీ క్రమశిక్షణ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటామని ప్రమాణం చేయించారు

# మంచినీటి కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలి.



**రామభద్రపురం మేజర్ న్యూస్**

మండలంలో మంచినీటి కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మండల స్పెషలాఫీసర్ జి.ప్రశాంత్ కుమార్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించాలని తెలిపారు. అటువంటి గ్రామాల్లో మంచినీటి కోసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇటీవల కాలంలో ఎండలు మెండుగా ఉండడంతో ప్రజలంతా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధిహామీ పథకం కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. పని ప్రదేశం వద్ద టెంట్లు, మంచినీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై కూడా ఆరా తీశారు. ముఖ్యంగా ఉపాధిహామి పథకం పనులు, లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆకుల సులోచనారాణి, ఎంపీడీవో రత్నం పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

**-కొప్పలవెలమ కార్పోరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు**



**రామభద్రపురం మేజర్ న్యూస్**

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని కొప్పలవెలను కార్పోరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు అన్నారు. మండల కేంద్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆశయాలను స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. పేదలకు కనీస అవసరాలు తీర్చడంలో తెలుగుదేశం పార్టీ ముందంజలో ఉంటుందని అన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని కొనియాడారు. పీ4తో పేదరికం నిర్మూళనే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతినాయుడు అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని ఆరోపించారు. మే నెలలో తల్లికి వందనం, రైతు భరోసా అమలవుతుందని తెలిపారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పల్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సభ్యులు భవిరెడ్డి చంద్రా, వసంతుల తిరుపతిరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు చొక్కాపు రామారావు, వసంతుల వెంకటరావు, గొర్రె రామారావు, దేవర తిరుపతిరావు, మజ్జి తిరుపతి, హరిబాబు, చింతల లక్ష్మణరావు, మడక సింహాచలం మడక రామారావు, చింతల ఉమా తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన రోజే మరణం

## -శేషు కుమార్ సేవలు మరువలేనివి..

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**మార్చి 29, మేజర్ న్యూస్:**

మాకవరపాలెం మండలం టిడిపి నాయకుడు రుత్తల శేషు కుమార్ తెలుగుదేశం పార్టీకి దాదాపు 25 సంవత్సరాలుగా అంకితభావంతో . సేవలు అందించారు. టీడీపీ మండల అధ్యక్షుడిగా, మాకవరపాలెం సర్పంచ్ గా జెడ్పీటీసీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన ఆయన సేవలను మరువలేనివని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. చిన్న వయసులోనే మరణం చెందడం బాధాకరమని అన్నారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శేష్ కుమార్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన రోజునే మరణించడం బాధాకరం అన్నారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజునే ఆయన మరణించడం ఎంతో బాధాకరమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు విచారం వ్యక్తం చేశారు. పార్టీకి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు25 ఏళ్లుగా పార్టీకి సేవలు అందిస్తున్న రుత్తల శేషు కుమార్ సేవలు మరువలేనివని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు.. అనారోగ్యంతో మృతి చెందిన శేష్ కుమార్ భౌతికాయానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం రోజే శేషు కుమార్ మృతి చెందడం బాధాకర విషయం అన్నారు. అదేవిధంగా ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్పీకర్ వెంట ఆయన సతీమణి చింతకాయల పద్మావతి. సర్పంచ్ శిరీష తదితరులు నివాళులు అర్పించారు..

# అల్ ఇండియా కోచ్ రిఫ్రెష్ కోర్స్ లో సర్టిఫికెట్ అందుకున్న శాప్ కోచ్ అబ్బు

**నర్సీపట్నం మార్చి 29 మేజర్ న్యూస్:**




అల్ ఇండియా వివిధ రాష్ట్రాల నుండి 26 మంది స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా వారి పాటియాలా పంజాబ్ లో గత వారం రోజులుగా నిర్వహించిన అల్ ఇండియా కోచ్ రిఫ్రెష్ కోర్స్ లో సర్టిఫికెట్ అందుకున్న శాప్ కోచ్ అబ్బు అల్ ఇండియా వివిధ రాష్ట్రాల నుండి 26 మంది పాల్గొన్నారు ఇందులో భాగంగా ద్రోణచార్య అవార్డ గ్రహీత చంద్రలాల్ (హర్యానా ఖేలో ఇండియా ఎక్సలెన్సీ మేనేజర్ ) 29న పాటియాలా పంజాబ్ స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా సెంటర్ లో ఈరోజు సర్టిఫికెట్ అందజేశారు కొత్తగా వచ్చిన ఇంటర్నేషనల్ వరల్డ్ ఒలింపిక్ లెవెల్ బాక్సింగ్ యొక్క రూల్స్ రెగ్యులేషన్స్ మెడికల్ వెయిట్ కంట్రోలింగ్ వంటి వాటిపే రిఫ్రెష్ కోర్స్ నిర్వహిస్తారు ఇంటర్నేషనల్ కోచ్ ఐన అబ్బు ఇప్పటికీ క్రీడాకారులను తయారు చేయడానికి కొత్త కొత్త కోర్సెలు సైకాలజీ, న్యూట్రిషన్ స్టార్ కోర్స్ లు చేసి బాకర్లను నేషనల్ ఇంటర్నేషనల్ స్థాయి కి తీసుకు వెళ్తున్న అబ్బుకు అభినందనలు తెలిపిన నర్సీపట్నం నింజాస్ అకాడమీ మరియు నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ కోచ్ లు డైరెక్టర్స్ చైర్మన్ వెలగా నారాయణ రావు సుతాపల్లి శ్రావణ్ సుతాపల్లి శ్రీకాంత్, సురేష్ సీనియర్ కోచ్ యర్ర శేఖర్ అభినందిస్తున్నారు మన నర్సీపట్నం లో బాక్సింగ్ లో ఎంతో మంది నేషనల్ ఇంటర్నేషనల్ బాక్సర్లును తయారు చేసిన అబ్బు గార్ని పలువురు అభినందిస్తున్నారు

## నాటుసారా నిర్మూలించడమే ముఖ్య ఉద్దేశం



**రామభద్రపురం మేజర్ న్యూస్**

గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా నిర్మూళనకు పోలీసు, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా దాడులు నిర్వహిస్తుందని బొబ్బిలి రూరల్ సీఐ నారాయ ణరావు బొబ్బిలి ఎక్సైజ్ సీఐ పి.చిన్నంనాయుడులు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో శనివారం విలేఖర్లతో మాట్లాడుతూ మండలాన్ని సారా రహిత మండలంగా తీర్చిదిద్దడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా సారా తయారు చేసినా, విక్రయించినా ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. ఇప్పటికే గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించి సారా ఊటలు ద్వంశం చేస్తున్నామని అన్నారు. మండల పరిధిలోని జోగిందొరవలస, కర్రిందొరవలస గిరిజన గ్రామాల్లో నాటుసారా తయారు చేస్తున్నవారికి కౌన్సిలింగ్ ఇచ్చామని, తయారీ నిలుపుదల చేయకపోతే సంక్షేమపథకాలు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. ఈ నాటుసారాతాగడం వలన మనిషి ఆరోగ్యంపూర్తిగా క్షీణిస్తుందని, తద్వారా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు కూడా పాల్గొన్నారు.

## వివిధ బి సి కార్పొరేషన్ల సబ్సిడీ లోన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికీ ఇంటర్ వ్యూస్

**లక్కవరపుకోట మార్చి 29 మేజర్ న్యూస్:**

జిల్లాలోని వివిధ కార్పొరేషన్ సబ్సిడీ లోన్లు కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనిన అభ్యర్థులకు మండల ప్రజా పరిషత్, %ూ%. కోట కార్యాలయం నందు తేది: 01.04.2025 ఉదయం 10.00 గంటలకు ఇంటర్వ్యూ లను బ్యాంక్ మేనేజర్లు మరియు సంబంధిత అధికార్లు నిర్వహించెదరు అని ఎంపీడీఓ ఏ స్ అప్పారావు బుధవారం తెలిపారు దరకాస్తూచేసుకున్న వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు మరియు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు ఇప్పటికే దరఖాస్తు దారుల జాభితా ఆయాగ్రామ సచివాలయాలు పంపడం జరిగింది అని ఈ విషయం సచివాలయ అధికారుల ద్వారా కూడా అభ్యర్థులకు తెలియజెస్తున్నట్లు ఆయన తెలిపారు

## మార్లాపల్లి లో ఆడ పెయ్యల ప్రదర్శన పోట



**ీ లక్కవరపుకోట మార్చి 29 మేజర్ న్యూస్:**

లక్కవరపుకోట మండలం లోని మార్లాపల్లి గ్రామంలో మార్చి 31 సోమవారం ఆడపెయ్యల ప్రదర్శన పోటీ నిర్వహించబడును.అని ఎల్ కోట వెటర్నరీ డాక్టర్ కె గాయత్రి తెలిపారుఈ పోటీలలో మూడు కేటగిరీ లలో లేగదూడ ల ప్రదర్శన ఉంటుందిఅన్నారు వీటిలో 0- 3 నెలల వయస్సు ఉన్న ఆడపెయ్యలు 3-6 నెలల వయస్సు ఉన్న ఆడపెయ్యలు 6-12 నెలల వయస్సు ఉన్న ఆడపెయ్యలు గా విభజిస్తామని కనీసం 40 %శీ% 50 ఆడపెయ్యలు పెట్టాలి పోటీలో పెట్టాలని అన్నింటిలో ఆరోగ్యంగా మరియు సరైన సంరక్షణ తో ఉన్న పెయ్యలకి మొదటి, రెండు మరియు మూడవ బహుమతులు ఇవ్వబడుతుంది.అని అలాగే ఈ పోటీ లో పాల్గొన్న వారందరికీ బహుమతి ఉంటుంది అని ఆమె తెలిపారు ఈ అవకాశాన్ని పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె కోరడమైనది.

## వైభవంగా ఎల్ కోట శ్రీ నూకాలమ్మ తల్లి పండుగ



**లక్కవరపుకోట మార్చి 29 మేజర్ న్యూస్:**

ఎల్ కోట మండల కేంద్రం లోని జామి వీధీ లో గల శ్రీ నూకాలమ్మతల్లి తీర్థము శనివారం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు పసుపుకుంకుమలతో అమ్మవారిని పూజించి వారి మొక్కులు తీర్చుకున్నారు మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేసారు సాయంత్రం అమ్మవారి ఘటాల ఊరేగింపు మేళ తాళాలతో వైభవంగా నిర్వహించగా సాయంత్రం సాంగీక నాటకము ప్రదర్శించారు

## ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవము వాడ వాడ లా ఎగిరిన టీడీపీ జెండా



**లకవరపుకోట మార్చి 29 మేజర్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం శనివారం టీడీపీ నాయకులూ ఘనంగా నిర్వహించారు ఎల్ కోట మండలములో ప్రతి గ్రామం లో నాయకులూ పార్టీ జెండాను ఎగుర వేసి జెండా పండుగ నిర్వహించారు ఎల్ కోట మండల కేంద్రం హాస్టల్ జంక్షన్ వద్ద రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ ఆధ్వర్యములో ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జెండా అవిస్కరణ చేసారు ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ.మన తెలుగుదేశం పార్టీయని 'అన్న' దివంగత నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో...సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణమని ,పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమని రాంప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులూ మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు అలాగే పార్టీ కోసం కష్టపడే ఇతర నాయకుల్ని ఘనంగా సన్మానించారు రేగ లో మాజీ సర్పంచ్ ఈశ్వరరావు మ్మార్ల పల్లి లో సర్పంచ్ గోగాడ సత్యం కళ్ళేపల్లిలో జక్కాన కన్నబాబు లచ్చిమిపేట లో భూమిరెడ్డి సతీష్ ఆధ్వర్యములో జెండా పండగను నిర్వహించారు ఎల్ కోట కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జెడ్పిటిసి కరేడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి, సీనియర్ నాయకులు శ్రీనాథ్ పెదబాబు గారు, రాష్ట్ర గౌరవ కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ,మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రాజేష్ మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### - కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**ఆరిలోవ, మార్చి 29, మేజర్ న్యూస్**

జీవీఎంసీ, 13వ వార్డులో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవం వార్డు టిడిపి పార్టీ కార్యాలయంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి కార్పొరేటర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కెల్ల సత్యనారాయణ,అడ్డూరి వెంకటరమణ, ట్రావెల్ రాజు, మాధవ్ సాహు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవము వాడ వాడ లా ఎగిరిన టీడీపీ జెండా



**లకవరపుకోట మార్చి 29 మేజర్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం శనివారం టీడీపీ నాయకులూ ఘనంగా నిర్వహించారు ఎల్ కోట మండలములో ప్రతి గ్రామం లో నాయకులూ పార్టీ జెండాను ఎగుర వేసి జెండా పండుగ నిర్వహించారు ఎల్ కోట మండల కేంద్రం హాస్టల్ జంక్షన్ వద్ద రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ ఆధ్వర్యములో ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జెండా అవిస్కరణ చేసారు ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ.మన తెలుగుదేశం పార్టీయని 'అన్న' దివంగత నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో...సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణమని ,పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమని రాంప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులూ మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు అలాగే పార్టీ కోసం కష్టపడే ఇతర నాయకుల్ని ఘనంగా సన్మానించారు రేగ లో మాజీ సర్పంచ్ ఈశ్వరరావు మ్మార్ల పల్లి లో సర్పంచ్ గోగాడ సత్యం కళ్ళేపల్లిలో జక్కాన కన్నబాబు లచ్చిమిపేట లో భూమిరెడ్డి సతీష్ ఆధ్వర్యములో జెండా పండగను నిర్వహించారు ఎల్ కోట కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జెడ్పిటిసి కరేడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి, సీనియర్ నాయకులు శ్రీనాథ్ పెదబాబు గారు, రాష్ట్ర గౌరవ కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ,మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రాజేష్ మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కమ్యూనిటీ భవనం గౌరవ అధ్యక్షునిగా : బుడుమూరి గోవింద్



**ఆరిలోవ, మార్చి 29, మేజర్ న్యూస్**

జీవీఎంసీ 9వ వార్డు,సింహగిరి కాలనీ, పెదగదిలి సర్వీస్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ భవనానికి గౌరవ అధ్యక్షులుగా బుడుమూరి గోవింద్ ఏకపక్షంగా ఎన్నుకున్నట్టు గోవింద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ భవనం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు . సభ్యులు మువ్వల శ్రీను, తదితరులు తో కలిసి గోవింద్ భవనాన్ని పరిశీలించారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఆదర్శంగా తీసుకుందాయి- తహసిల్దార్ కే ఆనందరావు:



**పద్మనాభం, మార్చి 28, మేజర్ న్యూస్ :**

శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ , రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ , భారతీయ జనతా పార్టీ పద్మనాభ మండల శాఖ , ప్రకృతి చికిత్సాలయం విశాఖపట్నం సంయుక్త నిర్వహణలో %శ్రీ% సీతారాముల రామాలయం ప్రాంగణంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు తామ్రపత్ర గ్రహీత శ్రీమతి రూపాకుల విశాలాక్షి 99వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మనాభం మండలం తహసీల్దార్ కే ఆనందరావ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను ఆదర్శంగా తీసుకుందామని సమాజానికి పిలుపునిచ్చారు. జాతీయ స్వాతంత్ర్య ఉద్యమంలో సమరయోధులది కీలక భూమిక అని అన్నారు . గాంధీజీ పిలుపునందుకొని విశాలాక్షి కుటుంబ సభ్యులు ఉప్పు సత్యాగ్రహం , క్విట్ ఇండియా , హరి జనోద్ధరణ ఉద్యమం సర్వోదయ ఉద్యమాల్లో కీలక పాత్ర వహించి జైలు శిక్ష అనుభవించారని పేర్కొన్నారు. నేటి యువతకు, సమాజానికి ఆదర్శప్రాయ%శీ%గా నాటి స్వాతంత్ర సమరయోధులు నిల్చారని, అందులో రూపాకుల విశాలాక్షి ఒకరు అని తహసిల్దార్ కొనియాడారు. 1946 వ సంవత్సరంలో తిరుపతి వెంకటేశ్వర స్వామి కోవెలలో హరిజనుల ఆలయ ప్రవేశమును 10,000 మంది కార్యకర్తల సహకారముతో విజయవంతం చేశారని తహసీల్దార్ గుర్తు చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ అతిధి పద్మనాభం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మనాభం , శ్రీ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ రూపాకుల విశాలాక్షి చిన్నతనం నుంచే కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు అని , ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ , రాజస్థాన్ , గుజరాత్ , మధ్యప్రదేశ్ , మద్రాస్ రాష్ట్రాలలో పర్యటించి స్వాతంత్ర్య ఉద్యమము యొక్క అవశ్యకతను ప్రజలకు రూపకములు , పాటలు ద్వారా తెలియజేశారని పేర్కొన్నారు. నిరంతరము హరిజనుల అభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు. రూపాకుల విశాలాక్షికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతినెలా తనకు వచ్చే పెన్షన్ లో సగభాగము పేద విద్యార్థుల విద్యకు , వివాహములకు ఆర్థిక సహకారం నేటికీ అందిస్తున్నారని ఎండిఓ గుర్తు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక వక్త ఉపాధ్యాయురాలు, వాసవి క్లబ్ ప్రతినిధి స్వప్న మాట్లాడుతూ మహిళలంతా అన్ని రంగాలలో ముందుండి స్వాతంత్ర సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఇదిలా ఉండగా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భారతీయ జనతా పార్టీ పద్మనాభ మండల అధ్యక్షులు తమటపు నాగమణి మాట్లాడుతూ జాతీయ స్వాతంత్ర్య ఉద్యమంలో మహిళలదే కీలక భూమిక అని రూపాకుల విశాలాక్షి స్వాతంత్రవోద్యమంలో నిరూపించారని పేర్కొన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి , సావిత్రిబాయి పూలే , సరోజినీ నాయుడు , దుర్గాబాయి దేశ్ముఖ్, విజయలక్ష్మి పండిత్ మొదలగు వీర వనితలు స్వాతంత్ర ఉద్యమానికి ఊపిరి పోసారని , వీరి అడుగుజాడలే నేటి తరానికి మార్గదర్శకం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా రూపాకుల విశాలాక్షి చిత్ర పటానికి తహసిల్దార్ కే ఆనంద్ రావు, ఎంపీడీవో ఎం ఆనంద్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి వైద్య విభాగం కన్వీనర్ రుపాకుల రవికుమార్, పద్మనాభం మండలం బిజెపి శాఖ ప్రతినిధులు, పలువురు మహిళలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు, పండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాలాక్షి గారి కుటుంబ సభ్యులు , శిష్టా శ్రీలక్ష్మి , గూడా మైధిలి , జె వి శ్రీధర్ , జయంతి శేష అన్నపూర్ణ మౌనిక , శిష్టా మహేష్ , ఫణి రక్షిత్ , ఫణి కాత్య , క్షీరాబ్ది దుతి , పూజిత మరియు విశాలాక్షి ట్రస్ట్ చైర్మన్ రూపాకుల రవికుమార్, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు , పద్మనాభం మండల బిజెపి నాయకులు సిరపరపు వెంకటరావు , మత్స సోమేశ్వరరావు, కలగర్ల పేర్రాజు, ఎం గౌరెడ్డి , చప్ప కృష్ణ , కంటుబోతు సత్యవతి , కడితి ఈశ్వర రావు, పాలూరి కృష్ణారావు, కొవ్వాడ 41వ బూత్ బిజెపి మన్ కి బాత్ ప్రముఖ్ నాలి బాలాజీ, అధిక సంఖ్యలో స్థానికులు , పేద మహిళలు పాల్గొన్నారు

## భవిష్యత్తులో మంచి డ్రైవర్లుగా గుర్తింపు పొందాలి: జిల్లా ప్రజా రవాణా అధికారి విజయకుమార్




**శ్రీకాకుళం, మార్చి29 మేజర్ న్యూస్:**

ఏపీఎస్ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ శ్రీకాకుళం నందు శిక్షణ పూర్తి చేసుకున్న 19వ బ్యాచ్ డ్రైవర్లకు శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ. విజయకుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా భవిష్యత్తులో మంచి డ్రైవర్లుగా గుర్తింపు పొందాలని, ఆర్టీసీలో డ్రైవింగ్ శిక్షణ తీసుకున్నందుకు వారందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేసినారు. ఏప్రిల్ నెల మొదటి వారం లో 20వ బ్యాచ్ మొదలవుతుందని లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగిన వారందరూ కూడా దరఖాస్తు చేసుకోవచ్చుని 40 రోజులు శిక్షణ తోపాటు మెకానికల్ వర్క్, యోగ, వ్యక్తిత్వ వికాసం, ట్రాఫిక్, రోడ్డు ట్రాఫిక్ రూల్స్ మొదలగు అన్నింటి మీద కూడా శిక్షణ ఇవ్వబడుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని, తదుపరి బ్యాచ్, ఫీజు ఇతర వివరాలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరినారు. ఈ కార్యక్రమం లో శ్రీకాకుళం 1, 2,మరియు టెక్కలి డిపో మేనేజర్లు అమరసింహుడు, రవిశంకర్ శర్మ, శ్రీనివాస్ లు మరియు శిక్షకుడు జి.న్. రావు లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పాచిపెంట, మార్చి 29, మేజర్ న్యూస్:**

మండల కేంద్రమైన పాచిపెంటలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం నాయకులు కార్యకర్తలు, ప్రజలు కలిసి ఘనంగా జరుపుకున్నారు. శనివారం పాచిపెంట ఎంపీటీసీ పల్లేడ ఉమామహేశ్వరరావు, అరుకు పార్లమెంట్ వాణిజ్య విభాగం కార్యదర్శి పూసర్ల నరసింగ రావు, పాచిపెంట వైస్ సర్పంచ్ పల్లెడ వెంకటరమణ, నడిపల్లి మెహర్ బాబా, కొండంగి చిరంజీవి,మాదిరెడ్డి మజ్జరావు, అలజంగి సీతారాం, తదితర నాయకులు కార్యకర్తలు ప్రజలు హాజరై పాచిపెంట ప్రధాన రహదారి చిన్న బజారు సెంటర్లో పార్టీ జెండా ఎగరవేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా అరుకు పార్లమెంట్ వాణిజ్య విభాగం కార్యదర్శి సీనియర్ నాయకులు పూసర్ల నరసింగ రావు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం నింపిన మహానేత నందమూరి తారక రామారావు ఆశయాలను నిలబెడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురించి పార్టీ గొప్పతనం గురించి ప్రజలకు తెలియజేశారు. ప్రజలు అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని మీరంతా సహాయ సహకారాలు అందించాలని ఆయన ప్రజలను కోరారు.

## విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో "నాస్కం" వారి శిక్షణ తరగతులు...

**మద్రిపాలెం, మేజర్ న్యూస్:**



విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో " డిజిటల్ 101 జర్నీ" అనే అంశంపై నాస్కం వారు "టర్నిన్ లెర్నింగ్ సొల్యూషన్స్" తో కలిసి శిక్షణ తరగతులను శనివారం ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, మెషిన్ లెర్నింగ్ డేటా సైన్స్ తదితర అంశాలపై మెలకువలను నేర్పించారు. ఈ శిక్షణ తరగతులు నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏ విధంగా ఉంటాయో క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులకు ట్రైనర్స్ రవితేజ, ఎన్ శ్రీకాంత్ కళాశాలలో ఉన్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతులలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి డిజిటల్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి. ప్రదీప్ వర్మ, సి.ఎస్.ఈ విభాగ అధిపతి డాక్టర్ కే.తేజస్విని, డి.ఎస్, సి.ఎస్, ఏ.ఐ.ఎం.ఎల్ విభాగ అధిపతి డా,, పి.లలిత కుమారి, వివిధ విభాగ అధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భాదినోత్సవం వేడుకలు

**రామభద్రపురం మేజర్ న్యూస్**



మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భాదినోత్సవం ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరణం విజయభాస్కరరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేసి కేక్ కట్ స్వీటు పంచిపెట్టారు జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు మారుమోగించారు ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం కార్యకర్తలు కనిమేరకవెంకట్ నాయదు మత్స లక్ష్మణరావునుసన్మానించారు ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ రవ్వ ఈశ్వరరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతల చిన్నమ్మతల్లి వసంతల సన్యాసినాయుడు నీటి సంఘం అధ్యక్షులు పూడి రాము నాయుడు నారాయణస్వామి రమేషు యాలఅప్పారావు కార్యకర్తలకు సంఖ్యలో పాల్గొన్నారు

## గొట్టపల్లిలో పంచాయతీలో ఎనర్జీస్ మరియు ఎంపీపీ నిధులతో సిసి రోడ్లు



**అనందపురం మార్చ్ 29 మేజర్ న్యూస్**

ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ వెంకటాపురం గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ మరియు ఎంపీపీ నిధులతో సీసీ రోడ్లు గ్రామంలో ,శ్రీరాములవారి గుడి దగ్గర నుండి బంగారమ్మ తల్లి గుడి వరకు కూటమీ నాయకులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు ఆధ్వర్యంలో సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ జ్యోతి గారు,కూటమి నాయకులు నాయుడు బాబు గారు,బన్నీ ,శంకర్, సుంకర శివ, శ్రీరామ్, కొలగాని రమణ, జనసేన నాయకులు సర్పంచ్ జగదీష్ ,%ఎజ్ష్% కనకరాజు , ఇల్లాపూ వెంకట్ జగన్, గ్రామ పెద్దలుమరియు గ్రామస్తులు పాల్గొన్నారు..

## నాటు సారాయి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

### -మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు.



**పలాస,మార్చి 29,మేజర్ న్యూస్.**

నాటు సారాయి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు కోరారు.రాష్ట్ర ప్రభుత్వం నాటుసారా నిర్మూలన కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయ 2.0 అనే కార్యక్రమం చేపట్టారు అని,భాగంగా పలాస ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషియన్ స్టేషన్ పరిధిలోని పెంటిభద్ర గ్రామంలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో గిరిబాబు ముఖ్యఅతిధిగా హాజరై గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడారు.వాస్తవానికి ఎక్కువుగా నాటుసారా తయారీ,విక్రయాలు గిరిజన గ్రామాలలోనే జరుగుతున్నట్లు తెలుస్తుందన్నారు.నాటుసారా తయారీ, విక్రయాలు చేయడం వల్ల వీటికి బానిసైన అనేక మంది వారి కుటుంబాలు చిన్నాభిన్నంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తయారీ చేసిన వారు, విక్రయదారులు నిందితులు గా మారుతున్నారని అన్నారు.అందువల్ల నాటుసారా నిర్మూలనకు అందరం ఐక్యంగా కృషి చేయాలన్నారు.పలాస ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.మల్లిఖార్జునరావు మాట్లాడుతూ నాటుసారా తయారీ,విక్రయాలు చేయడం వల్ల నిందితులు పట్టుబడితే వారిపై చట్టం ఎటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుంది,ఎటువంటి శిక్షణలు పడతాయి అనే అంశాలపై పూర్తి స్థాయిలో వివరించారు. నాటుసారా తయారీ,విక్రయాలు చేపట్టి ముద్దాయిలుగా మారవద్దని,నాటుసారాకు ఎవరూ బలికావద్దని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ సవర రాంబాబు,ఎక్సైజ్ సబ్ ఇనస్పెక్టర్ షైక్సైదాజీ, ఆర్మన్ కె.ధర్మారావు, యూత్ లీడర్ దిలీప్,గ్రామ మహిళా పోలీసు ఎ.ప్రవళిక,ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ.

### - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా.



**అనకాపల్లి, మార్చి 29 మేజర్ న్యూస్:**

అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం తప్పనిసరి అని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను సమీక్షించి, వాటి పురోగతిని విశ్లేషించారు. అదేవిధంగా 2020 కన్నా ముందు ఉన్న పాత కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. బొజ్జన్న కొండ రూట్ లో వాహనాలు క్రమబద్ధీకరణకు, వాహనాల నియంత్రణకు సిబ్బందిని నియమించాలని సూచించారు. మైన్స్, విజిలెన్స్ అధికారులుతో తరచూ క్వారీ లను, క్రషర్ లను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే స్టేషన్లోని సీసీ టీవీ కెమెరాలు పర్యవేక్షించి పూర్తిగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, రోడ్డు ప్రమాదాలు, నేరాలకు ఆస్కారం ఉన్న ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించి, తమ స్వంత ప్రాంగణాల్లో సీసీటీవీ కెమెరాలు అమర్చుకునేలా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. అనుమతిలేని బహిరంగ మద్యం సేవనాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడిపే వ్యక్తులపై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రౌడీ షీటర్లు, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులను కౌన్సిలింగ్ చేయడంతో పాటు, వారి ప్రవర్తనపై నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు. దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి, పగలు గస్తీలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం, పోలీస్ స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళా సంరక్షణ కార్యదర్శులు స్థానిక పోలీసులతో కలిసి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సైబర్ క్రైమ్స్, మహిళా హక్కులు, పోక్సో యాక్ట్, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, రోడ్డు భద్రత నియమాలు వంటి అంశాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అశోక్ కుమార్, ఎస్సై జి.రవికుమార్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త అమావాస్య జాతరలో మాలధారుల భారీ పూజలు.



**అనకాపల్లి, మార్చి 29, మేజర్ న్యూస్:**

స్థానిక శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో మాలధారుల సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో అమ్మవారి జాతర సందర్భంగా ఆలయ ఆవరణలో శుక్రవారం రాత్రి శ్రీ నూకాంబిక అమ్మవారి భారీ అంబరల పూజలు నిర్వహించారు. ఈ పూజలో ప్రముఖ బిల్డర్లు కాండ్రేగుల నాయుడు, కాండ్రేగుల శ్రీరామ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి శ్రీను, బుద్ధ రాజా, మల్ల గణేష్, కె శ్రీను, బుద్ధ చిన్న, సూరిశెట్టి ఉదయ్, అక్షర పవన్ రాజా, మాలధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మ కుమారీ స్ ఉగాది సంబరాలు



**అక్కయ్యపాలెం. మార్చి29 మేజర్ న్యూస్**

షడ్రుచులతో జీవిత పరమార్ధం చెప్పే పండుగ ఉగాది అని ఏ పీ ఈ పీ డీ సీ ఎల్ మాజీ చీఫ్ జనరల్ మేనేజర్ యం సింహాద్రి రాజు ఆకాంక్షించారు.ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం విశాఖపట్నంలోని స్థానిక సేవా కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం సీతమ్మధార ఏపీఎస్ఇబి పార్కు కమ్యూనిటీ హాల్లో ఉగాది సంబరాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.ముఖ్య అతిధులుగా ఏపీఈపీడీసీఎల్ మాజీ చీఫ్ జనరల్ మేనేజర్ యం సింహాద్రి రాజు,విశాఖ సమాచారం దినపత్రిక అధినేత సూరంపూడి వీరభద్రరావు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు,కన్సర్న్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పీకె జోస్ హాజరై జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా షడ్రుచులతో జీవిత పరమార్ధం చెప్పే పండుగ ఉగాది అన్నారు.విశాఖ సమాచారం అధినేత వీరభద్ర రావు మాట్లాడుతూ చైత్ర మాసంతో తెలుగు నెల మొదలవుతుందని తెలుగువారి మొదటిపండుగ ఉగాది అన్నారు.ఈ సందర్భంగా అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ క్రమం తప్పకుండా బ్రహ్మకుమారీలు అన్ని పండుగలు జర్నలిస్టులతో కలిసి చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు.కన్సర్న్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పీకె జోస్ మాట్లాడుతూ ఆధునిక మానవుడి జీవితానికి అన్ని వేళలా ఆయువు పోస్తున్న ప్రకృతి ప్రసాదించిన షడ్రుచుల సమ్మేళనమే ఉగాది అన్నారు.ప్రతి ఒక్కరు సమాజ సేవకు తమ శక్తి కొలది కృషిచేయాలని సూచించారు.భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గౌరవించి భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు రామేశ్వరి అక్కయ్య మాట్లాడుతూ భగవంతుడు సర్వ శక్తివంతుడని వారు ఉంటేనే ఈ ప్రపంచం ఉంటుందని,ఎందుకంటే ఈ ప్రపంచంలో మంచితనం, దైవత్వం క్షీణించిన ప్రతిసారీ భావంతుని శక్తి వాటిని పునరిద్దుస్తుందన్నారు. ప్రపంచంలోని ప్రతి ఆత్మ కు తన ఆధ్యాత్మిక తేజస్సు ప్రసరింపజేసి శాంతి,ప్రేమ,ఆనందాన్ని నింపుతారన్నారు.భగవంతుడు ఈ సృష్టి యొక్క ఆది బిందువుగా అభివర్ణించారు.ప్రముఖ కొరియోగ్రాఫర్,సీనియర్ జర్నలిస్టు నాగరాజు పట్నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.చిన్నారులు ప్రదర్శించిన జానపద నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.అనంతరం అతిధుల చేతుల మీదుగా జర్నలిస్టులకు మామిడి,బెల్లం, వేపపువ్వు తదితర వస్తువులతో కూడిన ఉగాది కిట్ లు అందచేశారు. కార్యక్రమంలో ఏపీఎస్ఈబీ కోలని వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ చైర్మెన్ బ్రహ్మ కుమారి సత్యవతి అక్కయ్య,ఏపీఎస్ఈబీ కోలని వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కే సత్తిరాజు,పలువురు కాలనీ సభ్యులు,అధిక సంఖ్యలో బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**పలాస,మార్చి 29,మేజర్ న్యూస్.**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.పలాస లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జెండాను టిడిపి కార్యాలయం వద్ద టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు ఆవిష్కరించారు.ముందుగా దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో లొడగల.కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ,గాలి కృష్ణారావు,మల్లా శ్రీనివాసరావు, దువ్వాడ శ్రీకాంత్,టంకాల రవిశంకర్ గుప్తా,సప్ప నవీన్,యవ్వారి మోహనరావు,వడ్డి యాదగిరి తోపాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కు సన్మానించారు.

# బడుగు బలహీనవర్గాల కోసమే టీడీపీ

**-.చీపురుపల్లిలో టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...**



**చీపురుపల్లి మార్చి 29 మేజర్ న్యూస్:**

బడుగు, బలహీన వర్గాల కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ పతకాన్ని ఎగురవేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి మహాశయులను స్ఫూర్తిగా తీసుకొని 1982లో తెలుగుదేశం పార్టీని మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు స్థాపించారన్నారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలి అంటూ ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారని ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా, బీసీలకు సముచిత స్థానం పార్టీ కల్పిస్తుందన్నారు. తెలుగు ప్రజల సేవలో నిమగ్నమైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇక ముందు కూడా ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తు కోసం కృషి చేస్తుందని, కులమతాలకు అతీతంగా తెలుగు ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ వేడుకలలో కూటమి ప్రభుత్వం నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ గద్దె బాబురావు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె త్రిమూర్తుల రాజు, రౌతు కాము నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, జిల్లా బీసీ సెల్ ప్రతినిధి దాసరి శివ ప్రసాద్, సారేపాక సురేష్, బలరాం, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**-రూ.22.72 లక్షల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**

**చీపురుపల్లి మార్చి 29 మేజర్ న్యూస్:**



ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం పొందినవారు ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు కోరారు. చీపురుపల్లి నియోజకవర్గంలోని నాలుగు మండలాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.22.72 లక్షల చెక్కులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు చేతులు మీదుగా స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం అందజేశారు. చీపురుపల్లి మండలంలో గొల్లలములగాం పంచాయతీకి చెందిన చలపతి మోక్ష శ్రీ రూ.57,925, పర్ల పంచాయితీ రెడ్డి అప్పలనాయుడు రూ.1.20 లక్షలు, చీపురుపల్లి పట్టణంలో రాయల వెంకటేశ్వర రావు రూ.71,664, మండల కృష్ణ శివ రూ.5,66,681, నిమ్మలవలస పంచాయతీబెవర శివ రూ.40,511 చెక్కులను అందజేశారు. గరివిడి మండలం మందిరి వలస గ్రామానికి చెందిన కోరాడ రామారావు రూ.6 లక్షలు, కొండపేట పంచాయతీ కాకి పైడిరాజు రూ.93,403 చెక్కులను మల్లిక్ నాయుడు అందజేశారు. మెరకముడిదాం మండలంలో కొర్లం పంచాయితీకి చెందిన ఉత్తరావల్లి సత్యారావు రూ. 1.50 లక్షలు, గర్భం పంచాయతీ బార్నాల శ్రీనివాసరావు రూ.51,603 ఇచ్చారు. గుర్ల మండలంలో నడుపూరు గ్రామానికి చెందిన వాకచర్ల అశోక్ రూ.3,01,898, నడిపూరి అప్పయమ్మ రూ.65,536, గరికివలస పంచాయతీ ఆవాల పాపయ్యమ్మ రూ.1,53,144 విలువ చేసే చెక్కులను మల్లిక్ నాయుడు ఆయా మండలాల పార్టీ నాయకులు ఆధ్వర్యంలో అందజేశారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం:

**-ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బేబినాయన**



**బొబ్బిలి, మార్చి 29: మేజర్ న్యూస్:**

బొబ్బిలి కోటలో ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం శనివారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నేటికి 42 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బొబ్బిలి కోటలో 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) పాల్గొన్నారు. మొదటగా ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన గారు పార్టీ జెండాను ఎగురవేసి, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు..అలాగే, దక్షిణ దేవిడీ జంక్షన్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేశారు. అనంతరం, పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ ఇడి స్క్రీన్ పై పార్టీ విశిష్టతను గురించి వివరిస్తూ ప్రదర్శించిన వీడియోనులి పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే వీక్షించారు. తదుపరి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది కానుకగా మధ్యంతర భృతిని ప్రకటించాలి:

**-3వ తేదీన జరుగనున్న క్యాబినెట్ సమావేశంలో వీటిని ప్రకటించాలి: ఏ పి టి ఎఫ్ నాయకులు**




**బొబ్బిలి, మార్చి29: మేజర్ న్యూస్:**

తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదిన కానుకగా ఉద్యోగ,ఉపాధ్యాయ పించనదారులకు చెల్లించే మధ్యంతర భృతి 27 శాతం చెల్లించేలా ముఖ్య మంత్రి ప్రకటన చేయాలని ఏ పి టి ఎఫ్ అకడమిక్ కౌన్సెల్లర్ జ్ సి రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఏ పి టి ఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంవిడుదల చేసి చెలకించిన పి ఎఫ్, ఏ పి జి ఎల్ ఐ సి, సి పి యెస్ బాకాయిలు పట్ల ఆయన కృతజ్ఞతలు తెలియ చేశారు. అలాగే 12 వ వేతన సంఘం నియామకం పై కూడా చర్చించి కమిషన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. క్యాబినెట్ సమావేశంలో తీసుకొనే నిర్ణయం కోసం ఉద్యోగ ఉపాధ్యాయ పింఛను దారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారన్నారు. అలాగే ఉద్యోగులకు రావలసిన కరువు భత్యం, పింఛను దారులకు కరువు సవరణ భత్యం ,పి అర్ సి బకాయిలు విడుదల చేయాలని ఈ బకాయిలు అంద కుండానే ఉద్యోగ ,ఉపాధ్యాయులు మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంస్కరణలో ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగించి వాటిలో కనీసం మూడు పాఠశాల సహాకుల పోస్టులను కేటాయించాలన్నారు. వాటిని డి గ్రేడ్ చేసి మరో పాఠశాలల్లో విలీనం చేయటం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు జోగినాయుడు, బొబ్బిలి మండల శాఖఅధ్యక్షులు సిహెచ్ జె ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశం లిఅధికారుల పనితీరుపై మండిపడ్డ సభ్యులు

**మెంటాడ,మార్చి 29,మేజర్ న్యూస్ :-**



వ్యవసాయం, ఆర్డబ్ల్యు ఎస్, అపాత హామీ, గృహ నిర్మాణ శాఖ, తదితర శాఖల అధికారుల పనితీరు పట్ల మండల ????గౌరవ సభ్యులు మండిపడ్డారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. శాఖల వారీగా తమ ప్రగతి నివేదికలను సభ్యుల ముందు చదివి వినిపించాలని అధికారులను ఎంపీపీ కోరారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ ను ఇద్దన వలస సర్పంచ్ రాయిపల్లి రామారావు రక్షిత మంచినీటి పథక నిర్వహణ బాధ్యతలను గుత్తేదారునికి అప్పగించడం పట్ల, విద్యుత్ బిల్లులు అధికం కావడంతో, సర్పంచ్ ను సంప్రదించకుండా వారి జీతభత్యాలు చెల్లించడం అమానుసుమని ఆయన ప్రశ్నించారు. మూడేళ్ల కిందట జరిగిన విషయాన్ని తమరు నన్ను అడిగితే నేనేం సమాధానం చెప్తానని ఆయన జవాబు ఇచ్చారు. పైపులైన్లు మరమ్మత్తులు చేయడానికి లేని శ్రద్ధ ప్రజాధనం వృధా చేయడానికి ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ అధికారి గోకులకృష్ణ పనితీరు పట్ల మండల సభ్యులు తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారు. ప్రజా ప్రతినిధులకు గౌరవించకుండా తమ ఇష్టానుసారం, తమకు నచ్చిన విధంగా విధులు నిర్వహిస్తున్నారని మండల సభ్యులు ఆరోపిస్తున్నారు. గృహ నిర్మాణ శాఖ ఏ ఈ పదవి విరమణ కావడంతో ఇన్చార్జి ఏఈ మండల సభ్యులకు తెలియని పరిస్థితి ఏర్పడింది. గృహ నిర్మాణ పనులు కుంటు పడే పరిస్థితి ఏర్పడింది. బిల్లులు పడక లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని మండల సభ్యులు ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు ఉపాధి పనులు కల్పించక పోవడంతో వలస బాట పడుతున్నారని, పనులు కావాలని కూలీలు పలుమార్లు కార్యాలయ చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన పనులు కల్పించకపోవడం లో ఆంతర్యం ఏమిటని సభ్యులు ప్రశ్నించారు. సుమారు పది వారాలుగా చేసిన పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో కూలీలు లబో దిబో మంటున్నారని ఏపీవో చిన్నప్పయ్యను ప్రశ్నించారు. అలాగే ప్రతి శాఖలోనూ లోటుపాట్లను మండల సభ్యులు ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భానుమూర్తి, జిల్లా ప్రాదేశిక సభ్యులు, లెంక సన్యాస ప్పలనాయుడు, మండల తహాశి ల్దార్ కె శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ లు సారిక ఈశ్వరరావు, టి దుర్గ లతోపాటు ఎంపీటీసీలు, సర్పంచులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఏఈ నవీన్ ను నీలదీస్తున్న రాయిపల్లి రామారావు దృశ్యం

## నేడు శ్రీ కళాభారతి మున్సిపల్ ఆడిటోరియం 15 వ వార్షికోత్సవం:

**బొబ్బిలి మార్చి 29: మేజర్ న్యూస్:**



శ్రీ కళా భారతీ మరియు నైటింగేల్ మహిళా వెల్ఫేర్ సయుంక్త గా ఆదివారం తెలుగు నామ శ్రీ విశ్వా వసు స.రం. ఉగాది ఉఒత్సవాలు తో పాటు శ్రీ కళా భారతి మునిసిపల్ ఆడిటోరియం 15 వ వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆ సంస్థ ప్రతినిధులు శ్రీ నంబియారు వేణుగోపాల రావు,మరియు శ్రీమతి తూముల అచ్యుత వల్లి అన్నారు. ఆదివారం జరుగు కార్యక్రమంలో రంగస్థల కళాకారుల చే మరియు వివిధ కొలాటం బృందాలు చేత జరుగును. కి.శే. లు రంగస్థల కళాకారుడు పోతుల సోమా రాజు జపాకార్ధం పేద కళాకారులు కు నగదు పురస్కారాన్ని ఇవ్వడం జరుగుతుంది. ఈ సమావేశంలో సంస్థ ఇతర ప్రతినిధులు శ్రీమతి మాటూరు విజయలక్ష్మి ,శ్రీ పుల్లెల శ్రీనివాసరావు మరియు శ్రీ దేవులపల్లి సన్యాసిరావు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ బేబీ నాయన విచ్చేసి పలువురు కళాకారుల ను గౌరివించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమనికి అందరూ ఆహ్వానితులే అని శ్రీ నంబియారు వేణు గోపాల రావు అన్నారు.

# సంకల్ప మెగా జాబ్ మేళా కు అనూహ్య స్పందన:

## - 372 మంది అభ్యర్థులకు ఉద్యోగ అవకాశం కల్పనబీ-జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి, మార్చి 29: మేజర్ న్యూస్:**



బొబ్బిలిలో సంకల్ప మెగా జాబ్ మేళా ద్వారా 372 మంది అభ్యర్థులకు ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ ఎస్) ఆద్వర్యంలో స్థానిక శాసన సభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు సహకారంతో స్థానిక లిరాజా ఆర్.ఎస్.ఆర్.కే.రంగారావు కళాశాల నందు శనివారం “సంకల్ప మెగా జాబ్ మేళా” నిర్వహించారు. ఈ జాబ్ మేళా లో 21 ప్రముఖ బహుళ జాతి కంపనీలు పాల్గొనటం జరిగింది. ఎమ్మెల్యే బేబీనాయన జ్యోతి ప్రజ్వలన చేసి ఈ జాబ్ మేళాను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా వచ్చే 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఉపాధి కల్పించే సంకల్పంలో భాగంగా ఈ జాబ్ మేళా ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రభుత్వం లక్ష్యమని, విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. అలాగే, తాను మాట ఇచ్చిన విధంగా ప్రతి 6 నెలలకు ఒకసారి తన స్వంత ఖర్చులతో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తానని చెప్పారు.ఈ జాబ్ మేళాకు 1312 మంది లిఅభ్యర్థులు హాజరయ్యారు.వీరిలో పలు కంపెనీలకు లి372 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 13,000/- నుండి 60,000/- వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో ముఖ్య అతిథులుగా బొబ్బిలి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ మరిశర్ల రామారావు , జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, టీడీపీ నాయకులు శ్రీ నంది హరి , జి.ప్రశాంత్ కుమార్ (నైపుణ్యాభివృద్ధి అధికారి), వీరేంద్ర కుమార్ (కాలేజ్ ప్రిన్సిపల్),ఎ. అరుణ(ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మరియు స్కిల్ డెవలప్మెంట్ ప్లేస్మెంట్ అధికారి), టి. భాస్కర్(ఎంప్లాయిమెంట్ యంగ్ ప్రొఫెషనల్), యశ్వంత్ (సీడాప్ సిబ్బంది), కళాశాల మరియు స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్త దాన శిబిరానికి విశేష స్పందన.

## -శ్రీ సత్య సాయి విద్యా విహార్ లో 79 యూనిట్ ల రక్త సేకరణ.

**పలాస,మార్చి 29,మేజర్ న్యూస్.**



పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్య సాయి విద్యా విహార్ లో శనివారం నిర్వహించిన ఉచిత రక్త దాన శిబిరానికి విశేష స్పందన లభించింది. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలలో భాగంగా, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రాణదాత బ్లడ్ బాంక్ వారి సౌజన్యం తో శ్రీ సత్య సాయి విద్యావిహార్ రామకృష్ణ పురం నందు 79 యూనిట్లు రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీను, కార్యదర్శి శరత్ బాబు,ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి, ఉపాధ్యాయులు అనుదీప్,దాలేటి సర్, అరుణ్ సర్,మౌనిక,నవ్య,మమత,పుర ప్రజలు,ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సాయి,సమితి కన్వీనర్ ఇప్పిలి తిరుమల, జగదీష్,జిల్లా సాధన శిబిరం ఇంచార్జ్ జామి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన:

## - మధ్యాహ్న భోజన పథకం లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే

**బొబ్బిలి మార్చి 29: మేజర్ న్యూస్:**

బొబ్బిలి పట్టణం పాతకోటలో ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను శనివారం ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే.రంగారావు(బేబీ నాయన)ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి బోధనా విధానం, మౌళిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం గురించి వాకబు చేయగా అప్పుడప్పుడు భోజనం బాగోవడంలేదు అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. పిల్లలు చిన్న చిన్న ప్లేట్లలో భోజనం చేయడం గమనించిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన వారందరికీ ఒకేలాంటి ప్లేట్లను తాను కొని పంపిస్తానని చెప్పారు. అలాగే ఆహారం విషయంలో ఎటువంటి రాజీ పడవద్దని, నాణ్యత లోపించకుండా ప్రతిరోజూ పిల్లలకు రుచికరమైన ఆహారం పెట్టాలని హెచ్చరించారు.అనంతరంఉపాధ్యాయులతో మాట్లాడి పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని, అందుకు ప్రభుత్వం తరుపున ఎలాంటి సహకారం కావాలన్నా తనతో చెప్పమని తెలిపారు.

# అరుకు ఎంపీకి పార్లమెంటు సాక్షిగా పరాభవం

## - వైసీపీ మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

**పార్వతీపురం, మార్చి 29, మేజర్ న్యూస్ :**



ఇటీవల పార్లమెంటు ప్రాంగణంలోనే ఎన్డీఏ కూటమి ప్రోటోకాల్ ఉల్లంఘించింది అంటే ఇతర చోట్ల కూడా అదే పందాను అవలంబిస్తుందని తాము నమ్ముతున్నాము అని పార్వతీపురం మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు మీడియాతో అన్నారు. శనివారం ఆయన మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేస్తూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అరకు కాఫీని అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేసిన సందర్భంలో కేంద్ర మంత్రులు, కేంద్రంలోని ఎన్డీఏ కూటమి నాయకుల చేతుల మీదుగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ లతో కలసి పార్లమెంట్లో కాఫీ స్టాల్ ఏర్పాటు చేయడం శుభ పరిణామమే అయినప్పటికీ అరకు కాఫీని పార్లమెంట్ వేదికగా స్టాల్ ఏర్పాటు చేసే కార్యక్రమంలో స్థానిక అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజారాణిని ఆహ్వానించక పోవడం అధికార ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రోటోకాల్ ఉల్లంఘన కాదా అని ఆయన ప్రశ్నించారు. స్థానికంగా ఉన్న గిరిజన మహిళ ఎంపీని అగౌరవ పరచడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై దేశ ప్రధాని, కేంద్రమంత్రులు, మేధావులు ఆలోచన చేయాలని, ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు.

## తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ కు సన్మానం.

**పలాస,మార్చి 29, మేజర్ న్యూస్.**



తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు,శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్,జిల్లా అధ్యక్షుడు కలమట వెంకట రమణ కలిసి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు కు శ్రీకాకుళం లో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ బలోపేతానికి విఠల్ రావు ఎంతో కృషి చేస్తున్నారని ఆయనను కొనియాడారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు డ్రోన్లు వినియోగించాలి



**పార్వతీపురం, మార్చి 29, మేజర్ న్యూస్ :**

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు డ్రోన్లు విస్తృతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం ఎక్కడా ఉండరాదని అన్నారు. నాటు సారా తయారీ సైతం ఉండకుండా పక్కాగా పర్యవేక్షణ జరగాలని ఆయన స్పష్టం చేశారు. అసైన్డ్ భూములలో ఎవరైనా నాటు సారా తయారు చేస్తే పట్టాలు రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. నవోదయం కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఎక్సైజ్ శాఖను ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ పనితీరు మరింత మెరుగు కావాలని ఆయన ఆదేశించారు. అటవీ ప్రాంతంలోను నాటు సారా తయారీ వంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పర్యవేక్షణ జరగాలని అటవీ శాఖ అధికారిని ఆదేశించారు. మందుల దుకాణాలలో వివిధ రూపాల్లో మందుల విక్రయాలు, కాలం చెల్లిన మందులు విక్రయాలు జరిగితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రులలో మందుల వినియోగం రిజిస్టర్ పక్కాగా ఉండాలని ఆయన చెప్పారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత నెల 288.255 కిలోల గంజాయి పట్టివేయడం జరిగిందన్నారు. 394 పాఠశాలలు, కళాశాలల్లో ఈగల్ క్లబ్ లు ఏర్పాటు చేశామని వివరించారు. ప్రతీ రోజు డ్రోన్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారి డి ఆశా మాట్లాడుతూ పార్వతీపురం పట్టణంలో నాలుగు మందుల దుకాణాలపై దాడులు నిర్వహించామని, మూడు దుకాణాలు నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరపడాన్ని గుర్తించామని వాటి లైసెన్స్ లను రద్దు చేశామని తెలిపారు. జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనాథుడు మాట్లాడుతూ జిల్లాలో నవోదయం కార్యక్రమం క్రింద 137 గ్రామాలను గుర్తించామన్నారు. 168 గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, 74 గ్రామాల్లో గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేశామని వివరించారు. ఒడిశా అధికారులతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించుటకు సమన్వయం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈగల్ టీమ్ అవగాహన కార్యక్రమాలపై రూపొందించిన పోస్టర్ లను ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ సమావేశంలో ఏఎస్ పి అంకిత సురానా, డిప్యూటీ కలెక్టర్ డా. పి ధర్మచంద్రా రెడ్డి, పాలకొండ డిఎస్ పి ఎం రాంబాబు, జిల్లా అటవీ అధికారి జిఏపి ప్రసూన, జిల్లా రవాణా అధికారి టి దుర్గా ప్రసాద్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.బి. వాగ్దేవి, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఎస్ కృష్ణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం శశి కుమార్, ఈగల్ టీమ్ ఇన్స్పెక్టర్ కల్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూకాలమ్మ ను దర్శించుకున్న గంటా

**భీమునిపట్నం, మార్చి 29, మేజర్ న్యూస్ :**

భీమిలి గ్రామ దేవత నూకాలమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం దర్శించుకున్నారు. అర్చకులు, అధికారులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఆయనకు స్వాగతం పలికారు. పర్యవేష్టం చుట్టి ఆలయంలోకి తీసుకు వెళ్లారు. అనంతరం ఆలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పండితులు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, పార్టీ నాయకులు గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర, తాట్రాజు అప్పారావు, కనకల అప్పలనాయుడు, బీజేపీ నాయకులు కంటుభూక్త రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ఆస్తి పన్ను చెల్లించవచ్చు

### -జీవీఎంసీ కమిషనర్ ఎమ్.ఎన్.హారేంధిర ప్రసాద్

**విశాఖపట్నం మార్చి 29, మేజర్ న్యూస్**



విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల గృహ యజమానులు / ఆస్తిపన్ను చెల్లింపుదారులు నేడు, రేపు ప్రభుత్వ సెలవు దినాలైనప్పటికీ ఆస్తి పన్ను చెల్లించవచ్చని జీవీఎంసీ కమిషనర్ ఎమ్.ఎన్.హారేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) ఎస్.శ్రీనివాసరావు శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.మార్చి 30వ తేదీ ఆదివారం ఉగాది, 31వ తేదీ సోమవారం రంజాన్ పర్వదినాల సందర్భంగా ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తో పాటు అన్ని జోనల్ కార్యాలయాలలో గల సౌకర్యం కేంద్రాలు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఆస్తి పన్నుదారుల ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల చెల్లింపుల కొరకు పనిచేస్తాయని, కావున ఇంటి పన్ను , ఖాళీ జాగా పన్నుల బకాయి దారులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 -25 సంవత్సరములకు సంబంధించి ఆస్తి పన్నులను చెల్లించి వడ్డీలో 50 శాతం రాయితీను పొందవచ్చునన్నారు. 2025 మార్చి 31వ తేదీ తరువాత ఆస్తి పన్నులు చెల్లించిన వారికి వడ్డీ పై రాయితీ ఉండదన్నారు. కాబట్టి ప్రభుత్వం కల్పించిన ఆస్తి పన్నులపై వడ్డీలో 50 శాతం రాయితీ సదవకాశాన్ని ఆస్తి పన్నుదారులు మార్చి 31వ తేదీ లోగా పొంది పన్నులను చెల్లించవచ్చునన్నారు. ఆస్తి పన్ను చెల్లించి విశాఖ నగరాభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి యం వి వి ప్రసాద్ ఆధ్వర్యంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం.



**కొయ్యూరు మార్చ్ 29మేజర్ న్యూస్ :**

పాడేరు నియోజకవర్గం కొయ్యూరు మండలం ఆర్ కొత్తూరు గ్రామపంచాయతీ పెదమల్లవరం గ్రామస్తులు వైసిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి సుమారు 50 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి యం వి వి ప్రసాద్ రేగం కొండబాబు, రేగం తమ్మి నాయుడు ,జంపా రాజబాబు, జంపా దేవుడు ,కొనకం దేవుడు, కూడా నాయుడు, జంపా గంగరాజు ,కూడా గంగరాజు, జంపా జోగురాజు, రేగం అప్పారావు ,రేగం చినరాజు బాబు లకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ కొత్తూరు సర్పంచ్, ఉప సర్పంచ్ అప్పలనాయుడు, ఆర్.గోవిందు ,ఆర్.శ్రీనివాసరావు మరియు ఆర్ కొత్తూరు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన:

### -ఎమ్మెల్యే బేబినాయన ను దుశ్శాలవాతో సత్కరించిన ముస్లిం సోదరులు

**బొబ్బిలి మార్చి 29: మేజర్ న్యూస్:**



రంజాన్ నెల సందర్భంగా శనివారం బొబ్బిలి పట్టణ జామియా మసీద్ లో ఇఫ్తార్ లో విందు లో ఎమ్మెల్యే బేబినాయన పాల్గొన్న పాల్గొన్నారు. ముందుగా గౌరవ ఎమ్మెల్యే శ్రీ బేబీ నాయనను ముస్లిం సోదరులు దుశ్శాలవాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం బేబినాయన అందరికీ, ముందుగా రంజాన్,ఈద్

## ఉత్తరాంధ్రలో మండుతున్న ఎండలు

### -అనకాపల్లి, ఎస్ కోటల్లో 40డిగ్రీల ఉష్ణోగ్రత లు నమోదు-విశాఖ పరిసర ప్రాంతాల్లో 29 డిగ్రీలు ఉన్నా...37 డిగ్రీల ఉష్ణోగ్రత ఫీలింగ్



**విశాఖ పట్నం, మార్చి 29, మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్ర భానుడి ప్రతాపంతో ఉడుకుతుంది. మార్చి చివరి నాటికే 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుంటే అసలు ఎండా కాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో అనే ఆందోళనలో ఉత్తరాంధ్ర ప్రజలున్నారు. సాధారణం కంటే 4 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్న ఐఎండీ హెచ్చరికలతో సాధారణ ప్రజలు తల్లడిల్లుతున్నారు. మార్చి చివరి నాటికే పగటి ఉష్ణోగ్రతలు మండిపోతున్నాయనీ బయటికి రాలేక పోతున్నామని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఉత్తరాంధ్ర లోని పలు జిల్లాల్లో భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో సగటున 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ఏపీలో సాధారణం కంటే 4 డిగ్రీల వరకు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఏపీలోని 150కి పైగా మండలాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయని ఐఎండీ తెలిపింది. హీట్ వేవ్స్ కారణంగా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని వివరించింది. కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు తెలిపింది. ఎస్.కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రుద్రవరంలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు వెల్ల డించింది. విశాఖ సమీపంలోని సబ్బవరం, ఉత్తరాంధ్ర లోని వీరఘట్టంలో 41 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొంది.

## 75 వ వార్డులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**గాజువాక, మార్చి 29, మేజర్ న్యూస్**



తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 75 వ వార్డ్ సీతానగరం ఎన్.టి.ఆర్ సెంటర్ వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమకి ముఖ్య అతిథిలుగా 75వ వార్డ్ కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబెర్ పులి ఝాన్సీ లక్ష్మి బాయి వెంకటరమణ రెడ్డి పాల్గొని జండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు పూర్తి చేసుకుందని బడుగు బలహీన వర్గాలకు అండగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నమ్మి అప్పారావు, పెద్దాడ సోమినాయుడు, ముసరి శ్రీనివాస్,మొల్లి రమణబాబు, గంట్యాడ పోలయ్య,ఊరుకూటి వెంకటరావు, ఊరుకుటి అప్పలరాజు, ఎం. అప్పలనాయుడు, ఎం.రమణ, ఈశ్వరావు, నూకరాజు, పాములు. తాతారావు, మొల్లి సింహాద్రి, ముత్యాలు,ఎలాజి, ఎం ఎన్ రాజు, నూకరాజు, పైడయ్య, రమణ, అప్పలనాయుడు, పెంటయ్య, కొండబాబు (ఎన్టీఆర్) తదితరులు పాలుగోన్నారు.

## సమాజ ప్రగతిలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయం : సౌత్ ఏసిపి త్రినాధరావు

### - ఘనంగా ఎస్సిఆర్డబ్ల్యుఏ గాజువాక యూనిట్ ఉగాది సంబరాలు 2025

**గాజువాక, మార్చి 29, మేజర్ న్యూస్**



సమాజ ప్రగతిలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమని సౌత్ ఏసిపి త్రినాధరావు కొనియాడారు. గాజువాక ఆటోనగర్ ఓ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఉదయం స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గాజువాక యూనిట్ శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది సంబరాలను నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిపి పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేనివని అన్నారు. విపత్కర సమయాల్లో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సమాజ స్థితిగతులపై ప్రజలను చైతన్య పరుస్తున్నది జర్నలిస్టులే అని కొనియాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు అద్వితీయమని ప్రశంసించారు. భవిష్యత్ లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేయబోయే కార్యక్రమాలకు తమ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ ఉపకార్ ట్రస్ట్ అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సౌజన్యంతో ఈ ఏడాది ఉగాది సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించినట్టు తెలిపారు.2014 వ సంవత్సరం నుండి జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తమ అసోసియేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఓ వైపు సమాజ సేవ చేస్తూనే మరోవైపు దాతల సహకారంతో జర్నలిస్టులకు సంక్షేమం అందిస్తూ ఎస్సిఆర్డబ్ల్యూఏ జర్నలిస్టుల ప్రశంసలను పొందుతుందని అన్నారు. విశాఖ జిల్లా వ్యాప్తంగా 8 యూనిట్స్ ద్వారా జర్నలిస్టులకు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అనంతరం సౌత్ ఏసిపి త్రినాధరావు చేతుల మీదుగా జర్నలిస్టులకు ఉగాది కిట్స్ ను పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు కర్రి సత్యనారాయణ,, ఉపాధ్యక్షులు ఎస్ ఎన్ నాయుడు ఎస్ ఎన్ నాయుడు,, సీనియర్ పాత్రికేయులు గుప్త,గాజువాక యూనిట్ ప్రతినిధి సీనియర్ పాత్రికేయురాలు శిరీష , జర్నలిస్టులు లీలా ప్రసాద్, శ్రీను, వసంత్ , జాగారం, సురేష్, రవి ,సురేష్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## పలాస నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు.

### -తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి.

**పలాస,మార్చి 29,మేజర్ న్యూస్.**



శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా పలాస కాశీబుగ్గ మునిసిపాలిటీ తో పాటు పలాస నియోజకవర్గ ప్రజలకు తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వై వెంకన్న చౌదరి శనివారం ఉగాది శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉగాది పండుగ ప్రజల జీవితాల్లో అంతులేని ఆనందం తీసుకురావాలని,రైతులు,నిరుపేదలు, సామాన్యులు,కార్మికులుతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ తెలుగు సంవత్సరాది కాలంలో సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.సకాలంలో వర్షాలు పడి అన్నదాతలు సుభిక్షంగా ఉండాలని,వారికి ఆ భగవంతుడు అన్ని విధాలుగా సహకరించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పల్లెలన్నీ ఉగాది పండుగ తో కళకళలాడాలని సకలవృత్తులు ఫరిడవిల్లాలని,ప్రతి ఇంటిలో షడ్రుచులు ఉగాది ఆనందం,ఐశ్వర్యం తీసుకురావాలని అభిలషించారు.తనకు ప్రాణ సమానులైన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పలాస నియోజకవర్గ ప్రజలందరి కీ పేరు పేరునా ప్రత్యేకంగా ఉగాది పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు.

# నేడే ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య పోరు

**- మళ్లీ పరుగుల ప్రవాహమేనా..హాట్‌కేకుల్లా టికెట్ల అమ్మకం**

**విశాఖపట్నం , మార్చి 29 , మేజర్ న్యూస్:**

విశాఖ నగరంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య హోరాహోరీగా మ్యాచ్ జరుగనుంది. ఇప్పటికే ఇరు జట్ల ఆటగాళ్లు విశాఖకు చేరుకుని తీవ్రంగా ప్రాక్టీస్ చేశారు. విశాఖలో జరగనున్న రెండో ఐపీఎల్ మ్యాచ్‌పై క్రీడాభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజర్స్ ఏసీఏ స్టేడియాన్ని హోమ్ గ్రౌండ్‌గా చేసుకున్నా...క్రీడాభిమానులు మాత్రం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును హోమ్ టీమ్‌గా భావిస్తున్నారు. గత రెండు సీజన్ల నుంచి అద్భుతమైన ఆటతీరును కనబరుస్తోన్న సన్‌రైజర్స్ జట్టు ఈ సీజన్ టైటిల్ ఫేవరెట్‌లలో ఒకటిగా ఉంది. ఈ నేపథ్యంలో మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు అభిమానులు ఉవ్విళ్లూరుతున్నారు.రూ.4 వేలు, రూ.6 వేలు మినహా అన్ని టికెట్లు ఫుల్‌సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య ఆదివారం జరిగే మ్యాచ్‌కు డిమాండ్ రావడంతో టికెట్లు దాదాపుగా అమ్ముడైపోయాయి. శుక్రవారం రాత్రి సమయానికి ఏ స్టాండ్‌లోని నాలుగు వేల రూపాయల టికెట్లు కొన్ని, సౌత్ వెస్ట్ అప్పర్ స్టాండ్, సౌత్ ఈస్ట్ అప్పర్ స్టాండ్‌లో రూ.ఆరు వేలు విలువ గల టికెట్లు అందుబాటులో ఉన్నాయి. మిగిలిన టికెట్లు అన్నీ అమ్ముడైపోయాయి. రూ. 4, రూ. 6 వేల టికెట్స్ మాత్రమే స్వల్పంగా ఉన్నాయని నిర్వాహకులు చెబుతున్నారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో టికెట్స్ ఉండడంతో సామాన్యులకు మ్యాచ్ చూసే భాగ్యం లేదు

# రీసర్వే పై సమీక్ష సమావేశం



**పద్మనాభం,మార్చి 29,మేజర్ న్యూస్ :**

రైతులకు ఎంతో ఉపయోగకరమైన రీసర్వేపై శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ, సర్వే సిబ్బందికి స సమీక్ష సమావేశాన్ని స్థానిక తహశీల్దార్ కె ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సర్వే మరియు రెవెన్యూ టీమ్ ఇద్దరూ కూడా ఒకరికి ఒకరు బాధ్యతయుతమై,ఒకరికి ఒకరు సహకరించుకుంటూ రైతులతో సమన్వయం పరుచుకుంటూ, ఎంతో సావధానంగా రైతులు దగ్గర ఉన్న పత్రాలను వారు చెప్పిన వివరాలను తెలుసుకొని, అనంతరం ఆ రైతులకు ముందుగా ఏ రోజు మనం ఆ రైతు భూమిని సర్వే చేస్తున్నామో తెలియపరిచి, రీ సర్వే చేసిన రోజున భూ యజమాని రికార్డుల్లో ఉన్న భూమి, భూ యజమాని చూపించిన భూమి కి సరిపోయినట్లయితే మనం ఆ రైతుకు న్యాయం చేసినట్లేనని ఆయన అన్నారు. ప్రతి బృందం కూడా బృందంలో ఒకరికొకరు సమన్వయం పరుచుకుంటూ ఒకరి సహకారంతో మరొకరు రీ సర్వే కచ్చితత్వంతో, సమయపాలనతో పూర్తి చేయాలని అన్నారు.మన మండలంలోని రీ సర్వే మన జిల్లాకే కాక మన రాష్ట్రానికి ఆదర్శవంతంగా నిలవాలని ఆయన తెలియజేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రెవెన్యూ మరియు సర్వే సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో హోమం

**ఆరిలోవ, మార్చి29, మేజర్ న్యూస్**



జీవీఎంసీ , 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీలో వెలసిన గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో శనివారం అమావాస్య ను పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు భైరవ బోట్ల రమేష్ శర్మ ఆధ్వర్యంలో భక్తులచే వేదమంత్రాల మధ్య హోమం ఘనంగా నిర్వహించారు. ఈ హోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏప్రిల్ ఒకటిన రెండు వేల మందితో ఆర్ సి ఎం పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నర్సీపట్నం మార్చ్ 29 మేజర్ న్యూస్**

నర్సీపట్నం ప్రాంతానికే గల ఆర్ సి ఎం పాఠశాల లో వేలమంది చదువుకొని ఉన్నతి స్థితిలో ఉన్నారు వారందరూ ఇప్పుడు ఒకే వేదిక పైకి వచ్చి గురువులను జ్ఞాపకం చేసుకుంటూ పూర్వ విద్యార్థుల సమ్మేళన ఏర్పాటు చేశారు వివరాల ప్రకారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో(పెద్దబొడ్డేపల్లి) అనేకదశాబ్దాల పాటు నెంబర్ వన్ విద్యాసంస్థగా కొనసాగిన ఆర్సీఎం పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏప్రిల్ ఒకటో తేదీన ఆర్ సి ఎమ్ పాఠశాల ప్రాంగణంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల్లో ఉన్న ఆర్సీఎం పూర్వ విద్యార్థులు సుమారు 2000 మంది హాజరుకానున్నారు. మొత్తం 27 సంవత్సరాల విద్యా సంవత్సరాలకు చెందిన పూర్వ విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు తరలివస్తున్నారు.ఏప్రిల్ 1వ తేదీన నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద బొడ్డేపల్లి జంక్షన్ నుండి ఆర్సిఎమ్ పాఠశాల వరకు పూర్వ విద్యార్థులందరూ ర్యాలీగా వెళ్లి ఆర్.సి.యమ్ విద్యాసంస్థ పేరు ప్రఖ్యాతలు పొందేందుకు ఎనలేని కృషిచేసిన ఇన్నయ్య, జోజిబాబు ఫాదర్ల చిత్రపటాలకు నివాళులర్పిస్తారు...అనంతరం ఉదయం నుండి సాయంత్రం వరకు పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా రానున్న రోజుల్లో పూర్వ విద్యార్థుల సంఘాన్ని మరింత పటిష్టం చేసి"ఆర్సిఎం ఫౌండేషన్" గా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను ఖరారు చేస్తారు...ఈ ఫౌండేషన్ ద్వారా కష్టాల్లో ఉండే పూర్వ విద్యార్థులను ఆదుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. పూర్వ విద్యార్థుల అందరి ఫోన్ నెంబర్లతో కూడిన టెలిఫోన్ డైరెక్టరీ కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు...ఏప్రిల్ 1వ తేదీన జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అనేక కమిటీలను ఏర్పాటు చేసి గత కొద్ది రోజులుగా పూర్వ విద్యార్థులు శ్రమిస్తున్నారు...ఈ కార్యక్రమం లో... 1978....79బ్యాచ్ కు చెందిన పల్లేటి ప్రకాష్‌లిపూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షులు మరియు కోర్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు .

## భీమిలి ప్రజల సౌభాగ్యం శ్రీ నూకాలమ్మ తల్లి- విశాఖ ఎంపి శ్రీభరత్

**భీమునిపట్నం,మార్చి 29, మేజర్ న్యూస్ :**



భీమిలి ప్రజలు సౌభాగ్యులం, ఆలోచనవరంలు, దైవభక్తి సంపున్నులని విశాఖపట్నం పార్లమెంట్ మెంబెర్ మతుకుమిల్లి శ్రీభరత్ అన్నారు. భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి మహోత్సవాలు సందర్భంగా శనివారం సాయంత్రం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజుతో దేవాలయంను సందర్శించి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. దేవాదాయ శాఖ అధికారులు స్వాగతం పలుకగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి తీర్ధ ప్రసాధములు అందించారు. అనంతరం మీడియాతో ఎంపి శ్రీభరత్ మాట్లాడుతూ ముందుగా భీమిలి ప్రజలు మరియు విశాఖ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని చెప్పారు. శ్రీ నూకాలమ్మ తల్లి దివ్యాశీస్సులు ప్రతీ ఒక్కరికీ కలగాలని, అందరూ భాగుండాలని కోరారు. భీమిలి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని కానీ ఎన్నడూ ఎటువంటి చిన్న సంఘటన కూడా జరగకుండా నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. దీనికి కారణం భీమిలి ప్రజల ఐక్యతకు నిదర్శనమని అన్నారు. అన్ని కులాల వారు సాంప్రదాయంగా బద్ధంగా చర్చించుకొని ఒక కమిటీ వేసి గ్రామ పెద్దలు, సంఘ పెద్దలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో అధికారుల ఆలోచనతో నిర్వహిస్తారని అన్నారు. అందుకే భీమిలి ఉత్సవాలు ఎటువంటి చిన్న సంఘటనకు దారితీయవని అన్నారు. విశాఖ పార్లమెంట్ నియోజకవర్గంలో భీమిలి కూడా ఉండటం నా పూర్వజన్మ సుకృతమని అన్నారు. అందరికీ శ్రీ నూకాలమ్మ తల్లి ఆశీస్సులు కలగాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానని భరత్ అన్నారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అల్లిపిల్లి వేణుబాబు, సెక్రటరీ ఎచ్చెర్ల హరి, కోశాదికారి పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, పాసి వినోద్ కుమార్, సన్యాసిరావుతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఉగాది సంబరాలలో కంచర్ల

**- జర్నలిస్టులకు భరోసా కల్పించిన కంచర్ల అచ్యుత రావు**

**మేజర్ న్యూస్:**



సృజన కళానాట్యమండలి ఆధ్వర్యంలో మధురవాడ మీడియా మిత్రులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ, కంచర్ల ఉగాది గిఫ్ట్ కిట్లను డాక్టర్ కంచర్ల అచ్యుత్ రావు, మధురవాడ సీఐ బాలకృష్ణ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధురవాడ సీఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఒక జర్నలిస్ట్ సోదరుడు గుండె సంబంధిత ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఉపకార చారిటబుల్ ట్రస్ట్ అధినేత, కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కంచర్ల అచ్యుత్ రావు వెంటనే స్పందించారు. వారి సంస్థల ద్వారా ఆ జర్నలిస్ట్ కు రూ. 50 వే ల ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కె డబ్ల్యూ జె డబ్ల్యూ ఎ సభ్యులు బాలు, అర్జున్, ఉపకార చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సుధీర్, నాగు, అరుణ తదితరులు హాజరయ్యారు.

## ప్రతిభ కనపర్చిన టిడిపి కార్యకర్తలకు సత్కారం

**-నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



**పార్వతీపురం, మార్చి 29, మేజర్ న్యూస్ :**

బెస్ట్ సేవ ధ్రువపత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలుగుదేశం పార్టీకి ఎంతో కాలంగా సేవలు చేస్తూ, తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మన టిడిపి యాప్ లో ప్రతిభ చూపిన తెదేపా కార్యకర్తలకు శనివారం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సత్కరించారు. ఈ యాప్ లో ప్రతిభ చాటిన కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతకాలు చేసిన బెస్ట్ ధ్రువపత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా కార్యకర్తలకు అందజేసి, వారిని అభినందించి సత్కారం చేశారు. ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఇలానే కష్టపడి మంచి గుర్తింపు తెచ్చుకోవాలి పార్టీని బలోపేతం చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెదేపా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆర్.భీమవరం నూకాంబిక పండగ మహోత్సవం

**బుచ్చయ్యపేట, మార్చి 29, మేజర్ న్యూస్:-**



మండలంలో ఆర్.భీమవరం గ్రామంలో కొత్త అమావాస్య నూకంబిక అమ్మవారి పండుగ ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కొత్త అమావాస్య రోజున అమ్మవారి పండగ ఘనంగా నిర్వహిస్తారు. గ్రామ పెద్దలు మరియు సర్పంచ్ అమ్మవారి పండుగ ఏర్పాటులన్ని దగ్గరుండి నిర్వహించారు. భక్తులందరం ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు.

## ఊరు వాడ పసుపు జెండా ఆవిర్భావ వేడుక

### -నలపై ఐదు ఏళ్ల క్రిందట పేద బడుగు వర్గాల ఇంటికి తీసుకు వచ్చిన అన్నం గిన్నె.



**కొత్తూరు మార్చి 29(మేజర్ న్యూస్)**

మండలం లో ఊరు వాడ, చిన్న పెద్ద తేడా లేకుండా తెలుగు దేశం పార్టీ నలపై ఐదవ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ పండగ తెలుగుదేశం పార్టీ వర్గాలు ప్రతిష్టాత్మకం గా నిర్వహించడం విశేషం. ప్రతీ పంచాయితీ కేంద్రంలో పార్టీ జెండాను ఎగుర వేసి నలపై ఐదు సంవత్సరాలలో అధికారంలో ఉన్న సమయంలో తెలుగుదేశం దేశం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి నాయకులు, కార్యకర్తలు నెమరు వేసుకొన్నారు. మండల పరిషత్ నేత తులసీ వర ప్రసాదరావు ఆయన కార్యాలయం లో పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారా వు పేద బడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి కూడు, గుడ్డ, గూడు అన్న నినాదం తో తెలుగుదేశం పార్టీ స్థాపించారని, ఇందులో భాగంగా జాతీయ స్థాయిలో ఏ పార్టీ అమలు చేయని విధంగా రెండు రూపాయల కు కిలో బియ్యం పథకం ప్రవేశ పెట్టారని అన్నారు. అదే విధంగా పక్కా ఇల్లు, చేనేత వర్గాల అభ్యాన్నతికి పేదలకు చీర ధోవతి అమలు చేశారని అన్నారు. కమహాసింగి ఆర్ అండ్ ఆర్ కాలనీ, నివగాం, గూనభద్ర,గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో లోతుగెడ్డ పాల్గొన్నారు. సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో కొత్తూరు లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెండా ఎగురావేశారు.గూనభద్ర, కురిగాం మెట్టూరు గ్రామాల్లో ఆవిర్భావ

## భవిష్యత్తులో మంచి డ్రైవర్లుగా గుర్తింపు పొందాలి: జిల్లా ప్రజా రవాణా అధికారి విజయకుమార్




**శ్రీకాకుళం, మార్చి29 మేజర్ న్యూస్:**

ఏపీఎస్ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ శ్రీకాకుళం నందు శిక్షణ పూర్తి చేసుకున్న 19వ బ్యాచ్ డ్రైవర్లకు శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ. విజయకుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా భవిష్యత్తులో మంచి డ్రైవర్లుగా గుర్తింపు పొందాలని, ఆర్టీసీలో డ్రైవింగ్ శిక్షణ తీసుకున్నందుకు వారందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేసినారు. ఏప్రిల్ నెల మొదటి వారం లో 20వ బ్యాచ్ మొదలవుతుందని లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగిన వారందరూ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని 40 రోజులు శిక్షణ తోపాటు మెకానికల్ వర్క్, యోగ, వ్యక్తిత్వ వికాసం, ట్రాఫిక్, రోడ్డు ట్రాఫిక్ రూల్స్ మొదలగు అన్నింటి మీద కూడా శిక్షణ ఇవ్వబడుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని, తదుపరి బ్యాచ్, ఫీజు ఇతర వివరాలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరినారు.ఈ కార్యక్రమం లో శ్రీకాకుళం 1, 2,మరియు టెక్కలి డిపో మేనేజర్లు అమరసింహుడు, రవిశంకర్ శర్మ, శ్రీనివాస్ లు మరియు శిక్షకుడు జి.న్. రావు లు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన:

### - మండల అధ్యక్షులు జర్జాన రాంజీ.

**టెక్కలి మేజర్ న్యూస్:29**



తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలో ఉన్న తెలుగు ప్రజలందరికీ టెక్కలి బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పండగ మీకు సుఖ సంతోషాలను సౌభాగ్యాలను కలిగించాలని ఆశిస్తున్నట్లు అన్నారు. మార్పునకు ప్రత్యేక అయిన విశ్వావస నామ సంవత్సర ఉగాది మీ అందరి జీవితాలలోకి సానుకూల మార్పులని తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానని ఆత్మవిశ్వాసాన్ని అలంబనగా చేసుకుంటే, ప్రతి కొత్త ప్రయాణం ఎప్పుడూ ఆశాజనకంగానే ఉంటుందన్నారు. అలాంటి ప్రతి ప్రయత్నానికి ఉగాది లాంటి ఓ రోజును ప్రారంభంగా తీసుకోవాలని, మార్పు దిశగా ముందుకు సాగే క్రమంలో ఉగాదిని ఆహ్వానించాలని కోరారు. ప్రజల జీవితాలలో అన్ని అంశాలలోనూ కొత్త ఏడాది కొత్త సంతోషాలను నింపాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# పేటలో ఆక్రమణల అరాచకం

**- శ్రీనివాసనగర్ లో మరో ఆక్రమణ.- మారుతి నగర్ ఆక్రమణకు అందరూ అనుకూలం.- అధికారుల నిర్లక్ష్య ఫలితం కళ్లెదుటే కబ్జాలు . - వాళ్లు మనవాళ్లే అధికారులు అటు చూడొద్దు..- రాజకీయ ఆదేశాలు.. కొనసాగుతున్న ఆక్రమణలు.**

**నరసన్నపేట మార్చి 29 మేజర్ న్యూస్ :**



నరసన్నపేట పట్టణంలో మరో ఆక్రమణకు తెరలేచింది . చడి చప్పుడు కాకుండా స్థానిక తాడేల శ్రీకాంత్ ఆసుపత్రి వెనుక చెరువు దర్జాగా ఆక్రమణకు గురవుతుంది.శ్రీనివాస నగర్ పరిధిలో ఈ చెరువు ప్రాంతాన్ని ఎవరికి ఎంత అనుకూలం ఉంటే అంత ముక్కలు స్వాహా చేస్తూ ముందుకి సాగుతున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ఆక్రమణలు ముందుకు సాగుతున్నాయని అపోహ స్థానిక ప్రజల్లో ఉంది . ఆక్రమణలపై చర్యలు చేపట్టడంలో స్థానిక పంచాయతీ వెనకడుగు వేయడం వల్ల ప్రజల్లో ఈ భావం ఏర్పడింది. మారుతి నగర్ ఒకటి వీధిలో బహిరంగ ఆక్రమణ మరువకముందే మరో ఆక్రమణ వెలుగు చూడడం పట్ల స్థానిక ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూన్నారు. నరసన్నపేట పట్టణ పరిధిలో విలువైన ప్రభుత్వ భూములు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు కబ్జాలు పెరుగుతున్నాయని, కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న చెరువు భాగాన్ని మొత్తం కబ్జాకు పాల్పడ్డారని ,అధికారుల నిర్లక్ష్య ఫలితంగా ఈ ఆక్రమణల ప్రక్రియ వేగవంతం కొనసాగుతున్నాయనే ఒక వాదన పట్టణ ప్రజలలో బలపడుతుంది. ప్రధాన రహదారి ఆక్రమణలపై ఉక్కు పాదం మోపిన గ్రామపంచాయతీ చెరువుల ఆక్రమణలపై కూడా చర్యలు చేపట్టాలని పట్టణవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.అధికారులు, రాజకీయ నాయకులు సహకారంతో ఆక్రమణలు జరుగుతున్నాయని అపోహ ప్రజల్లో బలపడింది. ప్రభుత్వ స్థలాలు చెరువుల ఆక్రమణల పట్ల అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి. కొంతమంది రాజకీయ ప్రేరణతో ఆక్రమణలు కొనసాగుతున్నట్టు భోగట్ట. దీనిని చెక్ పెట్టవలసిన బాధ్యత అధికారపక్షం పైన, గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారుల పైన ఉంది. ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం.

## నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### - జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ కణితి కిరణ్ కుమార్.

**టెక్కలి మేజర్ న్యూస్:29**



తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న టెక్కలి, కోటబొమ్మాలి, సంతబొమ్మాలి, నందిగాం తెలుగు ప్రజలందరికీ జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ కణితి కిరణ్ కుమార్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ తెలుగు నూతన సంవత్సరం అందరికీ కొత్త ఉల్లాశాన్ని, ఉజ్వల భవిష్యత్తును తీసుకురావాలని కిరణ్ కుమార్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం అన్ని వర్గాల ప్రజలకు శాంతి, శ్రేయస్సు, సంతోషాన్ని కలిగిస్తుందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. మార్పునకు ప్రత్యేక అయిన విశ్వావస నామ సంవత్సర ఉగాది మీ అందరి జీవితాలలోకి సానుకూల మార్పులని తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానని ఆత్మవిశ్వాసాన్ని అలంబనగా చేసుకుంటే, ప్రతి కొత్త ప్రయాణం ఎప్పుడూ ఆశాజనకంగానే ఉంటుందన్నారు. అలాంటి ప్రతి ప్రయత్నానికి ఉగాది లాంటి ఓ రోజును ప్రారంభంగా తీసుకోవాలని, మార్పు దిశగా ముందుకు సాగే క్రమంలో ఉగాదిని ఆహ్వానించాలని కోరారు.

ం